


నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 41 బుధవారం, నవంబర్ 05, 2025 , పేజీలు - 12 వెల : 2/-

## 'డిజిటల్ అరెస్ట్' స్కాంలపై ఎన్పీసీఐ హెచ్చరిక

**డిజిటల్ అరెస్ట్' పేరుతో కొత్త తరహా మోసాలు**

**పోలీసులు, సీబీఐ అధికారులమంటూ బెదిరింపులు**

**అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎన్పీసీఐ సూచన**

**సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి ఫిర్యాదు చేయాలని వెల్లడి**



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా కొత్త తరహా సైబర్ మోసాలు పెరిగిపోతున్న నేపథ్యంలో, 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) మిగతా 2లో...

## చేవెళ్ల బస్సు ప్రమాదం.. సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

**డిసెంబర్ 15వ తేదీ లోపు నివేదిక సమర్పించాలని ఆదేశం**

**రవాణా శాఖ, హెూంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు**

**నివేదిక పంపాలని కలెక్టర్, ఆర్టీసీ ఎండీలకు కూడా ఆదేశం**



**రంగారెడ్డి :** జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు వద్ద కంకర లోడుతో వస్తున్న టిప్పర్... మిగతా



# జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు

**చెల్లిని గెంటేసిన నీచుడు కెటిఆర్**

**రహమత్ నగర్ రోడ్‌షోలో సిఎం రేవంత్**

**నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే**



**హైదరాబాద్,నవంబర్ 4:** జూబ్లీహిల్స్‌లో 30 వేల మెజార్టీ తో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో భాగంగా మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి రహమత్ నగర్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశిస్తూ ప్రసంగం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప ఎన్నికలు వచ్చాయి.. మా అభ్యర్థి చనిపోయారు? ఆయన సతీమణికి ఓటేయండి అని అడుగుతున్నారని, పట్నం వచ్చిన పేదలకు ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి పీజేఆర్ అన్నారు. పీజేఆర్ ఆడబిడ్డల కోసం కృష్ణ జలాలు హైదరాబాద్ తీసుకువచ్చారని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది పీజేఆర్ అని రేవంత్ రెడ్డి అన్నారు. ..మిగతా 2లో...

## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు... ఆరుగురి మృతి!



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో నేడు ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. జైరామ్‌నగర్ స్టేషన్ సమీపంలో ఒక ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కనీసం ఆరుగురు మరణించినట్లు భావిస్తున్నారు. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కోర్బా ప్యాసింజర్ రైలు, ఆగి ఉన్న ఒక గూడ్స్ రైలును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ప్యాసింజర్ రైలు మొదటి బోగీ.. గూడ్స్ రైలు పైకి ఎక్కింది. ప్రమాద స్థలం నుంచి వచ్చిన వీడియోలలో ఈ దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు.సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఆరుగురు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. నష్టం అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...మిగతా 2లో...

## రెండోదశ ఎన్నికల ఓటరు జాబితా సవరణ

**న్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు : ఇసి**




**న్యూఢిల్లీ,నవంబర్ 4:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ఇప్పటికే బీహార్‌లో తీవ్ర నిరసనలు చెలరేగాయి. ఇప్పుడు బెంగాల్లో మమతా బెనర్జీ స్వయంగా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ క్రమంలో ఫేజ్-2.. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆయా రాష్ట్రాల్లో ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు పెట్టినట్లు తెలిపింది. ఓటర్ల జాబితా ప్రక్షాళనను .. మిగతా 2లో...

# ఒక్క అవకాశం ఇస్తే తెలంగాణ సర్వనాశనం

**జూబ్లీహిల్స్ ప్రచారంలో రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్,నవంబర్ 4:** రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. తెలంగాణను దివాళా తీయించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి బతిమిలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 700 మంది రైతులు ఆత్మహత్య చేసుకునే లాగా చేశారని ధ్వజమెత్తారు... మిగతా 2లో...



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

**తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ సెంటర్లు, విస్తరణపై చర్చ**

**పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ**

**ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ**



2లో.

## మంత్రి అజారుద్దీన్ కు రెండు కీలక శాఖలు

**తెలంగాణ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజారుద్దీన్**

**ఆయనకు శాఖలను కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి**

**మైనార్టీ సంక్షేమ శాఖ బాధ్యతల అప్పగింత**

**అదేవిధంగా పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ కేటాయింపు**



2లో.

## జాబ్ క్యాలెండర్ తో మోసం

**ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు -నిరుద్యోగులను నిండా ముంచారు**

**జనంబాటలో జాగృతి అధ్యక్షురాలు కవిత**



2లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

**మరోమారు షెడ్యూల్ ప్రకటించిన స్పీకర్**

**ఈ నెల 6నుంచి వరుసగా విచారణలకు సిద్ధం**



**హైదరాబాద్,నవంబర్4:** తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు పడింది. ఎల్లుండి నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ జరుగనుంది. ఈనెల 6 నుంచి ఈ కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఇచ్చారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ మిగతా 2లో...

## చేవెళ్ల బస్సు ప్రమాదం.. సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

(మొదటి పేజీ తరువాయి)

బస్సును ఢీకొనడంతో 19 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, డిసెంబర్ 15వ తేదీలోపు సమగ్ర నివేదికను అందజేయాలని ఆదేశించింది. ఈ మేరకు రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీలను సైతం నివేదిక పంపాలని ఆదేశించింది. ప్రమాద సమయంలో ట్రక్కులోని కంకర బస్సులోని ప్రయాణికులపై పడటంతో ఊపిరాడక వారు మృతి చెందారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ ఆన్ గోయింగ్ సెంటర్లు, వాటి విస్తరణపై చర్చించింది. ఈ సమావేశానికి ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్, ఇన్‌ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

**ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ**

జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ బృందం కూడా ముఖ్యమంత్రితో సమావేశమైంది. హైదరాబాద్‌లో జీసీసీని ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి తెలిపింది. డ్యూయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. దీని ద్వారా రానున్న రెండేళ్లలో సుమారు వెయ్యి మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించింది. పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడానికి జర్మనీ సహకారం అవసరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులకు జర్మన్ భాష బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ, జర్మనీ భాగస్వామ్యం మరింత బలపడాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్స్ రంగాల్లో జర్మనీ కంపెనీలను పెట్టుబడులు పెట్టమని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

## మంత్రి అజారుద్దీన్ కు రెండు కీలక శాఖలు

ఇటీవల తెలంగాణ మంత్రిగా నియమితులైన భారత మాజీ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో శాఖలను కేటాయించారు. ఆయనకు మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. క్రికెటర్‌గా దేశవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన అజారుద్దీన్, రాజకీయాల్లోకి ప్రవేశించి గతంలో ఎంపీగా కూడా పనిచేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర మంత్రిగా కొత్త బాధ్యతలను స్వీకరించబోతున్నారు. ఆయనకు మైనార్టీ సంక్షేమ శాఖను కేటాయించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖను కూడా ఆయన పర్యవేక్షించనున్నారు.

### ఒక్క అవకాశం ఇస్తే

## తెలంగాణ సర్వనాశనం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 165 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ౖ÷ర్ అయ్యారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. కేసీఆర్ హయాంలో అద్భుతంగా నడిచిన పాఠశాలలు మూతపడేలాగా చేశారని ఆక్షేపించారు. హస్తం పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 100 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. ఇవాళ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను ఆగం చేశారని విమర్శించారు. ఆయనకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆఖరి స్థానంలో నిలబెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రెండోదశ ఎన్నికల ఓటరు జాబితా సవరణ

(మొదటి పేజీ తరువాయి)

బిహార్‌లో విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్న ఈసీ.. తాజాగా రెండో దశను ప్రారంభించినట్లు తెలిపింది. ఎస్ఐఆర్ రెండో దశలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరిలు ఉన్నాయని ఈసీ వెల్లడించింది. 321 జిల్లాలు, 1843 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 51 కోట్ల ఓటర్లను కవర్ చేయనున్నట్లు తెలిపింది. ఎన్యూమరేషన్ ప్రక్రియ నెల పాటు డిసెంబర్ 4 వరకు కొనసాగుతుందని, అక్టోబర్ 27 వరకు ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఓటరుకు సంబంధించి పాక్షిక వివరాలు ఎన్యూమరేషన్ ఫారంలో (ఈఎఫ్) ఉంటాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్‌లో నిరసనలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో కోల్‌కతాలో భారీ స్థాయిలో నిరసన ప్రదర్శన కొనసాగింది. వచ్చే ఏడాదిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దీన్ని ఓ రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తున్నారని దీదీ ఈ సందర్భంగా ఆరోపించారు.

## జాబ్ క్యాలెండర్ తో మోసం

### ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు -నిరుద్యోగులను నిండా ముంచారు

### జనంబాటలో జాగృతి అధ్యక్షురాలు కవిత

**ఆదిలాబాద్,నవంబర్ 4:** జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్,అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదిలాబాద్‌లో మంగళవారం జరిగిన జనం బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సెంట్రల్ లైబ్రరీని సందర్శించి నిరుద్యోగులతో మాట్లాడిన ఆమె, ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారు. ఎన్నో వాగ్దానాలు చేసి ఒక్కటీ అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు, నియామకాలను మాత్రమే కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు. డీఎస్సీ, ఫార్మసీ, గ్రూప్స్ కోసం విద్యార్థులు కష్టపడుతున్నారు. కానీ ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియని అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొన్నటి గ్రూప్-1 పరీక్షల్లో అనేక తప్పులు జరిగాయని, తెలుగు, ఉర్దూ మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కవిత ఆరోపించారు. ఇలా కాకుండా క్వాలిటీ ఎగ్జామ్స్ నిర్వహించండి. ప్రతిపక్షాల సహకారం కూడా ఉంటుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. ఇక్కడ లైబ్రరీలో కనీస వసతులు లేవు. మండలాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరం.

## 'డిజిటల్ అరెస్ట్' స్కాంలపై ఎన్పీసీఐ హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం కీలక సూచనలు జారీ చేసింది. సైబర్ నేరగాళ్లు పోలీసు, సీబీఐ, కస్టమ్స్, ఆదాయ పన్ను శాఖ అధికారులమంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు దోచుకుంటున్నారని హెచ్చరించింది.

**మోసం చేసే విధానం ఇదే...!**

ఈ 'డిజిటల్ అరెస్ట్' మోసంలో నేరగాళ్లు మొదట సాధారణ ఫోన్ కాల్ చేసి, ఆ తర్వాత బాధితులను నమ్మించడానికి వీడియో కాల్స్‌కు మారతారు. తాము ప్రభుత్వ అధికారులమని చెప్పి, బాధితులపై లేదా వారి కుటుంబ సభ్యులపై మనీ లాండరింగ్, డ్రగ్స్ రవాణా లేదా పన్ను ఎగవేత వంటి తీవ్రమైన కేసులు నమోదయ్యాయని బెదిరిస్తారు. తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అరెస్ట్ చేస్తామని హెచ్చరిస్తూ బాధితుల్లో భయాన్ని సృష్టిస్తారు. వీడియో కాల్స్ సమయంలో నకిలీ యూనిఫాంలు, ప్రభుత్వ లోగోలు, పోలీస్ స్టేషన్ వంటి నకిలీ నేపథ్యాలను సృష్టించి బాధితులను పూర్తిగా నమ్మిస్తారు. అంతటితో ఆగకుండా, తాము చెప్పేది నిజమేనని భ్రమింపజేసేందుకు వెనుక వైపు అధికారిక కార్యాలయాల్లో వినిపించే శబ్దాలు వచ్చేలా చూసుకుంటారు. కేసు విచారణ పూర్తయ్యే వరకు కొంత మొత్తాన్ని తమ ఖాతాకు బదిలీ చేయాలని బాధితులపై ఒత్తిడి తెస్తారు. "మీ పేరును కేసు నుంచి తొలగించడానికి", "విచారణకు సహకరించడానికి" లేదా "రిఫండబుల్ సెక్యూరిటీ డిపాజిట్" వంటి మాటలు చెప్పి మోసపూరితంగా డబ్బులు బదిలీ చేయించుకుంటారు. ఇలాంటి అనుమానాస్పద కాల్స్ వస్తే ఏమాత్రం ఆందోళన చెందవద్దని ఎన్పీసీఐ సూచించింది. ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు ఎప్పుడూ ఫోన్ లేదా వీడియో కాల్స్ ద్వారా విచారణ జరపవని, డబ్బులు డిమాండ్ చేయవని స్పష్టం చేసింది. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఇలాంటి ఆరోపణలు చేస్తే, వెంటనే కాల్ కట్ చేసి వారి వివరాలను ధృవీకరించుకోవాలని తెలిపింది. అనుమానాస్పద నంబర్ల నుంచి కాల్స్ వస్తే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ, లేదా టెలికమ్యూనికేషన్ శాఖకు చెందిన 'సంచార్ సాథీ' పోర్టల్‌లో గానీ ఫిర్యాదు చేయాలని సూచించింది. మోసగాళ్లతో జరిపిన సంభాషణలకు సంబంధించిన మెసేజ్‌లు, స్క్రీన్‌షాట్‌లను భద్రపరుచుకుంటే, ఫిర్యాదు చేసేటప్పుడు అధికారులకు సాక్ష్యాలుగా ఉపయోగపడతాయని ఎన్ పీసీఐ తన ప్రకటనలో వివరించింది.

## జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు


(మొదటి పేజీ తరువాయి)

అలాంటి పీజేఆర్ చనిపోతే.. ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా పీజేఆర్ కుటుంబానికి మద్దతు ఇచ్చారని, కానీ కేసీఆర్ మాత్రం.. సెంటిమెంట్ లేదు.. ఏకగ్రీవం ఇచ్చేది లేదని పీజేఆర్ కుటుంబం మీద పోటీకి పెట్టారన్నారు. పీజేఆర్ కుటుంబంనీ కేసీఆర్ తన ఇంటి ముందు మూడు గంటలు కూర్చోపెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా.. 'పాలేరులో రాంరెడ్డి వెంకట్ రెడ్డి చనిపోతే.. నారాయణపేట లో కృష్ణారెడ్డి చనిపోతే పోటీ పెట్టింది కేసీఆర్ కాదా.. ఆనాడు చేసిన తప్పులకు బీఆర్‌స్ నేతలు క్షమాపణ చెప్పాలి. ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డనే.. నీ సొంత చెల్లెలి కి వాటా ఇవ్వాల్సి వస్తుందని చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా.. అని కెటిఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. సొంత చెల్లెల్ని బయటకు గెంటేసి నీచుడు కేటీఆర్.. మీ సొంత అన్న ఇట్లనే అవమానిస్తే.. ఊరుకుంటారా..? వేలకోట్లు కొల్లగొట్టుకున్న వ్యక్తి కేటీఆర్.. పావలా వంతు అయినా.. చెల్లికి ఇవ్వచ్చు కదా.. మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నాడు.. ఐదేళ్లు మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించిన ది నువ్వు కాదా..? ఇందిరాగాంధీ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ నీ నడపలేదా.. సోనియా గాంధీ.. ప్రియాంక గాంధీ కాంగ్రెస్ నీ నడపడం లేదా..? పదేళ్లలో ఈ పనికి మాలిన వాడు రేషన్ కార్డు ఇచ్చాడా.. ఫార్మ్ హౌస్ లో మీరు ఏమైనా వాటా అడిగారా..? రేషన్ కార్డు ఒక్కటే కదా మీరు అడిగిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మీతోనే నిరంతరం ఉండే నవీన్ యాదవ్ గెలిస్తే మీ వెంటే ఉండి సమస్యలు పరిష్కరిస్తాడని అన్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో మూడు నెలల్లోగా విచారించి నిర్ణయం వెల్లడించాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం జూలై 31న తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో నలుగురు ఎమ్మెల్యే విచారణను పూర్తిచేసిన స్పీకర్.. తాజాగా ఈ నెల 6 నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ అనర్హతపై విచారణ చేపట్టనున్నారు. నవంబర్ 6న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లను విచారిస్తారు. ఈ నెల 7న పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీని విచారించనున్నారు. 12న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లపై రెండోసారి విచారణ కొనసాగనుంది.. 13న పోచారం, అరికెపూడి గాంధీల పిటిషన్లపై మరోసారి విచారణ నిర్వహిస్తారు. కాగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు గత నెల 31న ముగిసిన విషయం తెలిసిందే. దీంతో నాలుగు



రోజుల క్రితం ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు మరో రెండు నెలల గడువు ఇవ్వాలని శాసనసభ స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టును కోరింది. నలుగురు ఎమ్మెల్యేల విచారణ మాత్రమే పూర్తయిందని.. అంతర్జాతీయ సదస్సులు ఉండటంతో గడువు సరిపోలేదని దేశ అత్యున్నత న్యాయస్థానానికి తెలిపింది.

6వ తేదీన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లను విచారించనున్నారు. 13న కామారెడ్డి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కేసు విచారించనున్నారు. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించిన విషయం తెలిసిందే.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి బీఆర్ఎస్‌కు సానుకూల తీర్పు రాకపోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈ వ్యవహారంపై మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని జూలై 31న ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఆ గడువు అక్టోబర్ 31తో ముగిసింది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించనున్నారు.

## నక్సల్స్ కు మరో గట్టి ఎదురుదెబ్బ...

## ఆయుధ కర్మాగారాన్ని ధ్వంసం చేసిన డీఆర్‌జీ బలగాలు

**ఛత్తీస్‌గఢ్**

ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టులకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలోని దట్టమైన అడవుల్లో రహస్యంగా నడుపుతున్న ఆయుధాల తయారీ కర్మాగారాన్ని డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) బలగాలు గుర్తించి ధ్వంసం చేశాయి. ఈ మెరుపుదాడిలో భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు, యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కోయిమెంట-ఎరపల్లి ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై అందిన పక్కా సమాచారంతో ఈ ఆపరేషన్ నిర్వహించారు.

కొన్ని నెలలుగా మావోయిస్టులు ఈ ఫ్యాక్టరీని అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్నారు. సోలార్ ప్యానెళ్ల సహాయంతో నడిచే ఈ వర్క్‌షాప్‌లో ఆయుధాలను తయారు చేస్తున్నట్లు బలగాలు గుర్తించాయి. దాడి సమయంలో సగం తయారైన 17 నాటు తుపాకులు, బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లు, పెద్ద మొత్తంలో ఉక్కు రాడ్లు,



ట్రిగ్గర్ మెకానిజమ్స్, లేత్ మెషీన్లు, వెల్డింగ్ కిట్లు, డ్రిల్లింగ్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు మందుపాతరల తయారీకి సిద్ధంగా ఉంచిన జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, సర్క్యూట్ బోర్డులను కూడా సీజ్ చేశారు. ఈ ఆపరేషన్ వివరాలను సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ మీడియాకు వెల్లడించారు. కొద్ది వారాల క్రితం లొంగిపోయిన మావోయిస్టులు ఇచ్చిన కచ్చితమైన సమాచారంతోనే ఈ స్థావరాన్ని గుర్తించగలిగామని తెలిపారు. ఆ స్థావరంలో ఆర్మీ రైఫిళ్లతో సరితూగే ఆయుధాలను తయారు చేసేందుకు సంబంధించిన బ్లూప్రింట్లను కూడా కనుగొన్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటివరకు 249 మంది నక్సలైట్లను మట్టుబెట్టినట్లు ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు వంటి అగ్రనేతలు కూడా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. "వరుస ఎదురుదెబ్బలతో బలహీనపడిన మావోయిస్టులు, ఈ ఫ్యాక్టరీ ద్వారా మళ్లీ పుంజుకోవాలని చూశారు. కానీ మేం వారి ప్రయత్నాన్ని సమాధి చేశాం" అని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ అనంతరం స్థావరంలోని పేలుడు పదార్థాలను సురక్షితంగా నిర్వీర్యం చేసి, మొత్తం ఫ్యాక్టరీని దగ్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న భద్రతా సిబ్బంది సురక్షితంగా తమ శిబిరానికి చేరుకున్నారు.

## ఈవీఎంలు గట్టిగా నొక్కండి... ఆ మోత ఇటలీ దాకా వినపడాలి: అమిత్ షా

బీహార్‌లో మళ్లీ 'జంగిల్ రాజ్' (అరాచక పాలన)ను ప్రజలు కోరుకోవడం లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవిల పాలనలో రాష్ట్రం అరాచకంగా మారిందని, ఆ చీకటి రోజులను ఎవరూ మర్చిపోలేరని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం పశ్చిమ చంపారన్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. "నవంబర్ 6, 11 తేదీల్లో ఈవీఎం బటన్‌ను ఎంత గట్టిగా నొక్కాలంటే, ఆ మోత ఇటలీలో ప్రతిధ్వనించాలి" అంటూ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. 1990లు, 2000ల ప్రారంభంలో రాష్ట్రంలో నేరాలు, అరాచకాలు పెరిగిపోయాయని గుర్తుచేసిన అమిత్ షా, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే శాంతిభద్రతలు అదుపులోకి వచ్చాయని తెలిపారు. లాలూ-రబ్రీ హయాంలోనే రాష్ట్రంలోని అనేక చక్కెర మిల్లులు మూతపడ్డాయని ఆరోపించారు. మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తే, మూతపడిన అన్ని మిల్లులను తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. సోనియా గాంధీ, లాలూ ప్రసాద్ యాదవ్‌లను లక్ష్యంగా చేసుకుని అమిత్ షా విమర్శలు గుప్పించారు. "ఒక నాయకురాలు తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలని చూస్తుంటే, మరో నాయకుడు తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని ఆరాటపడుతున్నారు. కానీ ఢిల్లీలో గానీ, పాట్నాలో గానీ కుర్చీలు ఖాళీగా లేవని వారు గుర్తుంచుకోవాలి" అని ఆయన ఎద్దేవా చేశారు.

# సమస్యల వలయంలో మారప్పగూడెం

- చెత్తతో నిండిన గ్రామం..
- దోమలు ఈగల నివారణకు చర్యలు శూన్యం
- నీటి వసతి లేక ఇబ్బందులు
- అధికారుల నిర్లక్ష్యంపై మహిళల ఆందోళన






**చర్చ, అశ్వారావుపేట:** పరిశుభ్రతా లోపాలు, తాగునీటి సమస్యలతో ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కన్నెత్తి చూడకపోవడంతో ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నారు. దమ్మపేట మండలం మారప్పగూడెం గ్రామంలో గత వారం రోజులుగా చెత్త సేకరణ ట్రాక్టర్ రాకపోవడంతో చెత్త పేరుకుపోయి గ్రామం దుర్గంధభరితంగా మారిందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ వీధులు, కాల్వలు చెత్తతో నిండిపోయి దుర్వాసనతో జీవించలేకపోతున్నామంటూ మంగళవారం ఉదయం పంచాయతీ కార్యాలయం ఎదుట మహిళలు ఆందోళనకు దిగారు. ప్రతిరోజూ చెత్తను తీసుకెళ్లే ట్రాక్టర్ రావడం మానేసింది. చెత్త కుప్పలలో ఈగలు, దోమలు విస్తృతంగా ఉండటంతో పెద్దలకు, పిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. పంచాయతీ అధికారులు ఒక్కసారి కూడా వచ్చి పరిస్థితిని చూడడం లేదు అని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక తాగునీటి వసతి కూడా పూర్తిగా దెబ్బతిన్నదని వారు వాపోయారు. గ్రామంలో హ్యాండ్‌పంపులు, బోర్లు ఎండిపోయాయి. ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయడం కూడా నిలిపేశారని మహిళలు పేర్కొన్నారు. ప్రతి రోజూ ఉదయం పిల్లలతో కలిసి బోరు దగ్గర బారులు తీరాల్సి వస్తోంది. చాలా సార్లు నీరు అందకపోవడంతో గ్రామస్థులు నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు వాపోయారు. మన సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదు. చెత్తతో నిండిన వీధుల్లో పిల్లలు ఆడుకోవడానికీ వీలులేదు. నీరు లేక ఇళ్లలో జీవించడం కష్టంగా మారింది. తక్షణమే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున రోడ్డుపైకి వస్తాం అని పంచాయతీ వారికి హెచ్చరించారు. ఈ ఘటనపై పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించడంతో వారు ఘటన స్థలానికి చేరుకుని మహిళలను సముదాయించే ప్రయత్నం చేశారు. సమస్య పరిష్కారానికి సంబంధించి మండల అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్పందించి మా సమస్యల పరిష్కరించాలని కోరారు. చెత్త సేకరణ, తాగునీటి సమస్యలపై శాశ్వత పరిష్కారం తీసుకురావాలని కోరుతున్నారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే పట్టం గట్టాలి



చర్చ:- కరీంనగర్ :ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్



జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే పట్టం గట్టాలని కరీం నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆ నియోజవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మహిళా కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావుతో కలిసి జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలన్నా, నియోజకవర్గ ప్రజల కష్టాలు తీరాలన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే ఏకైక మార్గమన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు సేవాతత్పరుడనే పేరుందని, నవ నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థను స్థాపించి దాని ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం నవీన్ యాదవ్ నైజమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాహితానికి పాటుపడుతున్న నవీన్ యాదవ్ గెలిపించుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. ఈ ప్రచారంలో బెజ్జంకి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు డాక్టర్ పి. రాజశేఖర్ రెడ్డి, గుడెల్లి శ్రీకాంత్, రాసూరి మల్లికార్జున్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్,రావుల నర్సయ్య, వి.సంపత్ రెడ్డి, పులి రమేశ్, మధుసూదన్, సాదిక్, వేణు, సంతు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం అమలులో పాఠశాలల పాత్ర కీలకం




**చర్చ :- కరీంనగర్ :**జువైనల్ జస్టిస్ బోర్డు, సైబర్ క్రైమ్‌లపై ప్రత్యేక దిశానిర్దేశం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్‌పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించే పోక్సో చట్టం మరియు ఇతర కీలక చట్టాల గురించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ కే. వెంకటేష్ గారు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈరోజు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా యంత్రాంగం సంయుక్తంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయ సహకారంతో ఫోక్సో మరియు ఇతర చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ కే. వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాఠశాలల్లో విద్యార్థులకు భద్రత, భరోసా కల్పించాల్సిన నైతిక, చట్టపరమైన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ చట్టాల అమలు తీరుపై ప్రధానోపాధ్యాయులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన జడ్జి వెంకటేష్, పిల్లల రక్షణకు సంబంధించిన ప్రతి అంశంలోనూ పాఠశాలలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఉద్బోధించారు. లైంగిక వేధింపుల ఫిర్యాదులు వచ్చినప్పుడు పాటించాల్సిన విధివిధానాలు, బాధితులకు తక్షణ న్యాయ సహాయం అందించే ప్రక్రియ, ఫిర్యాదుల గోప్యతను కాపాడటం వంటి కీలక అంశాలపై ఆయన సమగ్రంగా అవగాహన కల్పించారు. అంతేకాకుండా, జువైనల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం–2015 గురించి ప్రస్తావించి, చట్టంతో సంఘర్షణకు గురైన పిల్లల (నేరాలు చేసిన పిల్లలు) విచారణలో జువైనల్ జస్టిస్ బోర్డు పాత్ర చాలా ముఖ్యమైనదని తెలిపారు. పోక్సో కేసులలో నేరానికి పాల్పడిన వ్యక్తి 18 ఏళ్లలోపు వారైతే, వారిని పిల్లల స్నేహపూర్వక వాతావరణంలో విచారించే విషయంలో %జేజీబీ%కి పాఠశాలలు తప్పనిసరిగా సహకరించాలని సూచించారు. నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న నేరాల దృష్ట్యా, సైబర్ క్రైమ్ నియంత్రణలో పాఠశాల బాధ్యతను కూడా జడ్జి వెంకటేష్ ప్రత్యేకంగా నొక్కి చెప్పారు. విద్యార్థులకు సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్‌ల వినియోగంలో ఎదురయ్యే సైబర్ బెదిరింపులు , లైంగిక వేధింపులు, నకిలీ ప్రొఫైల్ మోసాల వంటి వాటిపై క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు అపరిచితులతో పంచుకోకుండా ఉండేలా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలోనూ పిల్లలు ఫిర్యాదు చేయడానికి వీలుగా సరళమైన, భయం లేని వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు ఎలాంటి న్యాయ సలహా లేదా సహాయం అవసరమైనా టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను ఉపయోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (%జూణూాా%)ను సంప్రదిస్తే ఉచిత న్యాయ సహాయం అందించడానికి తమ సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని జడ్జి వెంకటేష్ తెలిపారు. బాల్య రక్షణ చర్యల్లో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు మరింత చురుకైన పాత్ర పోషించి, పిల్లలకు రక్షణ కవచంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి పాఠశాలలో పేరెంట్ కమిటీ సమావేశాలు జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య, లీగల్ ఎయిడ్ డిఫ్యూటీ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్ తణుకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యుడు ఏ. కిరణ్ కుమార్, డీసీఇబి సెక్రెటరీ భగవంతయ్య, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిలుకూరి శ్రీనివాస్, క్వాలిటీ కోఆర్డినేటర్అశోక్ రెడ్డి, జి.ఇ.సి.ఓ కృపారాణి,కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఆంజనేయులు, డి.యస్.ఓ జయపాల్ రెడ్డి, మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్, కేజీబీవీ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు వసతుల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- రాష్ట్రస్థాయి క్రీడలకు 500 మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యే అవకాశం
- ఆ మూడు రోజులు ఇసుక ట్రాక్టర్లను ఆపి వేయండి
- రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడల గ్రౌండ్ పరిశీలించిన డిపిఓ అనూష



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో :**రాష్ట్రస్థాయి అండర్– 17 కబడ్డీ పోటీలు నవంబర్ 8 9 10వ తేదీలలో పినపాక మండలం ఈ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని జిల్లా పంచాయతీ అధికారి అనూష ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె పినపాక లో పర్యటించడం మొదటిసారి. డివిప్లిఒ. సుధీర్ కుమార్, తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య కలిసి పాఠశాల గ్రౌండ్ ను పరిశీలించారు. పాఠశాల గ్రౌండ్ మొత్తం తిరుగుతూ అలాగే ఏర్పాటు చేసిన వసతి గదులను పరిశీలించారు. 33 జిల్లాల నుండి క్రీడాకారులు ఈ క్రీడలకు హాజరవుతారని క్రీడాకారులకు వసతి, భోజనం ఇతర సౌకర్యాలకు లోటుపాట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులుగా మనపై ఉందన్నారు. అలాగే వాహన సౌకర్యం సైతం క్రీడాకారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అలాగే క్రీడాకారులు 500 మందికి పైగా, వందమందికి పైగా కోచ్ లు, ఐదువేల మందికి పైగా వీక్షకులు వస్తారని కావున ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఎంఈఓ నాగయ్యను అడిగి పాఠశాల పరిస్థితిని తెలుసుకున్నారు. గ్రౌండ్ ల ఏర్పాటు గురించి పీడీ వీరన్నను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులు ప్రయాణం చేసేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇసుక లారీలు ట్రాక్టర్లు రెండు రోజులపాటు నిలిపివేయాలని తాసిల్దార్ గోపాలకృష్ణ ను కోరారు. క్రీడలు జరిగే మూడు రోజులు ఇసుక లారీలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుక మాత్రమే తోలాలని తాసిల్దార్ గోపాలకృష్ణ సూచించారు. అనంతరం సెయింట్ మేరీస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడాకారుల వసతి గదులను పరిశీలించారు. పూర్తిస్థాయిలో గ్రీన్ మ్యాట్ పై క్రీడలు జరుగుతాయని తెలియజేశారు. మంచినీటి సౌకర్యం, టాయిలెట్ సౌకర్యం , లాంటివి ఖచ్చితంగా క్రీడాకారులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలని ఎంపీఓ వెంకటేశ్వరరావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ గుంటుపల్లి వేణు కుమార్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి, పాఠశాల విద్యార్థులు, పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామ సెక్రెటరీ జయపాల్ రెడ్డి, ఇతర సెక్రటరీలు, పాల్గొన్నారు.

## రేణికుంట బస్సు బాధితులకు జాగృతి పరామర్శ





**చర్చ :-కరీంనగర్ :**ఈరోజు తెల్లవారుజామున జరిగిన తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో దాదాపు 15 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడి ఈరోజు ప్రభుత్వ హాస్పిటల్ చికిత్స పొందుతున్న క్షేతగాత్రులను జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ పరమర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిసి బస్సుల ప్రమాదాలతో ఈ మధ్యకాలంలో చాలా మంది తమ ప్రాణాల కోల్పోయారని చాలా మంది గాయపడి ఇబ్బందులు కూడ పడుతున్నారు ఇలా కుటుంబంలో నుండి ఒక వ్యక్తి దూరం అయితే అ యొక్క కుటుంబ పరిస్థితి రోడ్డుమీద పడే పరిస్థితి పడుతుందని వారు అన్నారు. ప్రభుత్వం కూడ ఆర్టీసి బస్సులు నడిపే డ్రైవర్ల మీద ఒత్తిడి పెట్టి అదనపు డ్యూటీ వేస్తూ టార్గెట్ పెట్టి బస్సులు నడిపించడం వలనే ఇలాంటి జరుగుతున్నాయని వారు అన్నారు రవాణ శాఖ మంత్రి కూడ మన జిల్లా నుండే ఉన్నారు కనుక గాయపడిన వారందరిని అనుకోవాలని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.
ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, జిల్లా నాయకులు చంటి శ్రీనివాస్, కుతాడి శ్రీనివాస్, గాల్లపల్లి రత్నాకర్, హస్నాబాద్ రాజ్ కుమార్, కొత్తురి రఘు, దుర్శెట్టి లక్ష్మణ్, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## మున్నూరుకాపు వనమహోత్సవానికి ఏర్పాట్లు



**చర్చ, కొత్తగూడెం:**కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఈనెల 9వ తేదీన మున్నూరుకాపు సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం సెంట్రల్ పార్క్‌లో కార్తీక వనమహోత్సవాన్ని నిర్వహించేందుకు ఆహ్వాన కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం కార్యక్రమ నిర్వహణ ప్రాంగణాన్ని జేసీబీతో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కాసా హన్మంతరావు, కార్యదర్శి ఎల్.గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన నిర్వహించే వనసమారాధన కార్యక్రమానికి మున్నూరుకాపులందరూ కుటుంబ సభ్యులతో సహా హాజరుకావాలని కోరారు. ఉదయం 9 గంటలకు కార్తీక దీపోత్సవం, గోపూజ ఉంటుందని, 11 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్నం 1 గంటకు వనభోజనాలు, అనంతరం తిరిగి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతాయని వారు తెలిపారు. వనమహోత్సవం వల్ల మున్నూరుకాపు కులస్తుల పరస్పరం పరిచయాలు పెంచుకోవడానికి, ఐక్యతంగా గడపడానికి దోహదపడుతుందన్నారు. అధిక సంఖ్యలో ఈ కార్తీక వనమహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ట్రెజరర్ మహాలక్ష్మి నర్సింహారావు, నాగేశ్వరరావు, వల్లాల ప్రసాద్, ఏనుగుల వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం నూతన ఫిట్ కమిటీ



**కొత్తగూడెం :**కొత్తగూడెం ఏరియా మైన్ సందు కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం నూతన ఫిట్ కమిటీని డ్రైవర్ విభాగం మరియు సెంట్రల్ కమిటీ మెంబర్ భాష బోయిన రవికుమార్ ఆధ్వర్యంలో గని మేనేజర్ మురళిగారికి నూతన ఫిట్ సెక్రెటరీ ఇల్లటం శంకర్ ట్రెజరర్ విజయ్ అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ కట్ల నరేష్ జనరల్ షిఫ్ట్ ఇంచార్జ్ ఎండి అజారుద్దీన్ ని మేనేజర్ గారికి పరిచయం చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనరల్ సెక్రెటరీ మేడిపల్లి కరుణాకర్ గారు పాల్గొని ఈ యొక్క కమిటీని ఎన్నికల ద్వారా ఎన్నుకొని రెండు సంవత్సరాల కాలపరిమితి లోబడి పని చేస్తారని కూడా మేనేజర్ గారికి తెలియజేయడం జరిగినది మేనేజర్ మురళి గారు మాట్లాడుతూ మీయొక్క సమస్యలను మా దృష్టికి తీసుకు వచ్చినప్పుడు సామరస్యంగా పరిష్కరిస్తామని అదేవిధంగా కంపెనీకి కూడా మీ వంతు కృషి చేయాలని చెప్పడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ఆఫ్ లోడింగ్ ఇంచార్జ్ రామచందర్ మరియు డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి





**చర్చ:- హుస్నాబాద్ :** ఈరోజు ఉదయం జరిగిన దుర్ఘటనలో వ్యక్తి దుర్మరణం చెందారు వివరాలకి వెళితే హుస్నాబాద్ పట్టణంలోని పదో వార్డ్ జ్యోతి నగర్ కు చెందిన పోగుల యాదగిరి వయసు 54 సంవత్సరాలు ప్రతిరోజూ మాదిరిగానే తన ఇంటి నుండి హోటల్కు వెళు తుండగా ఈరోజు ఉదయం సుమారు 7 గంటల సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు వెనుక నుండి బొల్లారో వ్యాన్ నంబర్ గల వ్యాను అతివేగంతో వచ్చి సైకిల్ పై వెళుతున్న వ్యక్తిని సుమారు 30 అడుగుల దూరం ఈడుచు కు వెళ్లిది దాంతో యాదగిరి తీవ్ర గాయాల పాలయ్యారు స్థానికులు వెంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించే మార్గంలోనే ఆయన మృతి చెందారు ఈ సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు

బుధవారం,
నవంబర్ 05, 2025

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



## వ్యాసరచన పోటీలలో విద్యార్థుల 'టాలెంట్'



**చర్చ, సత్తుపల్లి:** సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో స్థానిక టాలెంట్ స్కూల్ విద్యార్థి ముప్పాళ్ళ కావ్య సత్తుపల్లి సమితి స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. తెలుగు మీడియం నుంచి ముప్పాల కావ్య పాఠశాల స్థాయిలో ప్రథమ బహుమతి, కొట్టె మౌనిష ద్వితీయ బహుమతి, చింతకింద హేమ సుహాసిని తృతీయ బహుమతిని, ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతి చిన్నంశెట్టి లాస్య శ్రీ, ద్వితీయ బహుమతి కలవకుంట్ల లక్ష్మీ ప్రసన్న, తృతీయ బహుమతి జక్కంపూడి తన్వీ, హిందీ మీడియం విభాగంలో ప్రథమ బహుమతి షేక్ ఆస్పియా, ద్వితీయ బహుమతి షేక్ హుస్సేన్ బి, తృతీయ బహుమతి షేక్ సుమయ కౌసర్‌లు సాధించారు. వీరికి సర్టిఫికెట్, షీల్డ్‌లను నిర్వాహకులు బహూకరించారు. విజేతలను టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఏజీఎంగా పదోన్నతి పొందిన ప్రహ్లాద్‌కు ఐఎన్‌టీయూసీ సన్మానం



**చర్చ, సత్తుపల్లి:** సింగరేణి జెవిఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ అడిషనల్ జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ హాజరై ఏజీఎంను అభినందిస్తూ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థ ప్రగతికి వెన్నెముకగా నిలిచే కార్మిక వర్గానికి మెరుగైన ప్రయోజనాలు కల్పిస్తూ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధనలో స్ఫూర్తి దాయకమైన విజయాలతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని కొనియాడారు. సింగరేణిలోనే అత్యధికంగా జేవిఆర్ ఓసి నుండి సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు అధికారులు, ఉద్యోగుల సమన్వయంతో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్, ఫిట్ సెక్రటరీలు బాలాజీ, నాగేశ్వరరావు, ఓసి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ ఖాజా మొయినుద్దీన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్, రఘువీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేందర్‌రావు, నాయకులు సందీప్, రషీద్, రఫీ, మురళి, శివ, మొయినుద్దీన్, రాంసింగ్, ఇక్బాల్, శ్రీకాంత్, మంగీలాల్, సాదిక్, షద్రక్ బాబు, రాంబాబు, రవి శంకర్, గోపి, దాసరి శ్రీనివాస్, బాలకృష్ణ, చెరుకు రాజు, మోసిన్, ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయండి



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా కేంద్ర గ్రంథాలయ అభివృద్ధితోపాటు జిల్లాలో ఉన్న పలు గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ గ్రంథాలయ చైర్మన్ వీరబాబు మంగళవారం కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయంలో అనేక మౌలిక సదుపాయాల అవసరం ఉందని, అదే విధంగా జిల్లాలో ఉన్న పలు గ్రంథాలయాల అభివృద్ధికి స్థల సేకరణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రంథాలయాలను అభివృద్ధిపర్చడం ద్వారా అనేక మంది పోటీ పరీక్షలకు సిద్ధవడే వారికి, పాఠకులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, గ్రంథాలయాల మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో అఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ ఉన్నారు.

## 'గూడెం'లో భారీ వర్షం..జలమయమైన రోడ్లు





**చర్చ, కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతం కావడంతోపాటు జోరున వర్షం కురవడంతో పట్టణ ప్రజలు సేదతీరారు. సాయంత్రం 3.00 గంటల నుండి సుమారు గంటపాటు కురిసిన భారీ వర్షం కారణంగా పట్టణంలోని పలు రహదారులు జమలయమయ్యాయి. పోస్టాఫీస్ హెడ్డాఫీస్, విద్యానగర్ కాలనీ లోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సమీపంలో ఖమ్మం కొత్తగూడెం రహదారి, రైల్వే అండర్



బ్రిడ్జి వంటి ప్రాంతాల్లో భారీగా వర్షపునీరు వచ్చి చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షం పడిన ప్రతీసారి మాకు ఈ తిప్పలు తప్పడంలేదని ఆ దారివెంట నిత్యం ప్రయాణించే వాహ నదారులు వాపో తున్నారు. ఇక స్కూళ్లు, కాలేజీలు విడిచిపెట్టే సమయం కావడంతో విద్యార్థులు తడుస్తూనే ఇళ్లకు చేరుకున్నారు. వర్షం కారణంగా వాతావరణం మొత్తం చల్లబడిపోవడంతో పట్టణ ప్రజలు సేదతీరారు.

# విద్యార్థుల ద్రోహి మంత్రి పొన్నం ప్రభాకర్,మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలి

- పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయడం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్





**చర్చ :- కరీంనగర్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఈరోజు మంకమ్మ తోటలోని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటి ముట్టడి కార్యక్రమం చేస్తూ ఉంటే అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు.
ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల ద్రోహి మంత్రి పొన్న ప్రభాకర్ గారు వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలి, విద్యార్థులకు రావలసిన రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినాత్మకంగా చర్యలు చేపట్టడం విద్యార్థులను అణచివేయడం చేస్తున్న విద్యార్థుల ద్రోహి పొన్నం ప్రభాకర్ తన పదవికి రాజీనామా చేసి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని వారి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పైన కపట ప్రేమ నటిస్తూ కేవలం హంగులు ఆర్భాటాలకే రాష్ట్ర ప్రభుత్వం పరిమితమవుతూ విద్యార్థులను పట్టించుకోకుండా రాష్ట్రవ్యాప్తంగా 8600 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్న విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేవరకు పోరాటాలతో ముందుకు కొనసాగుతామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఒకవైపు ప్రవేట్ కళాశాలలు రియంబర్స్మెంట్ కొరకు బంద్ నిర్వహిస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలను బ్లాక్ మెయిల్ చేయిస్తూ విజిలెన్స్ దాడులు నిర్వహిస్తూ ప్రైవేట్ కళాశాలలను వేధిస్తున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందని వారు తెలియజేశారు. కనీసం విడుదల చేయవలసిన స్కాలర్షిప్ ఫీజు రేయింబర్స్మెంట్ ని విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వ చేస్తుందని వారు ఆరోపించారు. ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులకు కళాశాలలో సర్టిఫికెట్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందని విద్యా వ్యవస్థని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అణిచివేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సోయి తెచ్చుకొని విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ప్రవేట్ యజమాన్యాలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని అన్నారు. విడుదల చేయని యెడల స్థానిక మంత్రులను, ఎమ్మెల్యేలను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని వారు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు అసెంబ్లీ వినయ్ సాగర్, దుర్గం భోగేష్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్,గన్నారపు రాకేష్, సందేశ్,నాయకులు సన్నీత్, సంతోష్,హరీష్,రాకేష్, మొలుగురి నరేష్,అజయ్,తదితరులు పాల్గొన్నారు...

# గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి






**చర్చ :- కరీంనగర్ :** ఈనెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాతవాహన యూనివర్సిటీ స్నాత్సకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీసు, వైద్య, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కార్యక్రమాలకు సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్అండ్ బీ అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటి ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసే స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు.
యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో భద్రత ఉంటుందని.. ఐడెంటిటీ కార్డులు ఉన్నవారిని మాత్రమే లోని కి అనుమతి ఇస్తామని.. గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే వారి పేర్ల జాబితాను ముందే సమర్పించాల న్నారు. యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ మాట్లాడారు. ఈనెల 7న ఉదయం శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా గవర్నర్ పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటల వరకు చేరుకుంటారన్నారు. మరో అతిథి ప్రొఫెసర్ బీ.జే రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు గోల్డ్ మెడల్, పీహెచ్ డీ పట్టాలు ప్రదానం చేస్తారన్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటుందన్నారు. పలు కార్యక్రమాల అనంతరం సెమినార్ హాల్ ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.
ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిసిపి వెంకటరామిరెడ్డి, ఏసీపీలు పోలీసు, వైద్య, విద్య , రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- మణిపూర్ లో అత్యంత వెనుకబడిన నోనీ జిల్లాలో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- కేంద్ర పథకాల అమలు, నోనీ జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై అధికారులతో సమీక్ష
- కేంద్ర పథకాలు లబ్దిదారులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరిన కేంద్ర మంత్రి
- జిల్లాలో నెలకొన్న పరిస్థితులు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎదురువుతున్న సవాళ్లను కేంద్ర మంత్రికి విన్నవించిన అధికారులు
- మణిపూర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందని ఉద్ఘాటించిన కేంద్ర మంత్రి



**చర్చ :- కరీంనగర్ :** మూడు రోజుల మణిపూర్ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈరోజు నోనీ జిల్లాలో నిర్మిస్తున్న ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జిని సందర్శించారు. మణిపూర్ రాష్ట్ర రాజధాని ఇంఫాల్ నగరాన్ని అస్సాం ద్వారా భారత రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసే జిరిబామ్%-%ఇంఫాల్ కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులో ఈ రైల్వే బ్రిడ్జి ఒకటి. వాస్తవానికి ఈ రైల్వే లేన్ ప్రాజెక్ట్ మొత్తం వ్యయ అంచనా రూ.21,885 కోట్లు. ఈ రైల్వే లేన్ కు ప్రధాన ఆకర్షణ ఈ ఎత్తైన రైల్వే బ్రిడ్జి (%దీతీఅస్త్రవ%). సుమారు ?650 కోట్లు వ్యయంతో 703 మీటర్ల పొడవున 7 పిల్లర్లతో ఈ వంతెనను నిర్మిస్తున్నారు. ఇందులో 2 పిల్లర్లు 141 మీటర్ల ఎత్తు కలిగి ఉండటం ప్రపంచ రికార్డు అని మణిపూర్ అధికారులు చెప్పారు. ఇక జిరిబామ్%-%ఇంఫాల్ కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ విషయానికొస్తే.... 110 కి.మీల మేరకు నిర్మిస్తున్న ఈ రైల్వే లేన్ పనుల్లో భాగంగా ఏకంగా 55 సొరంగ (టన్నెల్స్) మార్గాలను నిర్మిస్తున్నారు. వీటి పొడవు 66 కి.మీలు. అందులో 10.25 కిలోమీటర్ల పొడవైన సొరంగం కూడా ఒకటి నిర్మాణంలో ఉంది. ఈ నిర్మాణం పూర్తయితే దేశంలోనే అతి పొడవైన రైల్వే సొరంగాల్లో కూడా ఒకటి కానుంది. వచ్చే ఏడాది మార్చి నాటికి ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి ఈ రైల్వే లేన్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని ఆద్యంతం పరిశీలించారు. దాదాపు అర కిలోమీటర్ మేరకు నడిచి నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోయినా, ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నా వాటన్నింటినీ అధిగమిస్తూ నిర్ణీత సమయంలో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కష్టపడుతున్న అధికారులను, ఇంజనీరింగ్ సిబ్బందిని కేంద్ర మంత్రి అభినందించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యాక మణిపూర్ రాష్ట్రం భారత రైల్వే పటంలో స్థిరమైన చోటు సంపాదిస్తుందనే నమ్మకాన్ని బండి సంజయ్ వ్యక్తం చేశారు. ప్రజల రాకపోకలకు, రవాణా సదుపాయాలకు, వర్షాకాల ఆటంకాలను అధిగమించడానికి ఈ రైల్వే లేన్ ఎంతగానో ఉపయోగపడనుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, అకుంఠిత దీక్షకు ఇది తార్కాణంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహమూ లేదన్నారు. భారతదేశంలోని మారుమూల గ్రామాల్లో, కొండ కోనల్లో నివసించే చిట్టచివరి ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలనే మహోన్నత ఆశయంతో పాలన కొనసాగుతోందనడానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.
అంతకుముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉదయం ఇంపాల్ నుండి హెలికాప్టర్ లో నోనె జిల్లాకు చేరుకుని జిల్లాలో అమలవుతున్న కేంద్ర సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమీక్షించారు. కలెక్టర్ శరత్ చంద్ర, జిల్లా ఎస్పీతోపాటు తమెంగ్‌లాంగ్ జిల్లాకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఈ సమీక్షా సమావేశంలో పాల్గొని పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను, అవరోధాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని వివరిస్తూ... వాటిని పూర్తి చేసే క్రమంలోనూ ఎదురవుతున్న సవాళ్లను వివరించారు. 2016 నోనీ జిల్లా ఏర్పాటైనప్పటికీ... ఇప్పటికీ జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రి లేదని, జిల్లా కోర్టు ఏర్పాటు కాలేదని, స్కూళ్లు, ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయల కొరత తీవ్రంగా ఉందని, చాలా స్కూళ్లకు టీచర్లు లేరని, 59 వేల జనాభాకు 13 మంది మాత్రమే డాక్టర్లు ఉన్నారని తెలిపారు. ఆయా సమస్యల పరిష్కారంలో కేంద్ర సహకారాన్ని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ మణిపూర్ అభివృద్ధి కోసం కేంద్రం పూర్తి స్థాయిలో సహకరిస్తోందని చెప్పారు. అధికారులు మరింత కష్టపడి పనిచేయాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపాదనలు రూపొందించి పంపాలని, కేంద్ర పెద్దలతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.



సమీక్ష అనంతరం కేంద్ర మంత్రి ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు స్థానిక నాయకులతో భేటీ అయ్యారు. వివిధ సమస్యలను విన్నవిస్తూ వారు ఇచ్చిన వినతి పత్రాలను తీసుకుని వాటి పరిష్కారంపై దృష్టి సారిస్తానని చెప్పారు. అనంతరం కార్యాలయ ఆవరణలో కేంద్ర మంత్రి బండి సంజయ్ రాకకు గుర్తుగా మొక్కను నాటించారు. మరోవైపు నోనీ జిల్లా ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను సైతం కేంద్ర మంత్రి సందర్శించి... నిర్వాహకులతో మాట్లాడారు.

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక

బుధవారం,
నవంబర్ 05, 2025



# ప్రమాదకరంగా మారిన జాతీయ రహదారి

- మధ్యలో ఉన్న కల్వర్ట్ వద్ద ఆదమరిస్తే అంతే






**చర్చ, అశ్వారావుపేట:** అభివృద్ధి పనుల్లో భాగంగా అశ్వారావుపేట పట్టణంలో స్థానిక రింగ్ సెంటర్ నుండి పేరాయిగూడెం వరకు సుమారు రూ.30 కోట్లతో నిర్మిస్తున్న డ్రైయినేజీ, రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాలు కూడా పాటించడం లేదు. చిన్న వాహనం తగిలినా రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ పగిలిపోతుంది. రోడ్డుపై వెళ్లాలి అంటేనే వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రింగ్ సెంటర్ నుండి పేరాయిగూడెం వరకు నిర్మిస్తున్న రోడ్ వెడల్పు పనుల్లో ముందుగా డ్రెయినేజీ నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. కాని మధ్యలో ఉన్న ఒక కల్వర్ట్ వాహనదారులకు ప్రమాదకరంగా ఉంది. రోడ్ వెడల్పు డ్రెయినేజీ వరకు పెంచినప్పటికి కల్వర్ట్ మాత్రం గతంలో ఉన్న వరకే ఉంది. డ్రైనేజీ నుండి రోడ్డు వరకు 10 అడుగుల దూరం, డ్రైనేజీపై ఏమి కప్పి లేకపోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అక్కడ ప్రమాదాపు సూచికలు కాని, బారికేడ్లు గాని ఏర్పాటు చేయకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. రాత్రిపూట ప్రయాణం చేసే వాహనదారులు ఆ ప్రదేశంలో ప్రమాదవశాత్తు వాహనం జారి గోతిలో పడిపోతారేమో అనే ఆందోళన కలిగిస్తుంది. అంతేకాక గతంలో ఉన్న రోడ్డు మొత్తం తొలగించి మెటల్ కలిసిన మిశ్రమం పోసి కొత్త రోడ్డు ఏర్పాటు చేశారు కాని క్యూరింగ్ కొరకు ట్యాంకర్లతో నీరు పోస్తూ మిశ్రమం గట్టిపడడానికి వదిలేసారు. రింగ్ రోడ్డు నుండి పేరాయిగూడెం వరకు గుత్తేదారుకి గుర్తు వచ్చినప్పుడు ట్యాంకర్‌తో రోడ్డును తడిపిస్తారు. ప్రతిరోజు తడపకపోవడంతో రోడ్డు మొత్తం దుబ్బ లేస్తూ వాహనదారులకు, చుట్టుపక్కల గృహ, వ్యాపార వర్గాల వారికి కూడా చాలా ఇబ్బందికరంగా ఉంది. ఒక లారీ వెళ్లిందంటే వెనుక వచ్చే వాళ్లకు రహదారి కనిపించే పరిస్థితి లేదు. ఆ దుబ్బలో ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయో అని ప్రజలు భయపడుతున్నారు. చుట్టుపక్కల ఇళ్ల వారికి చాలా ఇబ్బందికారంగా ఉంది. లారీ వెళ్లింది అంటే దుబ్బ మొత్తం ఇండ్లలోకి వచ్చి ఇళ్లు మొత్తం దుబ్బ మయం అయిపోతుందని వాపోతున్నారు. ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు శుభ్రపరచుకుంటూనే ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ రహదారి నాన్యత ప్రమాణాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గుత్తేదారును హెచ్చరించారు. అలాగే మరొక మంత్రి తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్తున్నప్పుడల్లా డివైడర్ పనులు పూర్తి కాగానే మొక్కలు కూడా ఏర్పాటు చేయమని అదేశాలు ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కూడా గుత్తేదారుకు, అధికారులకు త్వరితగతిన రహదారి పనులు పూర్తి చేయాలని, వ్యాపారులకు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అదేశాలు ఇచ్చారు. ఇప్పటికైనా స్థానిక రహదారులు భవనాల శాఖ అధికారులు స్పందించి కల్వర్ట్ వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రయాణికుల ప్రాణాలను కాపాడతారని, బీటీ పనులు పూర్తి అయ్యే వరకు రోడ్డు తడుపుతారని వాహనదారులు కోరుతున్నారు.

# రోడ్లపై గుంతలు.. అధికారుల కళ్లకు గంతలు

- భయపెడుతున్న వరుస ప్రమాద సంఘటనలు
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** ఇటీవల వరుసగా చోటు చేసుకుంటున్న పలు రోడ్డు ప్రమాదాలు కొత్తగూడెం ప్రాంత ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. రాష్ట్రంలో ఎక్కడో ప్రమాదం జరిగితే ఇక్కడి వారికి ఎందుకు భయమని ఆలోచిస్తున్నారా...! అదే మరి.. ప్రమాదాలన్నీ రోడ్లపై ఉన్న గుంతలు, అసంపూర్తి రోడ్డు నిర్మాణాల వల్లనే అనే విషయాన్ని తలుచుకుని జంకుతున్నారు. ముఖ్యంగా రాష్ట్ర, జాతీయ రహదారుల్లో ప్రయాణం కష్టసాధ్యంగా మారింది. వాహన దారులు ప్రతి అడుగూ జాగ్రత్తగా వేయాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్లపై ఎక్కడైనా గుంతల్లో పడిపోతామోనని భయం వెంటాడుతోంది. కొత్తగూడెం విజయవాడ జాతీయ రహదారిలోని రామవరం గోధుమవాగు వంతెన వద్ద ఏర్పడిన గుంతలకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపించలేకపోతున్నారు. మరి అది అధికారుల నిర్లక్ష్యమా...! లేక ప్రజా ప్రతినిధుల అలసత్వమా అర్థం కావడంలేదని పలువురు సందేహిస్తున్నారు. ప్రతీసారి మరమ్మతుల కోసం నిధులు వెచ్చించి కాలయాపన చేసేకంటే ఒక్కసారిగా కొత్తగా రోడ్డు వేస్తే వచ్చే నష్టమేమిటో ఇప్పటికీ వాహనదారులకు అర్థంకాని విషయంగా ఉంది. మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్, భద్రాచలం ఐటీసీ, పాల్వంచలోని నవభారత్, కేటీపీఎస్ వంటి కర్మాగారాలతోపాటు కొత్తగూడెంలోని బొగ్గుగనులకు ఈ వంతెనపై నుండి నిత్యం భారీ వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. అవే కాకుండా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న జాతీయ రహదారిపై ఈ వంతెన ఉండటంతో నిత్యం వందలాది బస్సులు, కార్లుతోపాటు ద్విచక్రవాహనాలు, ఆటోలు రాకపోకలు సాగిస్తుంటాయి.

## కన్పించని గుంతలతో పొంచి ఉన్న ప్రమాదం

రామవరం గోధుమవాగు వంతెన వద్ద దగ్గరి వరకు వస్తేకాని గుంతలు కన్పించని పరిస్థితి ఉంది. పోలీస్ శాఖ వారు తాత్కాలికంగా బారికేడ్‌లు ఏర్పాటు చేసినా అవి ఉన్న చోట కాకుండా పక్కన కూడా గుంతలు పడుతుండటంతో వాహనదారులు గుంతల మీదుగా వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారు. కొందరు అదుపుతప్పి రోడ్లపై పడిపోతుంటే... మరికొందరి వాహనాలు గుంతల కారణంగా మరమ్మతులకు గురవుతున్నాయి. కిందపడ్డ వారు గాయాలపాలు కావడంతో మళ్లీ లేచి యధావిధిగా తమ వాహనాలను తీసుకుని ఆస్పత్రులకు పరిగెడుతున్నారు. ఎన్నిసార్లు.. ఎంతమంది అధికారులను, ప్రజా ప్రతినిధులను నిలదీసినా రోడ్డు మాత్రం బాగుపడటంలేదని ఈసడించుకుంటున్నారు. మరి అధికారులు ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతలకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు చూపిస్తారోనంటూ కొత్తగూడెం పట్టణ ప్రజలు నిట్టూరుస్తున్నారు.

# సామినేని హత్యపై సమగ్ర విచారణ జరపాలి

- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి: సీపీఎం






**చర్చ, సత్తుపల్లి:** కాంగ్రెస్ గుండాల చేతుల్లో హత్యకు గురైన సామినేని రామారావు మరణంపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలని, దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం సత్తుపల్లి పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. పట్టణ కార్యదర్శి కొలికపోగుసర్వేశ్వరావు అధ్యక్షతన జరిగిన నిరసన ర్యాలీ పాత సెంటర్ నుండి బస్టాండ్ చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల సహకారం, ప్రోత్సాహంతోనే రామారావు హత్య జరిగిందని ఆరోపించారు. హత్య వెనుక ఉన్న కుట్రదారులతోపాటు హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా దోషులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. మంత్రి బట్టి విక్రమార్క సాగిస్తున్నది ప్రజా పాలన అయితే కేసు విచారణకు సహకరించి దోషులను కఠినంగా శిక్షించేలా పోలీసులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. మధిర నియోజకవర్గంలో నాటి మార్క్సిస్ట్ అధికారంలో ఉన్న రోజుల్లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కమ్యూనిస్టులతోపాటు ప్రత్యర్థులను హత్య చేయడమే కాంగ్రెస్ లక్ష్యంగా మారడం దురదృష్టకరమన్నారు. ప్రజా పాలన ముసుగులో కాంగ్రెస్ ఆటవిక పాలన సాగించడాన్ని కమ్యూనిస్టులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రావుల రాజబాబు, మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, నాయకులు బాల బుచ్చయ్య, చావా రమేష్, ఎస్కే వలి, భాస్కర్, జిలాని సైదా, రాము, కావూరి వెంకటేశ్వరరావు, కోటయ్య, అర్జున్, భాష, మీరాజ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిశీల ఉద్యమాలను ఉధృతం చేద్దాం

- పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కె. పృథ్వి
- 23వ మహాసభల సందర్భంగా విద్యార్థుల భారీ ర్యాలీ, సభ






**చర్చ, సత్తుపల్లి:** దేశానికి ప్రమాదకరంగా మారుతున్న కుల, మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకునేందుకు విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని, ప్రగతిశీల భావజాల ఉద్యమాలను బలోపేతం చేయాలని పిడియస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు కె. పృథ్వి పిలుపునిచ్చారు. మంగళవారం పిడిఎస్‌యు 23వ జిల్లా మహాసభల సందర్భంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. బాలికల జూనియర్ కాలేజీ నుండి ప్రారంభమైన ర్యాలీ జెవిఆర్ డిగ్రీ కాలేజీ, ఎస్‌బిఎస్ జూనియర్ కళాశాల మీదుగా రింగ్ సెంటర్, అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ విప్లవ విద్యార్థి ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల స్మారకార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం నీలం రామచంద్రయ్య భవనంలో జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన మహాసభలో పృథ్వి మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం, కులం, మతం, దోపిడీ, పీడన, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజం కోసం పోరాడిన వీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. విప్లవకారులు మరణించినప్పటికీ ప్రజా పోరాటాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారన్నారు. భారత పార్లమెంటరీ పాలనకు 78 సంవత్సరాలు గడిచినా ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందించడంలో విఫలమైందని, దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు కొనసాగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను కార్పొరేట్ శక్తుల చెరలోకి నెట్టేస్తున్నాయని దుయ్యబట్టారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలను విద్యారంగానికి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచింది కానీ పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. విద్యార్థి అమరవీరుల పోరాటస్ఫూర్తితో నేటి విద్యార్థులు ముందుకు సాగి శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి ఎ.వెంకన్న, పౌరహక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి బీరేలి లాజర్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి గంట శ్రీనివాస్, మీడియా షో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు అమర్లపూడి శరత్ సందేశాలు ఇవ్వగా జిల్లా నాయకుడు శశి, ఫాషా, యశ్వంత్, అశోక్, శ్రీను, వెంకటేష్, సుశాంత్, హరి, సాదిక్, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలలో భద్రాద్రి జిల్లా విద్యార్థుల పతాకాల పంట

- క్రీడాకారులు జాతీయ స్థాయిలో కుడా రాణించాలి - ఎమ్మెల్యే, కలెక్టర్




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో :** మహబుబాబాద్ జిల్లా డోర్నకల్ నందు ఈ నెల 2 నవంబర్ నుండి 4 నవంబర్ వరకు జరిగిన 69 వ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడ పోటీలలో భద్రాద్రి జిల్లా కు చెందిన విద్యార్థులు వెయిట్ లిఫ్టింగ్ అండర్ 17 బాలుర విభాగం లో ఇద్దరికీ బంగారు పతకం, ఒక వెండి, ఒక కాంస్య పతకం సాధించడం జరిగింది.

ఇందులో ఒకరు కొమ్ముగూడెం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ విద్యార్థి కాగా మిగితా ముగ్గురు దుమ్ముగూడెం మండలంకి చెందిన విద్యార్థులు. 1.కె ధనుష్ ( బంగారు)2.బి. నౌశిక్(బంగారు)3.పి.అశ్రీత్ దివాకర్(వెండి ), 4.ఎం. యశ్వంత్(కాస్యం)ఈ నలుగురిలో ఇద్దరు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అవ్వడం పట్ల కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్, డివైస్ ఓ పరందామారెడ్డి, కోచ్, కం పీడీ పి చైతన్య, టీం మేనేజర్ విజయ్ కుమార్, కొమ్ముగూడెం పీడీ రాము అభినందనలు తెలిపారు.

# నవంబర్ 10 నుండి 30 వరకు జనగణన 2027 ప్రీ-టెస్ట్ ప్రారంభం

- 34 ప్రశ్నలతో ఇంటింటి డిజిటల్ సర్వే
- జనగణలతోపాటు ఇంటి గణన కూడా చేస్తున్నాం
- సెన్సెస్ ఆపరేషన్ జాయింట్ డైరెక్టర్ జ్ఞాన శేఖం



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో :** జనగణన 2027 ముందస్తు ప్రణాళికలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఎంపిక చేసిన ప్రాంతాలలో నవంబర్ 10 నుండి 30 వరకు ప్రీ-టెస్ట్ మొదటి దశ నిర్వహించబడనుందని సెన్సెస్ ఆపరేషన్ జాయింట్ డైరెక్టర్ జ్ఞాన శేఖర్ తెలిపారు. మంగళవారం పినపాక రైతు వేదికలో జరిగిన ఇనామినేటర్స్ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇండ్ల జాబితా ఇండ్ల గణన సర్వే చేపట్టనున్నారి తెలిపారు.ఈ ప్రీ-టెస్ట్ లో భాగంగా పినపాక మండలం పరిధిలోని 7 రెవెన్యూ గ్రామాలు జానంపేట, సింగిరెడ్డిపల్లి, ఏల్చిరెడ్డి పల్లి, అల్లంపల్లి, గడ్డంపల్లి, పినపాక , బయ్యారం గ్రామాలు ఎంపికయ్యాయని తెలిపారు. ఈ సర్వేలో ఇండ్ల జాబితా, ఇండ్ల పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, అలాగే త్రాగునీరు, మురుగునీటి పారుదల, మరుగుదొడ్లు, వంటగది లభ్యత, రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కార్ తదితర సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలు సేకరించ బడతాయన్నారుఈ సర్వే పూర్తిగా డిజిటల్ పద్ధతిలో యాప్ ద్వారా నిర్వహించబడుతుందని ఇందుకోసం ఎంపికైన 7 రెవెన్యూ గ్రామాలకు 57 బ్లాకులుగా విభజించి, 41 మంది ఎన్యూమరేటర్లు , 7 మంది సూపర్వైజర్లు నియమించినట్లు తెలిపారు. వీరికి నవంబర్ 2 నుండి 4 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. పైన పేర్కొన్న గ్రామాలలో ప్రీ-టెస్ట్‌లో భాగంగా స్వీయ గణన కూడా ఉంటుందని ప్రజల సౌకర్యార్థం స్వీయ గణన పోర్టల్ నవంబర్ 1 నుండి 7 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కాలంలో ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్లైన్ లో నమోదు చేసుకోవచ్చన్నారు.ఈ సర్వే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గా, అలాగే పినపాక మండలం తహశీల్దార్ గోపాలకృష్ణ చార్జ్ ఆఫీసర్గా పర్యవేక్షిస్తారన్నారు. ఈ సమావేశంలో జాయింట్ డైరెక్టర్ సెన్సెస్ ఆపరేషన్ ఆర్ శేఖర్, డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు, సెన్సెస్ ఆఫీసర్ లు సతీష్, హిమవర్ష, హరిత, వినయ్ , తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి




- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, సిసిఐ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిన్నింగ్ మిల్లులను బంద్ చేయరాదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లులను యథాతథంగా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో ఎల్1, ఎల్2, ఎల్3 రకాల సమస్యలు లేకపోవడంతో, బంద్ అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులు వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున, పత్తి కొనుగోలు, ప్రాసెసింగ్ ప్రక్రియలో అంతరాయం కలగకుండా అన్ని మిల్లులు నిరాటంకంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు పత్తి తేమ శాతం 12% మించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు తేమ శాతంపై రైతులకు అవగాహన కల్పించి, పత్తి నాణ్యతను కాపాడే విధంగా సూచనలు ఇవ్వాలని అన్నారు. మార్కెట్ యార్డులలో పత్తి ఆరబెట్టడానికి తగిన సౌకర్యాలు కల్పించి, పత్తి తడివేయకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచించారు. రైతులు సమయానికి పత్తిని మార్కెట్‌కు తీసుకురావడంతోపాటు, మిల్లులు నిరాటంకంగా కొనుగోలు చేయడం ద్వారా జిల్లా వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థ సజావుగా కొనసాగుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి, సిసిఐ బయ్యర్లు, జిల్లా మార్కెట్ కమిటీల కార్యదర్శులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోజూ పరగడుపునే దొండకాయల జ్యూస్‌ను తాగితే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే


ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలకు చెందిన వారు తినే కూరగాయల్లో దొండకాయలు కూడా ఒకటి. భారత్‌తోపాటు ఆసియా దేశాలకు చెందిన వారు దొండకాయలను ఎక్కువగా తింటుంటారు. వీటినే కుంద్రు, తిండోరా అని కూడా పిలుస్తారు. దొండకాయలు మనకు పలు రకాల వెరైటీల్లో లభిస్తుంటాయి. వీటితో వేపుడు, పచ్చడి వంటివి చేసుకుంటారు. టమా టాలతో కలిపి వండినా ఎంతో రుచిగా



ఉంటాయి. దొండకాయల్లో క్యాలరీలు చాలా స్వల్పంగా ఉంటాయి. వీటిల్లో అనేక రకాల విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మనకు పోషణను, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ క్రమంలోనే దొండకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. దీని వల్ల అనేక లాభాలను పొందవచ్చని అంటున్నారు దొండ కాయలను తినడం వల్ల షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. దొండకాయ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే తాగుతుండాలి. దీని వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో గ్లూకోజ్ మెటబాలిజం మెరుగు పడుతుంది. షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో ఉపశమనం లభిస్తుంది. దొండకాయల్లో ఫైబర్ అధికంగా, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. వీటి జ్యూస్‌ను రోజూ తాగుతుంటే ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. దొండకాయలను తినడం వల్ల శరీరం మెటబాలిజం మెరుగు పడుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..దొండకాయల్లో ఉండే ఫైబర్ కారణంగా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. ఇవి ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అందువల్ల వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. దొండకాయల్లో విటమిన్లు సి, ఎ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి.

## పీసీవోఎస్ ఉన్న మహిళలు ఈ ఆహారాలను రోజూ తీసుకోవాలి

ప్రస్తుతం చాలా మంది మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతోంది. హార్మోన్ల సమస్యలను చాలా మంది మహిళలు ఎదుర్కొంటున్నారు. దీని వల్ల నెలసరి సరిగ్గా రాకపోవడం, థైరాయిడ్, సంతాన లోపం వంటి సమస్యలు వస్తున్నాయి. మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడితే అది దీర్ఘకాలంలో పాలీసిస్టిక్ ఒవేరియన్ సిండ్రోమ్ (పీసీవోఎస్) అనే సమస్యకు దారి తీస్తుంది. దీన్నే పీసీవోడీ అని కూడా వ్యవహరిస్తారు. ఈ వ్యాధి వచ్చిన మహిళలో రుతు క్రమం సరిగ్గా ఉండదు. రుతుక్రమం అయినప్పుడు అధిక రక్తస్రావం అవుతుంది. శరీరంపై అవాంఛిత రోమాలు వస్తాయి. మొటిమలు ఎక్కువగా వస్తుంటాయి. నెలసరి సరిగ్గా ఉండని కారణంగా సంతానం కలగడం ఆలస్యం అవుతుంది. లేదా సంతాన లోపం ఏర్పడుతుంది. అయితే పీసీవోఎస్ సమస్య ఉన్న మహిళలు డాక్టర్లచే చికిత్స తీసుకోవాలి. క్రమం తప్పకుండా మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకుంటే ఎంతో ఫలితం ఉంటుంది.పీసీవోఎస్ ఉన్న మహిళలు పాలు, పాల ఉత్పత్తులు, మాంసం, చేపలు, రొయ్యలు, కోడిగుడ్లు వంటి ఆహారాలను మానేయాలి. వెజిటేరియన్ ఆహారాలనే అధికంగా తీసుకోవాలి. ఈ సమస్య మహిళలు రోజూ క్యారెట్, బీట్ రూట్, పాలకూరను తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ మూడింటినీ కలిపి జ్యూస్‌లా చేసి రోజూ ఒక కప్పు మోతాదులో తాగవచ్చు. ఉదయం లేదా



రాత్రి ఏ సమయంలో తాగినా సరే ఉపయోగం ఉంటుంది. ఈ జ్యూస్ వల్ల హార్మోన్ల సమస్యలు తొలగిపోతాయి. రక్తం శుద్ధి అవుతుంది. గర్భాశయానికి జరిగే నష్టం నివారిం చబడు తుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. మెంతులు, వాము, పప్పు దినుసులు, సూప్‌లను ఎక్కువగా తీసుకోవాలి. మెంతులను రోజూ నీటిలో నానబెట్టి తీసుకోవచ్చు.

## నత్తనడక పనులు.. నరకం అనుభవిస్తున్న విద్యార్థులు







**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**విజయవాడ కొత్తగూడెం జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కొత్తగూడెం పట్టణం మీదుగా రోడ్డు విస్తరణ పనులు చేశారు. కాని ఆ పనులను అసంపూర్తిగా వదిలేయడంతో గత ఆరేళ్లుగా విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. సుమారుగా 90 శాతం పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్... కొత్తగూడెం పట్టణం పోస్టాఫీస్ సెంటర్ వద్ద నుంచి సింగరేణి ప్రధాన కార్యాలయం వరకు మాత్రం రోడ్డు విస్తరణను అసంపూర్తిగా వదిలేయడంపట్ల పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వాహనాల రద్దీ అధికంగా ఉండటం తోపాటు స్కూళ్లు, కాలేజీలు, హాస్టళ్లు ఉన్న ఈ ప్రాంతంలో కాంట్రాక్టర్ ఏళ్ల తరబడి పనులు పూర్తి చేయకపోవడానికి గల కారణాలు మాత్రం తెలియరావడంలేదని పలువురు ఆలోచిస్తున్నారు. ముఖ్యంగా పోస్టాఫీస్ సెంటర్‌లోని సెయింట్ మేరీస్ పాఠశాల ఎదురుగా ఉన్న రోడ్డును పూర్తి చేయకపోవడం, డివైడర్ ఏర్పాటు చేయకపోవడం, డ్రెయినేజీ నిర్మించకపోవడం చూస్తుంటే కాంట్రాక్టర్ కక్షకట్టి మరీ పనులను పెండింగ్‌లో పెడుతున్నారేమోనని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన మొదట్లో స్కూల్ ప్రహరీ తొలగించాల్సి వచ్చిన క్రమంలో స్కూల్ యాజమాన్యం, కాంట్రాక్టర్‌కు మధ్య కొంత బేదాభిప్రాయాలు రావడం, తరువాత అధికారులు, ప్రజా సంఘాల జోక్యంతో సమస్య పరిష్కారం కావడం, స్కూల్ యాజమాన్యం ప్రహరీని లోపలికి జరిపి నిర్మించుకోవడం జరిగి నాలుగేళ్లు కావస్తోంది. అయినప్పటికీ కాంట్రాక్టర్ స్కూల్ ముందు భాగంలో మాత్రం రోడ్డు నిర్మించకపోగా డివైడర్‌ను కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో స్కూల్ విద్యార్థులు పడరానిపాట్లు పడుతున్నారు. భారీ వాహనాలు రాకపోకలు సాగించే రహదారి కావడం, ఒకేసారి సమీపంలోనే ఉన్న ఇతర స్కూళ్లు, కాలేజీలు కూడా విడిచిపెట్టిన సందర్భంలో పిల్లలను తీసుకెళ్లడం చదరంగాన్ని తలపిస్తోందని తల్లిదండ్రులు చెప్తున్నారు. విద్యార్థులను తీసుకెళ్లే ఆటోలు, ద్విచక్రవాహనాలు నిలుపుదల చేయడానికి సరైన ప్రాంగణం లేకపోవడం, రోడ్డు పక్కనే వాహనాలు నిలపడం, అదే సమయంలో భారీ వాహనాలు, బొగ్గు టిప్పర్లు, డీసీఎం వ్యాన్లు, ఆర్టీసీ బస్సులు వేగంగా దూసుకుపోవడం విద్యార్థుల్లో భయాందోళనను కలిగిస్తోంది. విద్యార్థులు ప్రతిరోజూ ప్రాణాలను అరచేతిలో పట్టుకుని రోడ్డు దాటుతున్నారు. ఈ 100 నుంచి 200 మీటర్ల రోడ్డు పూర్తి చేయడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలి: కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**చర్చ, కొత్తగూడెం:**అమృత్ 2.0 పథకం కింద జీఎస్ఐ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పనను సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఇందుకోసం అవసరమైన ఖచ్చితమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులు సమయానికి అందించాలని ఆయన ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో డీటీసీపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్విని ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై మొదటి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ రూపొందించడం, భవిష్యత్ పట్టణాభివృద్ధికి మార్గదర్శకం అన్నారు. అందువల్ల ప్రతి శాఖ ఖచ్చితమైన, తాజా సమాచారాన్ని అందించాలన్నారు. రెవెన్యూ శాఖ నుంచి లభించే సర్వే నంబర్లు, వాటి పరిధులు, భూమి వినియోగ వివరాలు కీలకమని, అవి మాస్టర్ ప్లాన్‌కు ఆధారంగా ఉంటాయని తెలిపారు. త్రాగునీటి సరఫరా అంశంపై ప్రజారోగ్య, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో సమగ్ర సమాచారం అందించాలని సూచించారు. రోడ్లు, భవనాలు శాఖ అధికారులు ప్రస్తుత రహదారులతోపాటు బైపాస్ రహదారుల నిర్మాణానికి అనువైన ప్రదేశాలను సూచించాలని ఆదేశించారు. అటవీ, విద్యుత్, రవాణా, రైల్వే, పరిశ్రమలు తదితర శాఖలు తమ పరిధిలోని అన్ని వివరాలను సమగ్రంగా సమర్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల స్థానాలను కూడా మాస్టర్ ప్లాన్‌లో ప్రతిబింబించాలన్నారు. పట్టణ ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకోవడమే కాకుండా, వచ్చే ఇరవై సంవత్సరాల అవసరాలను దష్టిలో ఉంచుకుని ప్రాదేశిక వివరాలను సేకరించాలని కోరారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా డిజిటల్ మ్యాపింగ్ నిర్వహించి భూ వినియోగ మ్యాపులు రూపొందించవచ్చని, తాజా డేటాను ఆధారంగా చేసుకుని ప్లాన్లను నవీకరించవచ్చని కలెక్టర్ తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్ పట్టణాభివద్ధికి అవసరమైన భూమి వినియోగం, భవన నిర్మాణం, రవాణా మరియు ఇతర మౌలిక వసతుల అభివద్ధికి దోహదపడుతుందన్నారు. జనాభా పెరుగుదల మరియు పట్టణ విస్తరణను దృష్టిలో ఉంచుకుని ప్రజల అవసరాలకు అనుగుణంగా గృహాలు, త్రాగునీరు, రహదారులు, ఇతర సదుపాయాలను ప్రణాళికాబద్ధంగా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రక్రియను ఆర్‌డిఓలు మరియు తహసీల్దార్లు పర్యవేక్షించాలని చెప్పారు. సమగ్ర సమాచారం ఆధారంగా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ రూపొందించబడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, ఆర్‌డిఓ మధు, సిపిఓ సంజీవరావు, మున్సిపల్ కమిషనర్ సుజాత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం









**చర్చ:-హుస్నాబాద్ :**మంగళవారం హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం ఆర్డీవో రామ్మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య లతో కలిసి నిర్వహించారు.అంతకు ముందు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు అధికారులందరితో కలిసి కొత్త బట్టల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అర్ అండ్ బి శాఖ హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ నిర్మాణ పనుల్లో 90 శాతం చెట్లు తొలగింపు పూర్తి, ఎలక్ట్రిక్ లైన్ తొలగించడం అన్ని జాగ్రత్తలు తీసుకుని తొలగించాలని ఆదేశించారు. కోహెడ నుండి సముద్రాల రోడ్ బి టి రోడ్ పనులు 15 రోజులు పూర్తి చెయ్యాలి. హుస్నాబాద్ నుండి రామవరం రోడ్ అక్కన్న పెట నుండి కొత్తకొండ రోడ్ పనులు మరియు ఇతర భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చెయ్యాలని అర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖలో ఏం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ కింద నిర్మాణం చేపడుతున్న గ్రామపంచాయతీ భవనాలు హుస్నాబాద్ మండలం లో కూచనపల్లి, మడత అక్కన్న పెట మండలంలో గొల్లపల్లి, గౌరవెల్లి, చౌటపల్లి, గుబ్బాలి, కట్కూరు, రేగొండ, శ్రీరామ్ తండా, పంతులు తండా, కుందన్వానీ పల్లి, రామవరం, మల్చెరువు తండా కోహెడ మండలంలో ధర్మారం, వరికోలు, నకిరేకొమ్ముల, పరివేద, నారాయణపూర్ గ్రామాల్లో గ్రామపంచాయతీ భవన పనులు జరుగుతున్నట్లు డిసెంబర్ చివరకల్ల నిర్మాణం పూర్తి చెయ్యాలి. గాంధీ నగర్, పొట్లపల్లి, బల్లునాయక్ తండా, మహమ్మదాపూర్, మీర్జాపూర్, బంజేరుపల్లి, చౌటాకుంట తండా, పెద్ద తండా,
దుబ్బ తండాబత్తుని వాణి పల్లి భూమి కొరత  భూమి కొరత భూమి కొరత ఉందని గ్రామాల్లో పాత జీ పి భవనం వేరొక స్థలం గూర్చి ఇంజనీర్ గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. అంగన్వాడి భవనాలు, కాంపౌండ్ వాల్ లు జనవరి లోపు పూర్తి అయ్యేలా పని చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎస్ డి ఎఫ్ కింద చేపట్టిన పనులు, పి ఎచ్ సి, సబ్సెంటర్ భవన నిర్మాణాలు మరియు పి ఎచ్ సి, సబ్సెంటర్ మేజర్ మైనర్ రిపేర్లు పనులను యుద్ధప్రాతిపదకన పూర్తి చెయ్యాలి.మున్సిపల్ లో జంక్షన్ డెవలప్మెంట్, ఎల్లమ్మచెరువు వెళ్ళేందుకు రోడ్ నిర్మాణం మరియు సుందరీకరణ పనులు ఇతరత్ర పనులు నిర్ణిత కాలం లో పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యుత్ ఉపకేంద్ర పనులు పురో గతిలో ఉన్నవి పూర్తి చెయ్యాలని పూర్తి అయిన వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.మిషన్ భగీరథ మండలాల్లో తాగు నీరు అందించే పనులు సైతం చేపట్టిన పనులు పూర్తి చెయ్యాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.ఆయిల్ ఫామ్ సాగులో వేగం పెంచాలని వరి కోతలు పూర్తి అవుతున్నాయి కావున ఇప్పుడే మంచి సమయం రైతులను కలిసి ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహించాలని అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు.

## మీ చర్మం సురక్షితంగా ఉండి ఎల్లప్పుడూ కాంతివంతంగా కనిపించాలంటే..

సాధారణంగా చాలా మంది కేవలం చలికాలంలోనే తమ చర్మాన్ని సంరక్షించుకునే ప్రయత్నాలు చేస్తుంటారు. చలికాలంలో చర్మం పొడిగా మారి కాంతిహీనంగా తయారవుతుంది. కనుక సహజంగానే అందరూ ఈ కాలంలో చర్మాన్ని రక్షించుకునే ప్రయత్నం చేస్తారు. మిగిలిన సీజన్లలో చర్మం గురించి అంతగా పట్టించుకోరు. కానీ ఏ కాలంలో అయినా సరే చర్మాన్ని కచ్చితంగా సంరక్షించుకోవాలి. లేదంటే అనేక చర్మ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రస్తుతం చాలా మంది అనేక రకాల చర్మ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. కాలుష్యం, ఒత్తిడి, అనారోగ్య సమస్యలు, మందులను అధికంగా వాడడం, పోషకాహార లోపం వంటివి చర్మ సమస్యలు వచ్చేందుకు కారణం అవుతున్నాయి. అయితే చర్మ సమస్యలు లేకుండా ఎల్లప్పుడూ చర్మం కాంతివంతంగా మృదువుగా ఉండాలంటే అందుకు పలు రకాల నూనెలు దోహదం చేస్తాయని ఆయుర్వేదం చెబుతోంది.చర్మ సంరక్షణకు ఆలివ్ ఆయిల్ ఎంతో దోహదం చేస్తుంది. పొడి చర్మం ఉన్నవారు తరచూ ఆలివ్ ఆయిల్‌ను ఉపయోగించాలి. దీంతో శరీరానికి మర్దనా చేసుకుని స్నానం చేస్తుంటే చర్మానికి నిగారింపు వస్తుంది. చర్మం తేమగా మారి మృదువుగా ఉంటుంది. పొడిదనం తగ్గుతుంది. అలాగే ఎండ వేడి కారణంగా కమిలి లేదా రంగు మారిన చర్మంపై ఈ నూనెను రాస్తుంటే ఉపయోగం ఉంటుంది. చర్మం తిరిగి పూర్వ స్థితికి వస్తుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ఆలివ్ నూనెతో వారానికి ఒకసారి శరీరానికి మర్దనా చేయడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుంది. ఈ నూనెను మర్దనా చేస్తుంటే కండరాల నొప్పులు సైతం తగ్గిపోతాయి. ఆలివ్ నూనెను శిరోజాలకు కూడా మర్దనా చేయవచ్చు. దీని వల్ల జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా ఆరోగ్యంగా ఉంటుంది. తలలో రక్త ప్రసరణ మెరుగు పడి తలనొప్పి తగ్గుతుంది.కొబ్బరినూనె..చర్మం ఆరోగ్యంగా ఉండేందుకు గాను కొబ్బరినూనె కూడా ఎంతో సహాయం చేస్తుంది. కొబ్బరినూనెలో ఆరోగ్యకరమైన కొవ్వులతోపాటు విటమిన్ ఇ ఉంటుంది. అందువల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. కొబ్బరినూనెను కాస్త వేడి చేసి గోరు వెచ్చగా ఉండగానే శరీరానికి మర్దనా చేయాలి. తరువాత కాసేపు ఆగి స్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే చర్మం మృదువుగా మారుతుంది. పొడిబారిన చర్మం తేమగా మారుతుంది. కొబ్బరినూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. కనుక ఈ




నూనెను రాస్తుంటే అన్ని రకాల చర్మ సమస్యలు, చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. వృద్ధాప్య ఛాయలు తొలగిపోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. కళ్ల కింద ఉండే డార్క్ సర్కిల్స్ సైతం నయమవుతాయి.నువ్వుల నూనె..ఇక చర్మ సంరక్షణకు ఉపయోగపడే నూనెల్లో నువ్వుల నూనెకు ఎంతో ప్రాధాన్యత కల్పించారు. ఆయుర్వేదంలో దీన్ని మసాజ్‌ల కోసం ఉపయోగిస్తారు. పూర్వకాలంలో ప్రజలు నువ్వుల నూనెతోనే శరీరానికి మర్దనా చేసుకునేవారు. నువ్వుల నూనె చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. దీన్ని కాస్త వేడి చేసి చర్మానికి రాసి సున్నితంగా మర్దనా చేయాలి. దీని వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఒళ్లు నొప్పులు, కండరాల నొప్పులు, తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. గాయాలు, పుండ్లపై ఈ నూనెను రాస్తుంటే అవి త్వరగా మానుతాయి. నువ్వుల నూనెతో శరీరానికి మర్దనా చేసి స్నానం చేస్తుంటే చర్మం తిరిగి పూర్వ రూపాన్ని పొందుతుంది. మేని ఛాయ మెరుగు పడుతుంది. నువ్వుల నూనె వల్ల నాడీ మండల వ్యవస్థ ఉత్తేజితమై మెదడు చురుగ్గా మారుతుంది. యాక్టివ్‌గా పనిచేస్తారు. నువ్వుల నూనె వల్ల కేవలం చర్మానికే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. ఇలా చర్మ సంరక్షణకు ఆయా నూనెలను ఉపయోగించవచ్చు.

# ఆ అర్హత జగన్‌కు లేదు: మంత్రి సవిత



**అమరావతి, నవంబర్ 4:** మాజీ ముఖ్యమంత్రి వైఎస జగన్ మోహన్ రెడ్డి మొంథా తుఫాను బాధితులను పరామర్శించే అర్హత లేదని మంత్రి ఎస్ సవిత అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తుఫాను ఎప్పుడు రాష్ట్రంపై ప్రభావం చూపు తన్నా ఆయన రాష్ట్రంలో ఉండరని విమర్శించారు. తుఫాను నష్టం అంచనాలు పూర్తయి కేంద్రానికి నివేదిక కూడా వెళ్లిపోయాక ఇప్పుడు పరామర్శ అంటూ జగన్ వెళుతున్నారని మండి పడ్డారు. రైతులను అప్పుడు ఇప్పుడు ఎప్పుడు ఆదుకున్న పార్టీ టీడీపీ, కూటమి ప్రభుత్వమే అని స్పష్టం చేశారు.జగన్ అధికారంలో ఉండగా అమరావతి రైతులను ముప్పుతిప్పలు పెట్టారని... ఇప్పుడు రైతుల పరామర్శ అంటారా అంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయంలో కేంద్రం ఇచ్చే సాయంతో కలుపుకుని ఏడాదికి ఇచ్చింది రైతుభరోసాగా రూ. 13,500 మాత్రమే అని చెప్పుకొచ్చారు. కానీ కూటమి సర్కార్ ఏడాదికి రూ. 20 వేలు అన్నదాత సుఖీభవ కింద అందిస్తోందని... రైతుల సంక్షేమం చూస్తోందని తెలిపారు. రైతు అమ్మిన ధాన్యానికి డబ్బులు ఇవ్వకుండా జగన్ సర్కార్ ఎగవేస్తే వాటిని కూటమి తీర్చిందని చెప్పారు. పంట కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే పాయం సంచలన కామెంట్స్
# ఉడత ఊపులకు భయపడేది లేదు



**మణుగూరు(భద్రాద్రి కొత్తగూడెం):** మాజీ ఎమ్మెల్యే రేగా కాం తారావు చేస్తున్న ఉడత ఊపులకు, తాటాకు చప్పుళ్లకు కాంగ్రెస్ నాయకు లు గానీ కార్యకర్తలు కానీ భయపడే పరిస్థితులు లేవని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులో 100 కోట్ల బేరసారాలు ఆడి అడ్డంగా దొరికిన తెలంగాణ ద్రోహి రేగా అని, ఆయనకు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ కార్యాలయానికి సంబంధించిన చరిత్రను వివరించారు. స్థలం దానంగా ఇచ్చినప్పటి నుంచి భూమి పూజ, ప్రారంభోత్సవంతో పాటు ఇంటి పన్నుల వివరాలు అందరికీ తెలుసని, వాటి రశీదులు, కరెంటు బిల్లులు, అన్ని ధ్రువపత్రాలు ఉన్నాయని తెలిపారు. 2009లో రెడిమెడ్‌గా వచ్చిన నాయకుడు రేగాకు నియోజకవర్గ దిక్కులు కూడా తెలియవని, నా డు అతడిని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పార్టీ గెలిపిస్తే బేరసారాలు చేసి ఫార్టీ ఫిరాయించిన సంగతి అందరికీ తెలుసునన్నారు. ఆయన పార్టీ మారుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల శక్తితో కట్టుకున్న భవనాన్ని కబ్జా చేశాడని ఆరోపించారు.

# ప్రముఖులను విచారించండి



**కడప:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ కేసులో లోతైన దర్యాప్తు జరపాలన్న సునీత పిటిషన్‌పై ప్రత్యేక కోర్టులో విచారణ జరగగా, ఏ2 నిందితుడు సునీల్ యాదవ్ తన కౌంటర్‌ను దాఖలు చేశాడు. కౌంటర్‌లో సునీల్ యాదవ్ పలు ముఖ్యమైన విషయాలను ప్రస్తావించాడు. దర్యాప్తు కొనసాగించాలన్న సునీత పిటిషన్‌కు మద్దతు తెలిపారు. వివేకా కేసులో సంచలన అంశాలు వెలుగులోకి రావాలని, అనేకమంది ప్రముఖులను విచారించాల్సిన అవసరం ఉందని సునీల్ పేర్కొన్నాడు.కాగా, తన తండ్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరింత లోతైన దర్యాప్తు చేయాలంటూ సునీతారెడ్డి పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సీబీఐ కోర్టు.. నిందితులు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అయితే, సునీత దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారని, తన వినతిని తిరస్కరించాలని నిందితులుగా ఉన్న ఏ5 నిందితుడు దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, ఏ7 వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఏ8 కడప ఎంపీ అవినాష్ రెడ్డి న్యాయస్థానంలో ఇటీవల కౌంటర్ దాఖలు చేశారు. అయితే.. తాజాగా, సునీత రెడ్డి వేసిన పిటిషన్‌పై తనకు అభ్యంతరం లేదని సునీల్ ప్రస్తావించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం
# గోవాలో నకిలీ మద్యం డంప్




**విజయవాడ:** నకిలీ మద్యం కేసు రోజుకో మలుపు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గోవాలో నకిలీ మద్యం కేంద్రాన్ని గుర్తించినట్లు సిట్ అధికారులు తెలిపారు. వైసీపీ హయాంలో జనార్ధన్?రావుతో కలిసి కేరళకు చెందిన జినేష్ అనే వ్యక్తి గోవాలో కల్తీ లిక్కర్ డంప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సౌత్ గోవా, నార్త్ గోవా, పనాజీ, మార్గావ్?లో కల్తీ లిక్కర్ విక్రయాలు జరిపినట్లు చెప్పారు. మరోవైపు నకిలీ మద్యం కేసు దర్యాప్తులో పలువురి పాత్రపై ఆధారాలు వెలుగులోకి వస్తున్నాయి.దీంతో నిందితుల జాబితా పెరుగుతోంది. ప్రస్తుతం నిందితుల సంఖ్య 23కు చేరింది. వీరిని విచారించి, అరెస్టు చేసేందుకు ఎక్సైజ్, సిట్ అధికారులు చర్యలు చేపట్టారు. నిందితులు అద్దేపల్లి జనార్ధన్‌రావు, జగన్మోహన్‌రావులకు వీరు పలురకాలుగా సాయం చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. కాగా, నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్‌ను ఆయన సోదరుడు రామును పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.జోగి రమేష్, జనార్ధన్‌రావుల మధ్య సాగిన వాట్సప్ సంభాషణలు, అద్దేపల్లి సోదరులు జోగి రమేష్‌తో కలిసి ఉన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. జోగి రమేష్ మంత్రిగా ఉన్నప్పుడే నకిలీ మద్యం తయారీని చేపట్టినట్లు విచారణలో ప్రధాన నిందితుడు జనార్ధన్‌రావు వెల్లడించారు. రూ.3 కోట్ల ఆర్థిక సాయం చేస్తానని, ఆ డబ్బుతో ఆఫ్రికాలో డిస్టిలరీ ఏర్పాటు చేసుకోవచ్చని ఆశ పెట్టినట్లు చెప్పారు. మాజీ మంత్రి ప్రోద్బలంతోనే తయారీని చేపట్టామన్నారు. ఇందుకు సంబంధించి వీడియో, స్టేట్‌మెంట్లను ఇప్పటికే సిట్.. కోర్టుకు సమర్పించింది. ఈ నేపథ్యంలో జోగి రమేష్‌ను ఆయన సోదరుడు రామును పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిలో భాగంగా విచారణ చేపట్టిన సిట్ అధికారులు గోవాలో కల్తీ లిక్కర్ డంప్‌ను గుర్తించారు.

# సహ వ్యవస్థాపకుల ఒప్పందం: స్టార్టప్ విజయానికి తొలి అడుగు"




● "స్టార్టప్‌లలో వివాదాల నివారణకు ముందస్తు రక్షణ"




ప్రస్తుతం స్టార్టప్‌లు మరియు ఆవిష్కరణాత్మక వ్యాపారాలు పెరుగుతున్న నేపథ్యంలో, సహ వ్యవస్థాపకుల మధ్య స్పష్టత, న్యాయం మరియు పరస్పర విశ్వాసం అత్యవసరం. ఈ దిశగా సహ వ్యవస్థాపకుల ఒప్పందం ఒక బలమైన చట్టపరమైన పత్రంగా నిలుస్తుంది. ఈ ఒప్పందం ద్వారా వ్యవస్థాపకుల హక్కులు, బాధ్యతలు, వాటాలు మరియు భవిష్యత్ వ్యాపార దిశను ముందుగానే నిర్ధారించవచ్చు.

**ముఖ్య నిబంధనలు**

ఈక్విటీ వాటాలు మరియు మూలధన సాయం
ప్రతి వ్యవస్థాపకుడి వాటా శాతం మరియు వారు సమకూర్చే డబ్బు, మేధో సంపత్తి లేదా ఆస్తులను స్పష్టంగా నమోదు చేస్తుంది.

- ప్రాముఖ్యత: భవిష్యత్తులో ఎవరి వాటా ఎంత అన్న దానిపై వివాదాలు రాకుండా చేస్తుంది.

పాత్రలు మరియు బాధ్యతలు

- ఎవరు సీఈఓ , ఎవరు సీ టీ ఓ , ఎవరు మార్కెటింగ్ లేదా ఆర్థిక వ్యవహారాలను పర్యవేక్షించాలి అన్నది నిర్దిష్టంగా ఉంటుంది.
- ప్రాముఖ్యత: విధుల స్పష్టతతో వ్యాపార నిర్ణయాలు సులభం అవుతాయి.

నిర్ణయాల తీసుకోవడం

- మెజారిటీ, ఏకగ్రీవత లేదా వాటా ఆధారిత ఓటింగ్ పద్ధతులు నిర్ణయించబడతాయి.
- ప్రాముఖ్యత: అంతర్గత విభేదాలను సమర్థవంతంగా పరిష్కరించడానికి సహాయం చేస్తుంది.

షేర్ల వెస్టింగ్

- వ్యవస్థాపకులు క్రమంగా షేర్లను పొందే విధానాన్ని నిర్దేశిస్తుంది.
- ప్రాముఖ్యత: ఒకరు ముందుగానే కంపెనీని వదిలి వెళితే, అధిక వాటా తీసుకుపోకుండా నిరోధిస్తుంది.

మేధో సంపత్తి హక్కులు

- స్టార్టప్ కోసం అభివృద్ధి చేసిన సాంకేతికత, బ్రాండ్ లేదా పేటెంట్లు కంపెనీకి చెందుతాయి.
- ప్రాముఖ్యత: వ్యాపారం యొక్క ప్రాథమిక ఆస్తులను రక్షిస్తుంది.

రహస్యత మరియు పోటీ నిషేధం

- వ్యవస్థాపకులు కంపెనీ సమాచారం గోప్యంగా ఉంచాలి మరియు పోటీ వ్యాపారాలు చేయకూడదు.
- ప్రాముఖ్యత: వ్యాపార రహస్యాలు మరియు ప్రయోజనాలను రక్షిస్తుంది.

పరితుష్టి మరియు వేతనాలు

- వేతనాలు, లాభాల భాగస్వామ్యం, ఖర్చుల తిరిగి చెల్లింపులు స్పష్టతతో పొందుపరుస్తుంది.

నిష్క్రమణ, వాటా కొనుగోలు రద్దు

- ఒక వ్యవస్థాపకుడు వదిలి వెళ్ళినా లేదా మరణించినా వాటా కొనుగోలు విధానం నిర్ధారించబడుతుంది.
- ప్రాముఖ్యత: కంపెనీలో బాహ్యుల ప్రభావాన్ని తగ్గిస్తుంది.

వివాద పరిష్కారం

- మధ్యవర్తిత్వం, ఆర్బిట్రేషన్ లేదా కోర్టు పరిధి వంటి పద్ధతులు చేర్చబడతాయి.

భవిష్యత్ పెట్టుబడులు

- కొత్త పెట్టుబడులు వస్తే వాటా తగ్గింపు ఎలా నిర్వహించాలో నిర్ధారిస్తుంది.

**ముఖ్యమైన ఆధారాలు**

1. భారతీయ ఒప్పంద చట్టం, 1872 సెక్షన్ 27 (వ్యాపార

**నిరోధానికి సంబంధించిన ఒప్పందం):**

వ్యాపారం చేయకుండా అడ్డుకునే ఒప్పందాలు సాధారణంగా అమలు చేయరానివి అని ఈ సెక్షన్ స్పష్టంగా చెబుతుంది. స్టార్టప్‌లలో నాన్-కంపీట్ క్లాజ్ చట్టబద్ధతను అర్థం చేసుకోవడంలో ఇది ముఖ్యమైన ఆధారం.నిరంజన్ శంకర్ గోలీకారి ది సెంచరీ స్పిన్నింగ్ మానుఫ్యాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్ , ఏ ఐ ఆర్ 1967 ఎస్ సి 1098

**(సుప్రీం కోర్ట్):**

ఈ తీర్పులో కోర్టు, ఉద్యోగ సమయంలో ఉండే నాన్-కంపీట్ లేదా గోప్యతా షరతులు న్యాయసమ్మతమైనవని, కానీ ఉద్యోగం ముగిసిన తరువాత నిరోధక ఒప్పందాలు సాధారణంగా చెల్లుబాటు కావని స్పష్టంచేసింది.

**పేటెంట్స్ చట్టం, 1970 మేధో సంపత్తి బదిలీ విధానాలు:**

సహ వ్యవస్థాపకుల మధ్య ఐ పి అసైన్‌మెంట్ (మేధో సంపత్తి బదిలీ) ప్రక్రియకు చట్టపరమైన రూపకల్పనను అందిస్తుంది.

**కంపెనీలు చట్టం, 2013 సెక్షన్ 68 (బై-బ్యాక్):**

ఒక కంపెనీ తన వాటాలను తిరిగి కొనుగోలు చేసుకునే శక్తిని ఈ సెక్షన్ నిర్వహిస్తుంది, స్టార్టప్‌లలో ఎగ్జిట్ క్లాజ్ లేదా షేర్ రీపర్చేజ్ షరతులకు ఇది న్యాయబద్ధ ఆధారం.

**ప్రాముఖ్యత :**

- వ్యవస్థాపకుల మధ్య స్పష్టత మరియు న్యాయం నెలకొల్పుతుంది.
- భవిష్యత్ వివాదాలు నివారిస్తుంది.
- పెట్టుబడిదారులకు నమ్మకం కల్పిస్తుంది,వ్యాపార స్థిరత్వం మరియు సుస్థిరతకు దోహదం చేస్తుంది.

**సంక్షిప్తం :**
స్టార్టప్ విజయవంతం కావడం అనేది కేవలం ఆలోచన లేదా పెట్టుబడులపై ఆధారపడదు. సహ వ్యవస్థాపకుల మధ్య స్పష్టమైన చట్టపరమైన ఒప్పందం కూడా అంతే ముఖ్యమైనది. కాబట్టి ప్రతి స్టార్టప్ ప్రారంభ దశలోనే సహ వ్యవస్థాపకుల ఒప్పందం సిద్ధం చేయడం ద్వారా భవిష్యత్ సమస్యలను నివారించవచ్చు.

# గిరిజన ప్రాంతాల మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు




**అమరావతి, నవంబరు4 :** గిరిజన ప్రాంతాల్లో ఉండే మహిళల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి వ్యాఖ్యానించారు. గిరిజన మహిళలు రక్తహీనతకి గురికా కుండా ప్రత్యేక శ్రద్ధ చూపామని పేర్కొన్నారు. సికిల్ సెల్ ఎనీమి యాతో బాధపడుతున్న వారి కోసం విశాఖపట్నం కేజీహెచ్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో బాలింతలు, గర్భవతులకు సకాలంలో పౌష్టికాహారం అందిస్తు న్నామని చెప్పుకొచ్చారు. (మంగళవారం) వెలగపూడిలో ని సచివాలయంలో మీడి యాతో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మా ట్లాడారు.గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ఈ ఏడాది తమ ప్రభుత్వం రూ. 113 కోట్లు మంజూరు చేసిందని గుర్తుచేశారు. 30 గురుకుల పాఠశాలలు, 83 ఆశ్రమ పాఠశాలల్లో ఈ నిధులతో మౌలిక వసతులు కల్పించామని స్పష్టం చేశారు. గత ఏడాది రూ. 155 కోట్లు మంజూరు చేశామని చెప్పుకొచ్చారు. గిరిజన ప్రాంతాల్లో ఈఎంఆర్ఎస్‌లతో కలిపి 199 గురుకుల పాఠశాలలు, 558 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయని తెలిపారు. వీటన్నింటిలో పూర్తిగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి.స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా 2012 టాయిలెట్స్ మంజూరు చేశామని తెలిపారు. ఆర్వో ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. గత జగన్ ప్రభుత్వం ట్రైకార్ లోన్స్ ఇవ్వలేదని.. అయితే, తమ ప్రభుత్వం రూ. 24 కోట్లతో గోకులాలు ఏర్పాటు చేసి గిరిజనులకు ఉపాధి కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. పాడిపరిశ్రమ అభివృద్ధి చెందితే గిరిజనులకు స్వయం ఉపాధి ఉంటుందని నొక్కిచెప్పారు. ఇంటికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని ఉద్ఘాటించారు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి. పాడిపరిశ్రమ, పాల పరిశ్రమ అభివృద్ధి చెందితే గిరిజనులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయుల పోస్టులని వెంటనే భర్తీ చేశామని తెలిపారు. పార్వతీపురం, మన్యం జిల్లాల్లో 150 మంది విద్యార్థులకు ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ కోచింగ్ ఇస్తున్నామని అన్నారు. గతంలో గిరిజన ప్రాంతాల్లో భూములు పొందేందుకు గిరిజన యువతులను పెళ్లిళ్లు చేసుకొని మోసం చేసేవారని... అటువంటి సంఘటనలు జరుగకుండా తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు.


# తిరువూరు వివాదాలపై టీడీపీ హై కమాండ్ దృష్టి



**అమరావతి, నవంబరు4:** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావువిజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ల మధ్య నెలకొన్న వివాదంపై తెలుగుదేశం పార్టీ హై కమాండ్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే టీడీపీ క్రమశిక్షణ కమిటీ ఇద్దరు నేతలని పిలిపించి మాట్లాడింది. ఈ సందర్భంగా ఇద్దరు నేతలకి టీడీపీ హై కమాండ్ కీలక ఆదేశాలు జారీ చేసింది.ఇద్దరి నేతల మధ్య అసలు వివాదం ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన వాదనని క్రమశిక్షణ కమిటీకి చెప్పుకున్నారు. దాదాపు నాలుగు గంటలసేపు క్రమశిక్షణ కమిటీ ముందు వివరణ ఇచ్చారు ఎమ్మెల్యే కొలికిపూడి. తిరువూరులో చోటు చేసుకున్న పరిణామాలపై క్రమశిక్షణ కమిటీ ముందు ఒక నివేదిక రూపంలో కొలికిపూడి వివరణ ఇచ్చారు. అనంతరం టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి కొలికిపూడి శ్రీనివాసరావు వెళ్లిపోయారు.టీడీపీ క్రమశిక్షణ కమిటీ ముందు కేశినేని శివనాథ్ వివరణ.అలాగే, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో కూడా టీడీపీ క్రమశిక్షణ కమిటీ మాట్లాడింది. ఈ క్రమంలోనే కేశినేని శివనాథ్ కూడా తన వాదనని క్రమశిక్షణ కమిటీకి చెప్పుకున్నారు. ఏ సమస్య ఉన్నా హైకమాండ్‌కి తెలియజేయాలని కేశినేని శివనాథ్‌ని ఆదేశించింది టీడీపీ క్రమశిక్షణ కమిటీ. మరో వైపు. నెల్లూరు జిల్లా కావలి రాజకీయాలపై టీడీపీ అధిష్టానం ఫోకస్ పెట్టింది. గత ఐదేళ్లు రైతులు ఇబ్బందులు పడుతుంటే అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకుని ఉన్నారా..? అని ప్రశ్నించారు. నష్టపరిహారం ఫైళ్లు పెండింగ్‌లో పెట్టింది కూటమి ప్రభుత్వం కాదని%ొ% గత జగన్ ప్రభుత్వ గందరగోళ విధానాలేనని ఎద్దేవా చేశారు. రైతుల పేరు చెప్పుకుంటూ రాజకీయ లాభం చూడటం అవినాశ్‌రెడ్డి స్వభావమని విమర్శించారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత అవినాశ్‌రెడ్డికి లేదని ఫైర్ అయ్యారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఉద్ఘాటించారు. అన్నదాతలకు అందచేస్తున్న పథకాలు, ధరలు తగ్గినప్పుడు వారికి ఇస్తున్న పరిహారాలు వైసీపీ నేతల కళ్లకు కనపడటం లేదా..? అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నల వర్షం కురిపిం చారు.ఈ క్రమంలోనే కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కి టీడీపీ అధిష్టానం నుంచి పిలుపువచ్చింది. ఎమ్మెల్యేపై స్థానిక టీడీపీ నేతల ఫిర్యాదుల మేరకు హై కమాండ్ పిలిచినట్లు తెలుస్తో ంది. ఇటీవల కావలిలో జరిగిన పరిణామాలపై టీడీపీ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది. టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావుతో కావలి ఎమ్మెల్యే భేటీ అయ్యారు. కావలి టీడీపీలో చోటు చేసుకున్న పరిణామాలను అడిగి పల్లా శ్రీనివాసరావు తెలుసుకున్నారు. ఇటీవల మరణించిన సుబ్బనాయుడుతో తనకు విభేదాల్లేవని పల్లా శ్రీనివాసరావుకు స్పష్టం చేశారు ఎమ్మెల్యే ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.

# 160 సీట్లకు పైగా గెలుస్తాం అమిత్‌షా స్పష్టీకరణ

**దర్భంగా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఘనవిజయం సాధిస్తుందని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. అధికార ఎన్డీయే 160కి పైగా సీట్లలో గెలుస్తుందని, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నాయకత్వంలో తుదుపరి ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. ఇక్కడ నితీష్ కుమార్ సీఎం అని, అక్కడ నరేంద్ర మోదీ ప్రధాని అని, సీఎం సీటు కానీ పీఎం సీటు కానీ ఖాళీగా లేదని మంగళవారంనాడు ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో అమిత్‌షా తెలిపారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వ్యక్తిగత దాడికి పాల్పడుతున్నారని అమిత్‌షా విమర్శించారు. ఓట్ల కోసం మోదీ భరతనాట్యం చేయడానికి కూడా సిద్ధమేనని రాహుల్ మాట్లాడ టం, పెళ్లి వేడుకలకు మోదీ ప్రచారం చేస్తున్నట్టు ఉందంటూ ఖర్గే వ్యాఖ్యానించడాన్ని తప్పుపట్టారు. కాంగ్రెస్ నిరాశానిస్పృలతో ఉందనడానికి ఈ వ్యాఖ్యలే నిదర్శనమని అన్నారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రజలకు చేరువకాలేదని, మోదీ కూడా అలాగే ఉండాలని కాంగ్రెస్ భావిస్తోందని అన్నారు. మోదీ ఎందుకు ప్రచారం చేయకూడదని ప్రశ్నించారు. ఎన్నికలంటేనే ప్రజాస్వామ్య పండుగ అని, ప్రజలకు చేరువకావడం నాయకుడి కర్తవ్యమని చెప్పారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి మోదీపై వ్యక్తిగత విమర్శలు చేయడం కాంగ్రెస్ నేతలకు పరిపాటిగా మారిందని, ఇలా చేసిన ప్రతిసారి బీజేపీకి ప్రజలు ఘనవిజయం కట్టబెట్టారని, ఈసారి కూడా అదే జరుగుతుందని, కాంగ్రెస్‌కు భంగపాటు



తప్పదని అన్నారు. ఎస్ఐఆర్‌పై. ఎస్ఐఆర్ ఒక్క ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లోనే జరగడం లేదని, దశలవారిగా జరుగుతోందని అమిత్‌షా అన్నారు. 1955 నుంచి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ 11 సార్లు జరిగిందని చెప్పారు. బిహార్ ఓటర్ల జాబితాలో 65 లక్షల మంది ఓటర్లను తొలగించడంపై అడిగినప్పుడు, అనర్హులను ఈసీ గుర్తిస్తుందని, తాము కాదని చెప్పారు. 18 ఏళ్లు, ఆపైబడిన ఓటర్లను మాత్రమే నమోదు చేయడం ఈసీ బాధ్యత అని అన్నారు. సంక్షేమ పథకాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే చేపడుతున్నారనే విమర్శలపై స్పందిస్తూ, కుల, మత ప్రసక్తి లేకుండా సమాజంలోని అన్ని వర్గాల సాధికారతకు ఎన్డీయే కట్టుబడి ఉందని చెప్పారు. మహిళలు, యువకులు, రైతులు కుల ఫార్ములాలోకి రారని, అది సామాజిక ఫార్ములా అని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతుల వారు, రైతులు, పేద కూడా ఇందువల్ల లబ్ధి పొందుతున్నారని, కులమనేది ప్రాతిపదిక కాదని, సమ్మిళిత జాతీయాభివృద్ధి ప్రాతిపదిక అని వివరించారు.

# సినిమాల్లో సామాజిక స్పృహ కొరవడింది

**బెంగళూరు:** కేవలం సబ్సిడీలకోసం సినిమా తీయవద్దని, ఇటీవల సినిమాల్లో సామాజిక స్పృహ కొరవడిందని, మంచి సినిమాలు తీసి రాయితీ పొందాలని సీఎం సిద్ధరామయ్యపిలుపునిచ్చారు. ఇకపై ప్రతి ఏడాది సినిమా పురస్కారాలు ఇస్తామన్నారు. మైసూరులో సోమవారం ఏర్పాటైన 2018, 2019 వార్షిక రాష్ట్ర సినిమా పురస్కారాలు ప్రదానం చేశారు. సీఎం మాట్లాడుతూ కన్నడ కంఠీరవుడు డాక్టర్ రాజ్‌కుమార్ వెండితెరపైన మాత్రమే కాక నిజజీవితంలోనూ విలువలు పాటించారన్నారు. ఈ కారణంగానే నేటికీ ఆయన ప్రజల హృదయాలలో ఉన్నారన్నారు. సినిమా అత్యంత ప్రభావమైన మాధ్యమమని సమాజంపై ఎంతో ప్రభావం చూపుతుందన్నారు. ఈ కారణంగా సినిమాతారలు తెరపై మాత్రమే కాకుండా నిజజీవితంలోనూ అంతే విలువలతో ఉండాలని అభిలషించారు. సమాజాన్ని తీర్చేటటువంటి సినిమాలు ఎక్కువగా రావాలన్నారు. తమ ప్రభుత్వం కన్నడ సినిమా రంగానికి ఆరోగ్యకరమైన ప్రగతికి మద్దతు ఇస్తోందన్నా రు. మంచి సినిమాలు తీసి ప్రజలు మెచ్చేలా ఉండాలని తద్వారా రాయితీ ఇచ్చినదానికి సార్థకత లభిస్తుందన్నారు. బకాయిపడ్డ అన్ని సంవత్సరాల సబ్సిడీని ఒకేసారి విడుదల చేస్తామన్నారు. మైసూరులో అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో కూడిన



ఫిలింసిటీ రూపొంది ంచేందుకు 160 ఎకరాల స్థలాన్ని సమాచా రశాఖకు అప్పగించామన్నారు. రెండు నెలల్లో చట్టప్రక్రియ పూర్తి చేసి ఫిలింసిటీ నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్నారు. గత ప్రభుత్వం ఆయా సంవత్సరాలలో సినిమా పురస్కా రాలు ఇవ్వకపోవడంతో 2018 నుంచి పురస్కారాల ప్రదానం సాధ్యం కాలేదన్నారు. ఇకపై ఇలా పొరపాట్లు జరగకు ండా ప్రతి ఏటా పురస్కారాలు ఇస్తామన్నారు. ఏ సంవత్సరం అవార్డులను మరుసటి ఏడాది ఇవ్వడం మాత్రమే అర్థపూర్ణం అవుతుంద న్నారు. గతంలో సినిమాల సంఖ్య తక్కువగా ఉండేదని, తానుకూడా చూసినవాటినే చూసేవా డినన్నారు. ఇప్పుడు లెక్కకు మిక్కిలి సినిమాలు వస్తున్నాయని, అయితే సామాజిక స్పృహ, నాణ్యత తక్కువగా ఉన్నాయని అందుకే సినిమాలు చూసేది తగ్గిం చానన్నారు. కార్యక్రమంలో మంత్రి మహదేవప్ప పాల్గొన్నారు.

# నీతీశ్ ప్రభుత్వం బిహార్ యువతను లేబర్లుగా మార్చుతోంది

**బిహార్ :** నీతీశ్‌కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం బిహార్ యువతను లేబర్లుగా మార్చుతోందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. యువత ప్రశ్నించకుండా ఉండేందుకు సోషల్ మీడియా రీల్స్ మోజులో ముంచాలని ప్రధాని నరేంద్ర మోదీ చూస్తున్నారని ఆక్షేపించారు. ఔరంగబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ పాల్గొన్నారు. బిహార్‌లో పరీక్ష పత్రాలు లీక్ కావడం వల్ల సంపన్నుల విద్యార్థులకు లబ్ధి చేకూరుతోందని ఆరోపించారు. బిహార్‌లో ఎన్డీఏ గెలవదని తెలిసి మోదీ, అమిత్ షా ఓటు చోరీకి పాల్పడుతున్నారని రాహుల్ ఆరోపించారు. బిహార్ లో ఇండియా కూటమి గెలిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలతో ప్రభుత్వం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి సంబంధిత సమస్యల గురించి యువత ప్రశ్నలు లేవనెత్తకుండా ఉండటానికి, సోషల్ మీడియాలో రీల్స్ తయారు చేయడంలో బిజీగా ఉండాలని మోదీ కోరుకుంటున్నట్లు రాహుల్ ఆరోపించారు. యువతలో సోషల్? మీడియా వ్యసనాన్ని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. వారు రీల్స్, , తయారీకి బానిస కావాలని కోరుకుంటున్నారన్నారని విమర్శించారు. బిహార్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ గెలవదని మోదీకి, అమిత్ షాకు తెలుసు. ఓట్లను దొంగిలించడం, వారు గెలవడానికి ఒకే ఒక మార్గం. 'ఓట్ చోర్ గద్దీ ఛోడ్'. వారు మహారాష్ట్ర, హరియాణాలో ఓట్లను దొంగిలించారు. లోక్‌సభ ఎన్నికలనూ దొంగిలించారు. ఇప్పుడు బిహార్‌లో ఓట్ల చోరీకి ప్రయత్నిస్తున్నారు. కానీ బిహార్ ప్రజలు అప్రమత్తంగా ఉన్నారు. వారి నుంచి ఓట్లను ఎవరూ దొంగిలించలేరు.ు రాహుల్‌గాంధీ, లోక్‌సభ ప్రతిపక్షనేతబిహార్ యువతను దేశ కార్మిక శక్తిగా



మార్చారు!"గత 20 సంవత్సరా లుగా నీతీశ్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు కానీ అది అభివృద్ధి చెందడం లేదు. నేను భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో పర్యటిస్తున్నాను. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్, అసోం, జమ్మూ కశ్మీర్, లద్దాఖ్ ఇలా నేను ఎక్కడికి వెళ్ళినా, బిహార్ యువతను నేను గమనిస్తున్నాను. మీరందరూ కష్టపడి పనిచేస్తారు. భారీ భవనాలు, మౌలిక సదుపాయాలు, వంతెనలు, సొరంగాలు వాటిని ఎవరు నిర్మిచేంది బిహార్ యువతే. నీతీశ్ మిమ్మల్ని దేశ కార్మిక శక్తిగా మార్చారు. మీరు ఎక్కడికి వెళ్ళినా కార్మికులుగా పనిచేయాలి. మీరు కోరుకుంటున్న భవిష్యత్తు ఇదేనా? మీ జీవితాంతం శ్రమతో గడపాలనుకుంటున్నారా" అని రాహుల్ యువతను ప్రశ్నించారు. ఇదిలా ఉండగా పేద రైతుల నుంచి భూమిని లాక్కొని అదానీకి ఎకరానికి రూపాయి ధరకు ఇచ్చినట్లు రాహుల్ ఆరోపించారు. 'బిహార్‌లో ఫ్యాక్టరీ నిర్మించడానికి భూమి అందుబాటులో ఉండదు, కానీ అదానీకి ఇవ్వడానికి మాత్రం ఉందా' అని రాహుల్ మండిపడ్డారు.

# గెలిస్తే మహిళలకు ఏటా రూ.30వేల సాయం

**బిహార్ :** తొలి విడత పోలింగ్‌కు 2 రోజుల ముందు బిహార్‌లోని విపక్ష 'మహా గఠ్‌బంధన్' కూటమి సీఎం అభ్యర్థి, ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ సంచలన ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతీ మహిళకు ఏటా రూ.30వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని వెల్లడించారు. వచ్చే సంవత్సరం మకర సంక్రాంతి రోజున (జనవరి 14న) 'మై బహిన్ యోజన' ద్వారా మహిళలకు రూ.30వేలను అందిస్తామని తెలిపారు. మంగళవారం పట్నాలో విలేకరుల సమావేశంలో తేజస్వి యాదవ్ ఈ వివరాలను చెప్పారు. మరోవైపు 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ద్వారా సొంత వ్యాపారాలు చేసుకునేందుకు కోటి మందికిపైగా మహిళలకు రూ.10వేల ఆర్థికసాయం చేస్తామని ఎన్డీఏ కూటమి హామీ ఇచ్చింది. దీనికి కౌంటర్‌గానే మహిళలకు ఏటా రూ.30వేల సాయాన్ని అందించే హామీని తేజస్వి ఇచ్చినట్లు తెలుస్తోంది. రైతులు, ప్రభుత్వ ఉద్యోగులకు కీలక హామీలుప్రతిపక్ష సీఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ మరిన్ని కీలక హామీలు కూడా ఇచ్చారు. కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)కు అదనంగా, క్వింటాలు వరి ధాన్యానికి రూ.300 చొప్పున, క్వింటాలు గోధుమలకు రూ.400 చొప్పున రైతులకు బోనస్‌గా చెల్లిస్తామన్నారు. పంట సాగు కోసం రైతులకు ఉచితంగా విద్యుత్‌ను అందిస్తామని తెలిపారు. పోలీసులు,



ఆరోగ్య కార్యకర్తలు, టీచర్లు సహా ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ హెూం క్యాడర్‌కు 70 కి.మీ లోపు ఏరియాలోనే బదిలీలు జరిగేలా చూస్తామని తేజస్వి చెప్పారు. ఈవిషయాన్ని తమ మేనిఫెస్టోలో కూడా ప్రస్తావించామని గుర్తు చేశారు. నవంబరు 18న ప్రమాణ స్వీకారం చేస్తాం'మేం రాష్ట్రవ్యాప్తంగా ముమ్మర ప్రచారం చేస్తున్నాం. తొలి విడత ఎన్నికల ప్రచారానికి ఇదే చివరి రోజు. ఎక్కడ చూసినా ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. ఈసారి తప్పకుండా ప్రభుత్వం మారుతుంది. గత 20 ఏళ్లుగా అధికారంలో ఉన్న వాళ్లకు ఓటమి తప్పదు. ఈ ఎన్నికల్లో మేం గెలవబోతున్నాం. బిహార్ ప్రజలు గెలవబోతున్నారు. నవంబరు 18న మేం ప్రమాణ స్వీకారం చేస్తాం' అని తేజస్వి వ్యాఖ్యాని ంచారు. కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ నవంబరు 6న, రెండో విడత పోలింగ్ నవంబరు 11న జరగనున్నాయి. ఫలితాలు నవంబరు 14న విడుదల అవుతాయి.

# ప్రపంచాన్ని 150 సార్లు పేల్చగల అణ్వస్త్రాలు ఉన్నాయి

**న్యూయార్క్:** అణ్వాయుధ పరీక్షలు చేపట్టేందుకు జారీ చేసిన ఆదేశాలను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి సమర్థించుకున్నారు. అమెరికా వద్ద పుష్కలమైన అణ్వాయుధాలు ఉన్నాయని, ఈ ప్రపంచాన్ని 150 సార్లు పేల్చేంతగా ఆయుధాలు ఉన్నట్లు ఆయన అన్నారు. అయితే వాటిని యాక్టివ్ ట్రయల్స్ ద్వారా మెంటేన్ చేయాల్సి ఉందన్నారు. సీబీఎస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. 30 ఏళ్ల తర్వాత మళ్లీ ఎందుకు అణ్వాయుధ పరీక్షలకు ఆదేశాలు జారీ చేశారని అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ రకంగా బదులిచ్చారు. ఆ అణ్వాయుధాలు ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకోవాలని, ఇతర దేశాల తరహాలో తాము కూడా న్యూక్లియర్ వెపన్స్ పరీక్షిస్తామని, ప్రస్తుతం తాము మాత్రమే టెస్ట్ చేయడం లేదని, పరీక్షలు చేపట్టని దేశాల జాబితాలో తాము ఉండడం తనకు ఇష్టం లేదని ట్రంప్ అన్నారు. అమెరికా చివరిసారి 1992లో అణ్వాయుధాన్ని పరీక్షించింది. ఒకవేళ మళ్లీ పరీక్షలు నిర్వహించాలంటే, వందల



మిలియన్ల డాలర్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు. ట్రంప్ ఇచ్చిన ఆదేశాల్లో నిజమైన న్యూక్లియర్ పరీక్షలు ఉండవని ఎనర్జీ మంత్రి క్రిస్ రైట్ క్లారిటీ ఇచ్చారు. వాటిని నాన్ క్రిటికల్ పరీక్షలుగా పిలుస్తున్నట్లు చెప్పారు. రష్యా, చైనా దేశాలు సీక్రెట్‌గా అణు పరీక్షలు చేపడుతున్నట్లు ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. కానీ ఆ రెండు దేశాలు తమ చివరి అణు పరీక్షలను 1990 దశకంలోనే నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల నిర్వహించిన బురవెస్నిక్ క్రూయిజ్ క్షిపణి, పోసిడాన్ టార్పిడో పరీక్షల్లో అణ్వాయుధం వాడలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్ర పీస్కోవ్ తెలిపారు. ఒకవేళ ఇతర దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తే దాని ఆధారంగా తాము చేపడుతామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు.

# బంగ్లా ప్రభుత్వ సంచలన నిర్ణయం పాఠశాలల్లో ఆ టీచర్ల నియామకాలు బంద్



**బంగ్లాదేశ్ :** ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అక్కడి పాఠశాలల్లో మ్యూజిక్, పీఈటీ టీచర్ల నియామకాలను రద్దు చేస్తున్నట్లు బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మ్యూజిక్, డ్యాన్స్ టీచర్లను నియమించాలని అక్కడి విద్యా మంత్రిత్వశాఖ ఇటీవల నిర్ణయం తీసుకుంది. అయితే ఈ చర్యలను ఇస్లాం వ్యతిరేక అజెండాగా అభివర్ణించిన కొందరు ఛాందసవాదులు యూనస్ సర్కార్‌పై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా సృష్టించిన మ్యూజిక్, పీఈటీ ఉపాధ్యాయుల పోస్టులను రద్దు చేస్తున్నట్లు బంగ్లాదేశ్ విద్యాశాఖ అధికారి మసూద్ అక్తర్ ఖాన్ ప్రకటన విడుదల చేశారు. ఈ పోస్టులను రద్దు చేయడానికి గల కారణాలను మీడియా ప్రశ్నించింది. ఆయన మాత్రం సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు. బంగ్లాదేశ్ లో అక్కడి ఇస్లాం ఛాందసవాదుల చర్యలస్థానిక మీడియా వర్గాలు పలు కథనాలను వెల్లడించాయి. యూనస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బంగ్లాలో ప్రభుత్వ నిర్ణయా ల్లో ఈ ఛాందసవాదుల జోక్యం పెరిగిపోతోందని తెలిపాయి. ప్రభుత్వ నిర్వహణలోని ప్రాథమిక పాఠశాలల్లో కేవలం మతపరమైన టీచర్లనే నియమించాలని.. మ్యూజిక్, పీఈటీ టీచర్ల నియామకాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించింది. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే వీధుల్లోకి వచ్చి నిరసన చేపడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇటీవల బంగ్లాలో మహిళలకు సమాన హక్కుల కోసం చేసిన సిఫార్సులను కూడా ఇస్లామిస్ట్ గ్రూప్ హెఫాజత్–ఎ–ఇస్లాం అనే సంస్థ తీవ్రంగా ఖండించింది. దానికి వ్యతిరేకంగా పలు ప్రాంతాల్లో భారీ ర్యాలీలు నిర్వహించింది. బంగ్లాదేశ్ కూడా ఆఫ్ఘనిస్థాన్ తరహాలో మహిళల పట్ల వివక్షత చూపే దిశగా అడుగులు వేస్తుందని అక్కడి మీడియా వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.


# హిందుజా గ్రూప్ ఛైర్మన్ కన్నుమూత

**న్యూఢిల్లీ:** ప్రముఖ వ్యాపార సంస్థ హిందుజా గ్రూప్ ఛైర్మన్ గోపీచంద్ పి హిందుజా కన్నుమూ శారు. ఆయన వయస్సు 85 సంవత్సరాలు. లండన్‌లోని ఆసుపత్రిలో ఆయన తుది శ్వాస విడిచిన ప్పుడు కుటుంబ వర్గాలు తెలిపాయి. హిందుజా సోదరులలో అగ్రజుడైన గోపీచంద్ చాలాకాలంగా అస్వస్థతతో ఉన్నారు. వాణిజ్య వర్గాల్లో 'జీపీ'గా పేరుపొందిన ఆయన హిందుజా కుటుంబంలో రెండో తరానికి చెందిన వారు. 2023 మేలో తన సోదరుడు శ్రీచంద్ మరణాంతరం గ్రూప్ సంస్థలకు ఛైర్మన్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. గోపీచంద్‌కు భార్య సునీత, కుమారుడు సంజయ్, ధీరజ్‌లు ఉన్నారు. గోపీచంద్ 1959లో ముంబై జైహింద్ కాలేజీలో గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. 1959లో ఫ్యామిలీ బిజినెస్‌లో చేరారు. ఇండో–మిడిల్ ఈస్ట్ ట్రేడింగ్ ఆపరేషన్ల విషయంలో కీలకంగా వ్యవహరించారు.



# కోడ్ ఉల్లంఘన కేంద్ర మంత్రిపై కేసు

**పాట్నా:** బిహార్ ఎన్నికల ప్రచారంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి, జేడీయూ నేత లలన్ సింగ్ పై పాట్నా జిల్లా యంత్రాంగం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. వీడియా నిఘా టీమ్ నుంచి ఫుటేజ్‌ను సమీక్షించిన అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే కారణంగా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, ప్రజాప్రాతినిధ చట్టం కింద లలన్ సింగ్‌పై అధికారులు కేసు నమోదు చేశారు. మొకామా ప్రాంతంలో జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ తరఫున లలన్ సింగ్ ఇటీవల ప్రచారంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా పోలింగ్ రోజున విపక్ష నేతలను ఇళ్ల నుంచి బయటకు రానీయరాదని, ఇళ్లకు తాళాలు వేయాలని సూచించారు. నాయకులను ఓటు వేయకుండా అడ్డుకోవాలని, వాళ్లు ఒకవేళ రచ్చచేస్తే ఓటు వేయడానికి తీసుకు వెళ్లి తిరిగి ఇంటికే పరిమితం చేయాలని అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, కేంద్ర మంత్రి మాట్లాడిన వీడియోను ఆర్జేడీ ప్రతినిధి ప్రియాంక భారతి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఎన్నికల కమిషన్‌ను బలహీనపరిచేలా లలన్ సింగ్ చర్యలు ఉన్నాయని, బహిరంగంగా ఓటర్లను కేంద్ర మంత్రి బెదిరిస్తుంటే ఈసీ ఎందుకు మౌనంగా ఉందని ఆమె ప్రశ్నించారు. మొకామాలో ఇటీవల దులార్ చంద్ యాదవ్ అనే జన్‌సురాజ్ కార్యకర్త హత్యకు గురికావడంతో అనంత్ సింగ్‌ను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన బేవుర్ జైలులో



# లక్షన్నర రావాల్సింది రూ. 2 నష్ట పరిహారం

**మహారాష్ట్ర :** రేయింబవళ్లు కష్టపడి రైతులు పంటలను పండిస్తుంటారు. అయితే కొన్నిసార్లు ఇక చేతికి వచ్చిన పంట. వర్షం కారణంగా దెబ్బతింటుంది. దీంతో రైతుల వేదన వర్ణనాతీతం. వారి బాధలో కొంతైనా తీర్చేందుకు ప్రభుత్వాలు ఆర్థిక సాయం చేస్తుంటాయి. తాజాగా మహారాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు నష్టపరిహారం విడుదల చేసింది. అయితే ఓ రైతుకు కేవలం రూ. 2.30 మాత్రమే రావడంతో కన్నీరు పెట్టుకున్నాడు. అంతేకాక ఈ ఘటన రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించింది. వాస్తవానికి సదరు రైతుకు రూ.1.5 లక్షలకు పైగా పంట బీమా పరిహారం రావాల్సి ఉన్నా.. ఇంత తక్కువ మొత్తం జమ కావడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. హారాష్ట్ర లోని పాల్ఘర్ జిల్లా శిలోత్తర్ గ్రామానికి చెందిన రైతు మధుకర్ బాబూరావు పాటిల్ ఈ చేదు అనుభవం ఎదుర్కొన్నారు. ఆగ్రో అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన రసీదు ప్రకారం. పీఎం ఫసల్ బీమా యోజనకింద పాటిల్ తన 2.51 హెక్టార్ల భూమికి రూ.1,53,110 పరిహారం పొందాల్సి ఉంది. ఈ ఏడాదికిగాను రూ.1,148.32 ప్రీమియం కూడా ఆ రైతు చెల్లించాడు. ఈ క్రమంలో ఇటీవల కొన్ని రోజుల నుంచి పంట నష్టపరిహారంకు సంబంధించిన డబ్బులు రైతుల అకౌంట్లలో పడుతున్నాయి. అలానే శుక్రవారం పాటిల్‌కు డబ్బులు క్రెడిట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. అయితే ఆ సందేశం చూసిన పాటిల్ షాకయ్యాడు. ఆయనకు కేవలం రూ.2.30 మాత్రమే తన ఖాతాలో జమ అయినట్లు అందులో చూపింది..



నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
బుధవారం,
నవంబర్ 05, 2025




# పరీక్షల్లో ఇలా రాద్దాం!



పరీక్షల్లో సమాధానాలు ఒక ప్రవాహంలా వెళుతుంటాయి. అలా రాయడం వల్ల ముఖ్యమైన అంశాలు కొన్ని ఎగ్జామినర్ల దృష్టిలో పడకపోవచ్చు. అందువల్ల ముఖ్యమైన అంశాలు వారి దృష్టిలో పడటానికి కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి. అలాంటి వాటిలో ముఖ్యంగా ముఖ్యమైన అంశం కింద అండర్‌లైన్ చేయడం ఒకటి. పిల్లలందరూ ఒకేలా రాస్తారు అనే భావన కొంతమంది ఎగ్జామినర్లలో సహజంగానే ఉంటుంది. అయితే, అండర్‌లైన్ చేయడం ద్వారా ఆ భావనకు తావు లేకుండా చేయవచ్చు. అండర్‌లైన్ చేయడానికి వీలైతే కలర్ పెన్స్ వాడవచ్చు. లేదంటే మామూలుగా రాస్తున్న బ్లాక్ లేదా బ్లూ పెన్‌తోనే అండర్‌లైన్ చేయాలి. ప్రతి ఆన్సర్‌నూ కొన్ని సబ్‌హెడింగ్‌లుగా (ఉపశీర్షిక) విడదీయడం కూడా అంతే ముఖ్యం. వేర్వేరు అంశాలను ఒకే పేరాగ్రాఫ్‌లో ప్రస్తావించడం వల్ల ఒక్కోసారి అవి ఎగ్జామినర్ దృష్టిలో పడవు. అందువల్ల ప్రతి కొత్త విషయాన్నీ ఒక కొత్త సబ్‌హెడింగ్ పెట్టడం ఎక్కువ ప్రయోజనకరం. సబ్‌హెడింగ్స్ మధ్యలో కూడా ముఖ్యమైన అంశాలు వస్తే అక్కడ కూడా అండర్‌లైన్ చేయాలి. జవాబులకు సంబంధించిన బొమ్మలు వేయడంలో ఎప్పుడూ అలక్ష్యం చేయకూడదు. నిజానికి ఒక పెద్ద పేరాగ్రాఫ్ రాస్తే వచ్చే వాటికన్నా ఎక్కువ మార్కులు ఒక్క డయాగ్రమ్ తెచ్చిపెడుతుంది. వాక్యం మధ్యలో అండర్‌లైన్ చేయడం ఒక పద్ధతైతే, వాక్యం ప్రారంభంలోనే నక్షత్రం గుర్తు పెట్టడం మరో పద్ధతి. ఇది కూడా ఎక్కువ మార్కులు స్కోర్ చేయడానికి తోడ్పడుతుంది. అండర్‌లైన్ చేయడం, నక్షత్రం గుర్తు పెట్టడం వంటి అలవాటు ముందే లేనప్పుడు ఆన్సర్ షీట్‌లోనే అలా చేయాలంటే గుర్తుకు రాకపోవచ్చు. అందువల్ల ఇంటి వద్ద ఉన్నప్పుడే అప్పుడప్పుడు ప్రాక్టీస్ చేయాలి.

## టెక్నికల్ అద్భుతం... న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జి... విశేషాలు ఇవిగో!



తమిళనాడు సమీపంలో సముద్రంలో ఉన్న రామేశ్వరం ప్రాంతాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించేలా నిర్మించిన టెక్నికల్ అద్భుతంగా న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జిని అభివర్ణించవచ్చు. త్వరలోనే ఈ బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఈ అత్యాధునిక వారధిని ప్రారంభించనున్నారు. ఇది దేశంలోనే తొలి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక టెక్నాలజీని ఈ బ్రిడ్జి నిర్మాణంలో వినియోగించారు. 2019లో న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. నాలుగున్నరేళ్లలో నిర్మాణం పూర్తయింది. పాత పంబన్ బ్రిడ్జి కాలం చెల్లిపోవడంతో కొత్తది నిర్మించారు. బ్రిడ్జి సముద్రంలో ఉండడం, కొరోజన్ అధిక స్థాయిలో ఉండడం, గాలి వేగం ఎక్కువగా ఉండడం వంటి సమస్యలు తట్టుకునేలా న్యూ పంబన్ బ్రిడ్జి నిర్మాణంలో హై స్ట్రెంగ్త్ మెటీరియల్, పెయింట్స్ వినియోగించారు. పాత పంబన్ బ్రిడ్జిపై కేవలం డీజిల్ ఇంజిన్లతో కూడిన రైళ్లు మాత్రమే వెళ్లే వీలుండేది. దాంతో కాలుష్యంతో పాటు, అధిక వ్యయం అయ్యేది. కొత్త పంబన్ బ్రిడ్జిని ఎలక్ట్రిక్ ఇంజిన్లతో కూడిన రైళ్లు వెళ్లేలా తీర్చిదిద్దారు. ఈ బ్రిడ్జిని లండన్ లోని టవర్ బ్రిడ్జి నమూనాను అనుసరించి నిర్మించారు. కొన్ని స్పానిష్ డిజైన్లను కూడా పరిశీలించారు. ఈ బ్రిడ్జి ప్రధాన ప్రత్యేకత ఏంటంటే... ఇది సముద్రంపై నిర్మించిన వంతెన. కాబట్టి... సముద్రంలో షిప్ లు వచ్చినప్పుడు ఇది పైకి వెళుతుంది. దాని కింద నుంచి షిప్ లు వెళ్లిపోతాయి. గతంలో ఉన్న పాత బ్రిడ్జి స్ప్లిట్ విధానంలో ఉండేది. ఏవైనా నౌకలు వచ్చిన ప్పుడు బ్రిడ్జిని మాన్యువల్ గా ఆపరేట్ చేసేవారు. బ్రిడ్జి రెండుగా విడిపోగానే, ఆ గ్యాప్ లోంచి నౌకలు వెళ్లిపోయేవి. దాంతో 45 నిమిషాల సమయం పట్టేది. ఇప్పుడు కొత్త బ్రిడ్జి నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించారు. ఏదైనా నౌక వచ్చినప్పుడు ఈ బ్రిడ్జి కేవలం ఐదున్నర నిమిషాల్లో పైకి లేస్తుంది. దాని కింద నుంచి ఎలాంటి అంతరా యాలు లేకుండా నౌకలు ప్రయాణి స్తాయి. పాత బ్రిడ్జిపై రైళ్లు 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగం ప్రయాణించేందుకు వీలయ్యేది కాదు. కానీ కొత్త బ్రిడ్జిని అధికవేగంతో రైళ్లు ప్రయాణించేందుకు అనువుగా నిర్మించారు. పాత పంబన్ బ్రిడ్జి ఉన్నప్పుడు 18 రైళ్లు నడిచేవి. కొత్త బ్రిడ్జి నిర్మించిన నేపథ్యంలో డిమాండ్ కు అనుగుణంగా ఎక్కువ రైళ్లు నడిచే అవకాశం ఉంది.

## డబ్బులు, లక్ కలిసి రావాలంటే ఇంట్లో ఈ పెయింటింగ్స్ పెట్టుకోవాలి.. బుద్ధుడి బొమ్మని అక్కడ పెడితే మంచిదట

Vastu Paintings : ఇంటికి మంచి లుక్?ని ఇచ్చేందుకు, ఆర్ట్స్ అంటే ఇష్టమున్నావారు ఇంట్లో పెయింటింగ్స్ పెట్టుకుంటారు. మరి కొందరు వాస్తును ఫాలో అవుతూ కొన్ని వస్తువులను ఇంట్లో డెకరేట్ చేస్తారు. అయితే మంచి లుక్?ని ఇవ్వడంతో పాటు. వాస్తు పరంగా కూడా మేలు చేసే కొన్ని పెయింటింగ్స్ ఇక్కడున్నాయి. వాటిని ఇంట్లో ఏ వైపు పెడితే ఏయే రంగాల్లో అభివృద్ధి ఉంటుందో.. ఎలాంటి పెయింట్స్ వల్ల పాజిటివిటీ పెరుగుతుందో ఇప్పుడు చూసేద్దాం. వాస్తు శాస్త్రం, జ్యోతిష్యం, ఆధ్యాత్మికతతో కూడిన పురాతన భారతీయ తత్వశాస్త్రం ప్రకారం కొన్ని పెయింటింగ్?లు జీవితాలను ప్రభావితం చేస్తాయి అంటారు. దానికి అనుగుణంగానే చాలామంది ఇళ్లల్లో ఏడు గుర్రాలు, వాటర్ ఫాల్స్, నెమలి, తామర పువ్వు వంటి పెయింటింగ్స్ వేయించుకుంటారు. ఇంతకీ ఈ పెయింటింగ్స్ పెట్టుకుంటే కలిగే లాభాలు ఏంటో.. ఏ వైపు పెడితో లక్ కలిసి వస్తుందో తెలుసుకుందాం.

**ఏడుగుర్రాలు :** ఇంట్లో ఏడు గుర్రాలు పరుగెడుతున్న పెయింటింగ్ పెట్టుకుంటే చాలా మంచిదట. ఇది కెరీర్?లో ముందుకు వెళ్లడాన్ని, సక్సెస్?ని సూచిస్తుందట. దీనిని ఇంట్లో దక్షిణాన ప్లేస్ చేస్తే మంచిది. ఏనుగులు కూడా బలం, స్థిరత్వాన్ని సూచిస్తాయి.

**తామర పువ్వు :** తామర పువ్వు స్వచ్ఛత, శ్రేయస్సును సూచిస్తుంది. దీనిని ఇంట్లో ఈశాన్యంలో పెడితే మంచి ఫలితాలు ఉంటాయట. కేవలం తామర మాత్రమే కాదు.. గులాబీలు, ఇతర పువ్వులు కూడా శ్రేయస్సును అందించి ఎమోషనల్?గా బ్యాలెన్స్?గా ఉండేలా చేస్తాయి.

**పర్వతాలు :** పర్వతాలు కలిగిన ఫోటోను ఇంట్లో నైరుతి దిశగా పెడితే మంచిది. ఇది స్థిరత్వాన్ని, మద్ధతును సూచిస్తుంది. ఇవి ప్రశాంతతను కూడా ఇస్తాయి.


**వాటర్ ఫాల్స్ :** డబ్బులు, ఆర్థిక శ్రేయస్సు కోసం వాటర్?ఫాల్స్ పెయింటింగ్?ను ఇంట్లో పెట్టుకోవచ్చు. ఈశాన్యంలో ఈ పెయింటింగ్ పెడితే అభివృద్ధి బాగుంటుంది. సానుకూలతను అందించి స్ట్రెస్?ని తగ్గిస్తాయి.

**నెమలి :** డబ్బుతో పాటు లక్ కలిసి రావాలంటే ఇంట్లో దక్షిణ దిశగా నెమలి పెయింటింగ్స్ పెడితే మంచిదట. చిలుకలు కూడా అదృష్టం, శ్రేయస్సును అందిస్తాయి.

**బుద్ధుడు :** బుద్ధుడు బొమ్మలు, పెయింటింగ్స్‌ని చాలామంది ఇంట్లో పెట్టుకుంటారు. చాలా మంది గిఫ్ట్ గా కూడా ఇస్తూ ఉంటారు. ఇంట్లో ప్రశాంతత కావాలి, ఒత్తిడి లేకుండా ఉండాలనుకునేవారు బుద్ధుడు పెయింటింగ్?ని ఇంట్లో పెట్టుకోవచ్చు. ఈశాన్యంలో పెడితే మంచి ఫలితాలుంటాయి.

ఈ రంగులు బెస్ట్ పెయింటింగ్స్ లో కొన్ని రంగులు కచ్చితంగా ఉండేలా చూసుకోవాలి. సూర్యునితో అనుసంధానమైన పసుపును మంగళకరమైన రంగుగా చెప్తారు. ఇది సానుకూలతను ఇస్తుంది. ఆకుపచ్చ రంగు పెరుగుదలను సూచిస్తుంది. అంతేకాకుండా సామరస్యం, సమతుల్యను, శ్రేయస్సును ప్రోత్సాహిస్తాయి. ఆరెంజ్‌ను శక్తివంతమైన రంగుగా చెప్తారు. ఇవి సృజనాత్మకత, ఆనందాన్ని ప్రేరేపిస్తాయట. ఈ తరహా పెయింటింగ్స్ ని ఎక్కువగా ఇంట్లో పెట్టుకుంటారు. కాబట్టి మీరు ఇంట్లో పెట్టుకోవాలన్నా.. ఎవరికైనా మంచిని కోరుతూ గిఫ్ట్ చేయాలన్నా ఈ పెయింటింగ్స్?ని గిఫ్ట్ చేయవచ్చు. ఇంట్లో ఇవే పెట్టుకోవాలని రూల్ ఏమి లేదు. కానీ పెట్టుకుంటే పాజిటివ్ ఫలితాలు వస్తాయని చెప్తుంది వాస్తు శాస్త్రం.

## ఆత్మహత్య చేసుకునే మానవేతర ప్రాణుల వివరాలు, కారణాలు ఇవిగో!



ఆత్మహత్య ఏమాత్రం సరైన ఆలోచన కాదు.. ఏమాత్రం సహేతుకం కాదు. అది ధర్మ ప్రకారమే కాదు, చట్ట ప్రకారమూ నేరమే! ఇలాంటి ఆలోచనలు ఎవరికైనా వస్తుంటే వారికి కౌన్సిలింగ్ సెంట్రస్ ఉంటాయి. క్షణికావేశంలోనో భరించలేని బాధలోనో.. నిరాశ నిస్పృహలోనో చాలా మంది ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. అయితే.. అలాంటి ఆలోచన చేసేది కేవలం మనిషే కాదు.. ఆ జాబితాలో చాలా రకాల ప్రాణులే ఉన్నాయని అంటున్నాయి పలు అధ్యయనాలు! ఈ విషయంలో నేలపై నడిచేవి, నీటిలో బ్రతికేవి చాలా ప్రాణులే ఉన్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆత్మహత్యలకు పాల్పడే మానవేతర ప్రాణుల వివరాలు అందుకు గల కారణాలను ఓసారి చూద్దాం...!అవును... ఆత్మహత్య చేసుకోవాలని ఎవరైనా అంటే... 'అంత కష్టం ఏమి వచ్చిందనేది' వారికి ఎదురయ్యే ప్రశ్న. 'నా కష్టాలు నీకేం తెలుసు' అనేది అటు నుంచి వచ్చే సమాధానం. అయితే ఈ విషయంలో మనిషే కాదు.. మనిషి అత్యంత సన్నిహితమైన జంతువుగా పేరున్న కుక్కలు కూడా ఈ జాబితాలో ప్రధానమైనవని అంటున్నారు పరిశీలకులు! ఒత్తిడికి, తీవ్ర నిరాశకూ గురైనప్పుడు కుక్కలు కూడా ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన చేస్తా యంట. ఈ సమయంలో వాటిని అవే గాయ పరుచుకోవడం గోడలు ఎక్కి దూకడం పూర్తి నైరాశ్యంలో ఉన్నట్లుగా ఒకే చోట పడుకుని దీర్ఘంగా ఆలోచిస్తుండటం వంటికి కుక్కలు ఆత్మహత్య చేసుకోవడానికి గల ముందస్తు లక్షణాలు అని అంటున్నారు. ఇక పందులు కూడా ఒత్తిడికి గురైనప్పుడు ఆత్మహత్య చేసుకుంటాయని పలు అధ్యయనాల్లో వెల్లడైన పరిస్థితి! ఈ క్రమంలో అవి బలమైన గోడలను, రాళ్లను తలతో బలంగా ఢీకొట్టుకుని ఆత్మహత్య ప్రయత్నం చేస్తాయంట. ఇదే క్రమంలో ఒత్తిడి, అనారోగ్యం, ఒంటరితనం వంటి సమస్యలు ఎదురైనప్పుడు ఎలుకలు, పిల్లులు కూడా ఆత్మహత్య చేసుకుని చనిపోతాయంట. ఇలా భూమిపై ఉండే మనుషులు, ఇతర ప్రాణులతో పాటు నీటిలో జీవించే తిమింగలాలు, డాల్ఫిన్లు, చేపలు కూడా ఆత్మహత్య చేసుకుంటాయని అంటున్నారు. ఇందులో భాగంగా.. తీవ్ర ఒత్తిడి కారణంగా ఉద్దేశ్యపూర్వకంగా ఒడ్డుకు కొట్టుకురావడం.. లేదా, బలవంతంగా ఊపిరి బిగ బట్టుకుని ఉండిపోవడం వంటి చర్యలతో ఈ సముద్ర జీవులు ఆత్మహత్య చేసుకుంటాయని చెబుతున్నారు.

# దైవానికి ఇలా నమస్కరించాలి


అనునిత్యం ఆలయానికి వెళ్లి దైవ దర్శనం చేసుకునేవాళ్లు కొందరైతే, పర్వదినాల్లో విశేషమైన రోజుల్లో మాత్రమే ఆలయానికి వెళ్లి స్వామి వారికి పూజాభిషేకాలు జరిపించేవాళ్లు కొందరు. ఆలయానికి వెళ్లిన ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలనే ఎక్కువగా కోరుకుంటూ వుంటారు. అయితే ఈ సమయంలో భక్తులు స్వామివారికి ఎదురుగా నుంచుని ఆయన దర్శనం చేసుకుంటూ వుంటారు. అలా కాకుం డా భక్తులు ఒక వైపున పక్కకి నిలబడాలని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. గర్భాలయం లోని మూలమూర్తికి కుడి వైపున అర్చక స్వామి ఉండి పూజాభిషేకాలు నిర్వహించి హారతి ఇస్తాడు. అదంతా స్పష్టంగా కనిపిం చాలంటే, భక్తులు గర్భాలయం వెలుపల స్వామివారికి ఎడమపక్కన నిలబడవలసి ఉంటుంది. ఇక పెద్దలకి ఎదురుగా నిలబడి ఎలాగైతే నమస్కరించమో, అలాగే భగవంతు డికి కూడా ఎదురుగా నిలబడి నస్కరించ కూడదు. ఒక పక్కకి నిలబడే నమస్కరించవలసి ఉంటుంది. ప్రధాన దైవానికి ఎదురుగా హనుమంతుడు గరుత్మంతుడు నంది వంటి ప్రతిమలు ఉంటాయి. వాటికి స్వామికి మధ్యలో నుంచోరాదనేది మరో కారణంగా పెద్దలు చెబుతుంటారు.

## ఖాళీ కడుపుతో మజ్జిగ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు మీకు తెలుసా..



ప్రస్తుతం మండే వేడి నుంచి తప్పించుకోవడానికి ప్రజలు వివిధ రకాల శీతల పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ, వాటన్నింటిలో మజ్జిగ అత్యంత ప్రయోజనకరమైనది. మజ్జిగ తాగడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇది కడుపు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. రోజు ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగితే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.వేసవి వేడి నుండి ఉపశమనం పొందడానికి ప్రజలు ఐస్ క్రీం, శీతల పానీయాలు తీసుకుంటారు. కానీ, కొన్ని శారీరక రుగ్మతల తో బాధపడేవారు వీటికి దూరంగా ఉండటం మంచిది. కడుపు సమస్యలు ఉన్నవారు అల్పాహారంగా మజ్జిగ తాగవ చ్చు. ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగడం వల్ల మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్ వంటి కడుపు సమస్యలు తొలగిపోతాయి. మజ్జిగలో పోషకా లు పుష్కలంగా ఉంటాయి, మజ్జిగ తాగడం వల్ల ఎముకలు బలపడతాయి. ఇందులో కాల్షియం, విటమిన్ బి12, జింక్, రిబోఫ్లేవిన్, ప్రోటీన్లు పుష్కలంగా ఉన్నాయి. ఆయుర్వేదం ప్రకారం, మజ్జిగను పగటిపూట ఎల్లప్పుడూ తీసుకోవాలి. దీనితో పాటు కడుపు సంబంధిత వ్యాధులు ఉన్నవారు కూడా దీనిని తీసుకోవచ్చు.

## విశ్వంలో మరో సూర్యుడు ఉన్నాడా, ఉంటే ఏమయ్యాడు?



గెలాక్సీలో చాలా నక్షత్రాలు జంటలుగా ఉన్నాయి. కానీ, మన సూర్యుడు మాత్రం అందుకు మినహాయింపు. ఎందుకంటే, సూర్యుడు ఒక్కడే. అయితే, ప్రస్తుతం శాస్త్రవేత్తలు ఒక ఆసక్తికరమైన సంకేతాన్ని కనుగొన్నారు. సూర్యుడికి తోడు ఉండి ఉండొచ్చనేందుకు ఆధారాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే..మరి ఈ కవల నక్షత్రం ఎక్కడికి వెళ్లింది? అంతరిక్షంలో ఒంటరిగా ప్రయాణిస్తుండే నక్షత్రం సూర్యుడు. పాలపుంతలోని వర్తులాకారపు కక్ష్యలో ఒంటరిగా తిరుగుతూ 23 కోట్ల సంవత్సరాలకు ఒకసారి గెలాక్సీ చుట్టూ ప్రయాణం చేస్తుంటాడు. సూర్యునికి అత్యంత సమీపంలో ఉన్న నక్షత్రం ప్రాక్సిమా సెంటారై. ఇది భూమికి 4.2 కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. ఇప్పటి వరకు నిర్మించిన వాటిలో అత్యంత వేగంగా ప్రయాణించే అంతరిక్ష నౌకలో ప్రయాణించినా ప్రాక్సిమా సెంటూరికి చేరుకోవడానికి 7వేల ఏళ్లకు పైగా పడుతుంది. మన గెలాక్సీలో, సౌర కుటుంబం మధ్యలో ఒక నక్షత్రం చాలా అసాధారణంగా కనిపిస్తుంది. గెలాక్సీ చుట్టూ జంటలుగా పరిభ్రమించే బైనరీ నక్షత్రాలు మాత్రం సాధారణంగా కనిపిస్తుంటాయి. అయితే, పాలపుంత మధ్యలో సూపర్ మాసివ్ బ్లాక్ హోల్‌కు సమీపంలో తిరుగుతున్న ఒక జంటను ఇటీవల ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు. ఆ జంటను గుర్తించిన ప్రాంతంలో బ్లాక్ హోల్‌కు చెందిన తీవ్రమైన గురుత్వాకర్షణ వల్ల ఒకప్పుడు నక్షత్రాలు ఒకదానికొకటి విడిపోయి లేదా కలుసుకుని ఉండొచ్చని ఖగోళ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. బైనరీ నక్షత్ర వ్యవస్థలో కొత్త విషయాలను కనుగొనడం సాధారణం. ఒకప్పుడు అన్ని నక్షత్రాలు బైనరీ రిలేషన్‌షిప్‌లో ఉండొచ్చని, అవన్నీ జంటలుగానే పుట్టి ఉండొచ్చని కొందరు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంటే ప్రతి నక్షత్రానికి మరో తోబుట్టువు ఉంటుంది. ఇదే ఇప్పుడు ఆసక్తికరమైన ప్రశ్నకు తెరతీసింది. ఒకప్పుడు బైనరీ నక్షత్రమైన సూర్యుడికి కూడా చాలా కాలం కిందట ఒక తోడు ఉందా? సూర్యుడు తన సహచరుడిని ఎప్పుడు కోల్పోయి ఉండొచ్చు అనే ప్రశ్నలు వస్తున్నాయి. కచ్చితంగా అవకాశం ఉండొచ్చని అమెరికాలోని జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పనిచేసే ఖగోళ శాస్త్రవేత్త గాంగ్జీ లీ అన్నారు. ఇది చాలా ఆసక్తికరమైన అంశమని చెప్పారు. అయితే, అదృష్టత్తువశాత్తూ సూర్యుడికి తోడు లేకపోవడం మనకు నిజంగా మంచి విషయం. ఒకవేళ ఉండి ఉంటుంటే.. ఆ రెండో సూర్యుడి గురుత్వాకర్షణ వల్ల భూమితో పాటు ఇతర గ్రహాల కక్ష్యల్లో తరచు మార్పు వస్తూ ఉండేది. అంతే కాకుండా భూమి మీద ఉష్ణోగ్రతలతో పాటు చలి పెరగడం, పగటి కాలం ఎక్కువగా ఉండటం లాంటి అనేక సమస్యలు ఏర్పడేవి. భూమికి సమీపంలో ఉన్న బైనరీ నక్షత్రాలు అల్ఫా సెంటూరి ఎ,బి. ఈ రెంటి మధ్య దూరం భూమి సూర్యుని మధ్య ఉన్న దూరంతో పోలిస్తే 24 రెట్లు ఎక్కువ. ఇవి అక్కడ తమ కక్ష్యలో పరిభ్రమిస్తున్నాయి. ప్రస్తుతం సౌర వ్యవస్థలో సూర్యునికి కూడా ఒక సహచరుడు ఉండొచ్చనే సంకేతాలు కనిపిస్తున్నాయి. అయితే, 1984 లోనే నెమెసిస్ అనే ఒక ఊహాజనిత నక్షత్రం ఉండి ఉండొచ్చని తొలిసారి ప్రతి పాదన వచ్చింది. అయితే అనేక సర్వేలు, అధ్యయనాల తర్వాత అలాంటిదేమీ లేదని తేలింది.

# సోమవారం ఉపవాసం ఉంటే కలిగే ఫలితాలు ఇవే..!



ఉపవాసానికి అన్ని మతాలలో చాలా ప్రాముఖ్యత ఉంది. ఉపవాసం ఉండటం వల్ల దైవ భక్తి మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉంటాయి. దేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి దేవుడికి ప్రత్యేకమైన రోజులలో ఉపవాసం ఉండటం చాలా మంది చేస్తారు. అయితే లయ కారుడు అయిన శివుడికి సోమవారం చాలా ప్రత్యేకం. శివుడి ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు అని అంటారు. దీనికి తగినట్టే ఆ శివయ్య అనుగ్రహం ఉంటేనే ఏ పనులు అయినా జరుగుతాయి. శివుడికి ఎంతో ముఖ్యమైన రోజు అయిన సోమవారం నాడు ఉపవాసం ఉంటే ఎలాంటి ఫలితాలు ఉంటాయో. శివుడిని సోమవారం రోజు ఎలా ఆరాధించాలో తెలుసుకుంటే హిందూ మతంలో సోమవారం శివుని ఆరాధనకు చాలా పవిత్రమైన దినం. ఈ రోజున శివ భక్తులు ఉపవాసం ఉండి శివలింగానికి జలాభిషేకం చేస్తారు, మంత్రాలు జపిస్తారు, రోజంతా శివుడి ప్రార్థనలో, శివుడి స్మరణలో గడుపుతారు. మత గ్రంథాల ప్రకారం సోమవారం ఉపవాసం ఉండటం వల్ల శివుని అనుగ్రహం, ఆశీస్సులు లభిస్తాయి. జీవితంలో ఆనందం, శ్రేయస్సు, శాంతి, కోరికలు నెరవేరుతాయి.

**ఉపవాసం :** సోమవారం ఉపవాసం మతపరమైన దృక్కోణం నుండి మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక, మానసిక శాంతికి కూడా చాలా ముఖ్యమైనది. శివుడిని త్రిలోకేశ్వరుడు అని పిలుస్తారు. అంటే మూడు లోకాలకు ప్రభువు. ఆయనను ఆరాధించడం ద్వారా భక్తుడు జీవితంలోని ప్రతి రంగంలోనూ విజయం సాధిస్తాడు. ఈ ఉపవాసం స్వీయ నియంత్రణ, సహనం, భక్తికి చిహ్నం. ఇది వ్యక్తికి క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపడానికి ప్రేరేపిస్తుంది. శివుడిని ప్రసన్నం చేసుకోవడానికి పార్వతిదేవి తీవ్రమైన తపస్సు చేసింది. సోమవారం ప్రత్యేక ఉపవాసం పాటించిందని శాస్త్రాలలో వివరించబడింది. ఆమె తపస్సుకు సంతోషించిన శివుడు ఆమెను తన జీవిత భాగస్వామిగా స్వీకరించాడు. ఈ కారణంగా ఈ ఉపవాసం వివాహం అయిన మహిళలకు చాలా శుభప్రదమట.

**పూజా విధానం :**

సోమవారం నాడు శివుడిని ప్రత్యేక పద్ధతిలో పూజించాలి. ఉదయం సూర్యోదయానికి ముందే లేచి స్నానం చేసి శుభ్రమైన బట్టలు ధరించాలి. ఉపవాసం ఉంటానని సంకల్పం చేసుకోవాలి. ఆ తర్వాత, ఇంట్లో లేదా ఏదైనా శివాలయంలో పూజా స్థలంలో శివుని విగ్రహాన్ని లేదా శివలింగాన్ని దర్శించుకుని పూజించాలి. ముందుగా శివలింగానికి నీరు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, గంగా జలం కలిపి అభిషేకం చేయాలి. ఇదే పంచామృత అభిషేకం. ఇది శివుడిని సంతోషపరుస్తుంది. దీని తరువాత మళ్ళీ స్వచ్ఛమైన నీటితో అభిషేకం చెయ్యాలి. ఆ తరువాత బెల్వ పత్రం, ధాతుర, తుమ్మి పువ్వులు పువ్వులు, అక్షతలు, భస్మం ను సమర్పించాలి. శివుడికి తెల్లని వస్త్రాలు సమర్పించాలి. పండ్లు, తీపి పదార్థాలు నైవేద్యం పెట్టాలి. ధూపం, దీపాలు వెలిగించి, శివునికి హారతి ఇచ్చి 'ఓం నమః శివాయ' మంత్రాన్ని.. మహామృత్యుంజయ మంత్రాన్ని జపించాలి. సోమవారం నాడు శివకథ వినడం, శివ కథ పారాయణ చేయడం చాలా శుభప్రదమని, ఫలవంతమైనదని శివ పురాణంలో చెప్పబడింది. శివచాలీసా, రుద్రాష్టకం కూడా పఠించవచ్చు. ఉపవాసం ఉండలేని వారు పండ్లు, పాలు తీసుకోవచ్చు. సాయంత్రం మళ్లీ శివుడి పూజ అయిన తరువాత రాత్రికి సాత్విక ఆహారం తీసుకోవాలి. ఇలా చేస్తే మనసుకు శాంతి, పాజిటివ్ ఎనర్జీ పెరుగుతాయి. అనుకున్న పనులు నెరవేరతాయి. శివుడి అనుగ్రహం లభిస్తుంది.

# చివరి పరీక్షను ఇలా గెలుద్దాం!

**వరాహ ద్వాదశి**

జీవితంలోని ఆఖరి క్షణంలో చేసే ఆలోచన చివరి పరీక్షలాంటిది. ఈ చివరి పరీక్షకు జీవితాంతం సిద్ధం కావాలి. జీవితమంతా ఆ భగవతుణ్ణి స్మరించే సాధన చేయగలిగితే మన ఆఖరి క్షణాల్లో రాసే ఆ చిట్ట చివరి పరీక్షలో తప్పకుండా ఉత్తీర్ణులం అవుతాం.మనమందరం మన రోజువారీ జీవితాలలో తీరిక లేకుండా గడిపేస్తున్నాం. మనుగడ కోసం చేసే ఈ పోరాటంలో మనం ఎన్నో కష్ట సుఖాలను ఎదుర్కొంటూ ఉంటాం. మన రోజువారీ విధులను నిర్వర్తిస్తూనే భగవంతుడికి చేరువయ్యే మార్గాన్ని 'భగవద్గీత' బోధించింది. అదే విధంగా మనకు ఎన్నో పండుగలు, విశేషమైన ఉత్సవాలు ఉన్నాయి. వాటిని జరుపుకోవడం ద్వారా భగవన్నామస్మరణను మరింత ఎక్కువగా చేసుకోవచ్చు. భగవం తుణ్ణి, ఆయన దివ్య లీలల్లోని అంతరార్థాన్నీ పరిపూర్ణంగా అర్థం చేసుకున్న వారు మోక్షాన్ని పొందుతారని, భగవత్ సన్నిధానాన్ని చేరుకుంటారనీ పెద్దలు చెప్పారు. అటువంటి ఒక అవకాశమే శ్రీ వరాహ ద్వాదశి. ఇది శ్రీ వరాహస్వామిగామహా విష్ణువు అవత రించిన రోజు.

**వరాహస్వామి వాగ్దానం**

శ్రీ వరాహావతార లీలను ప్రపంచవ్యాప్త



హరేకృష్ణ ఉద్యమ సంస్థా పకాచార్యుడైన శ్రీల ప్రభుపాదులు వివరిస్తూ"సృష్టి ఆరంభం నుంచి దేవతలు, దైత్యులు అనే ఇరు వర్గాల వారు విశ్వంలోని లోకాలన్నిటినీ శాసించేవారు. భగవంతుడు ఏర్పరచిన ఈ సృష్టిలో నిర్దిష్ట నియమానుసారం... గ్రహాలన్నీ అంతరిక్షంలో తేలియాడుతూ ఉండేవి. వాటిలో కొన్ని జలాలతో నిండి ఉండగా, మిగిలిన సగం అసంఖ్యాకమైన గ్రహాలతో కూడిన లోకాలతో నిండి ఉండేది. ఈ గ్రహాలు కక్ష్యలో తిరిగే క్రమానికి అసురుడైన హిరణ్యాక్షుడు విఘాతం కలిగించాడు. దీనితో భూలోకం తన భార రహిత స్థితిని కోల్పోయి జలాలలోకి జారి పోయింది. ఆ సమయంలో... ఈ జగత్తుకు స్థితికారకుడైన మహా విష్ణువు... భీకరమైన సూకర రూపాన్ని ధరించి, తన దంతాలతో భూమండలాన్ని జలాల నుంచి పైకి ఎత్తి పట్టాడు. ఆ సందర్భంలో వరాహస్వామిని హిరణ్యాక్షుడు అడ్డగించబోగా... స్వామి తన దంతాలతో అతణ్ణి గుచ్చి సంహరించాడు. భగవంతుడి అవతారాలకు ఉన్న విశిష్టత ఇదే. అసాధారణమైన పరిస్థితుల్లోనే ఆయన అవతరిస్తాడు. మనుష్యుడి ఆలోచనకైనా అందని పరమాద్భుతమైన రీతిలో తన లీలలను ప్రదర్శిస్తాడు. అటువంటి భగవంతుణ్ణి సదా స్మరించుకోవడమే ముక్తికి మార్గం అని పురాణాలు చెబుతున్నాయి. మరి మేము ప్రతిరోజూ భగవన్నామ స్మరణ చేస్తున్నాం. కానీ జీవితంలోని ఆఖరి క్షణంలో దేవుణ్ణి స్మరించుకోలేని ప్రమాదకర పరిస్థితిలో ఉంటే ఎలా? అని కొందరు భక్తులకు సందేహం కలుగవచ్చు. "ఒకవేళ నా భక్తుడు మరణ సమయంలో దేహానికి కలిగే అవాంతరాల కారణంగా నన్ను స్మరించలేకపోతే... నేనే నా భక్తుణ్ణి స్మరించి, నా దివ్య ధామానికి తీసుకువెళ్తాను" అని 'వరాహ పురాణం'లో శ్రీవరాహస్వామి చేసిన వాగ్దానం... ఆ సందేహానికి సమాధానం ఇస్తుంది. వరాహ ద్వాదశి రోజున... వరాహమూర్తిని స్మరించాలి. హరేకృష్ణ మంత్రాన్ని జపించాలి. అన్నదానం, గోసేవలను నిర్వహించడం వల్ల స్వామి అనుగ్రహం కలుగుతుంది.

## శనిదేవుడు మోసుకొస్తున్న లక్ష్మీ యోగం..ఈ రాశుల వారి జతకాలు మారిపోయినట్టే..!

భారతీయ జ్యోతిషశాస్త్రంలో శనిని ఒక ముఖ్యమైన గ్రహంగా పరిగణిస్తారు. దీనిని కర్మ కారకుడిగా, న్యాయానికి అధిపతిగా భావిస్తారు. శని వ్యక్తి యొక్క కర్మలను బట్టి ఫలితాలను ఇస్తాడు అని నమ్ముతారు.శని అనుగ్రహం ఉంటే, వ్యక్తికి కష్టపడే తత్వం, నిబద్ధత, మరియు ఓర్పు వంటి లక్షణాలు లభిస్తాయి. వారు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారు మరియు సమాజంలో గౌరవం పొందుతారు.శని దోషం ఉంటే, వ్యక్తి అనేక సమస్య



లను ఎదుర్కోవలసి వస్తుంది. ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, మరియు ఉద్యోగంలో ఒత్తిడి వంటివి కలుగుతాయి. శనిదేవుని అనుగ్రహం ప్రధానం గా కొన్ని రాశుల వారి మీద చూపించనుంది.ఆ రాశులను ఓసారి పరిశీలిస్తే శని దేవుడికి అత్యంత ఇష్టమైన రాశులలో కుంభ రాశి కూడా ఒకటి. కుంభ రాశి వారికి శనిదేవుని అనుగ్రహం పుష్కలంగా ఉంటుంది. ఈ రాశి వారు ఎప్పుడు ఉల్లాసంగా ఉంటారు. ఈ రాశి వారు సాధారణంగా యాక్టివ్‌గా ఉంటారు. సమాజంలోమంచి పేరు గౌరవం పొందుతారు. పని ప్రదేశంలో ప్రశంసలు అందుతారు.

# స్థిరమైన బుద్ధి

మన జీవిత ప్రయాణం లో మనం ఎన్నో విషయాల ను వింటూ ఉంటాం. వాటిలో ఒకే అంశం గురించి విరుద్ధమైన అభిప్రాయాలు ఉంటాయి. ఇది మనకు కలవరపాటు కలిగిస్తాయి. వార్తలు కావచ్చు, ఇతరుల అనుభవాలు కావచ్చు, నమ్మకాలు కావచ్చు. వాటి మీద వివిధ అభిప్రాయాలు, వాదనలు విన్నప్పుడు కూడా మన బుద్ధి స్థిరంగా ఉన్నప్పుడే అత్యున్నతమైన యోగ స్థితిని పొందుతామని 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు బోధించాడు. దీనిలోని అంతరార్థాన్ని అవగాహన చేసుకోవడానికి చెట్టు సరైన ఉదాహరణ. చెట్టు పైభాగం మనకు కనిపిస్తుంది. దాని కింది భాగం వేర్ల మూల వ్యవస్థతో కూడి ఉంటుంది. అది బయటకు కనిపించదు. పైభాగం తీవ్రమైన గాలులకు ఊగుతూ ఉంటుంది. కానీ దానివల్ల వేర్ల వ్యవస్థ ప్రభావితం కాదు. ఎగువ భాగం బాహ్య శక్తుల



ప్రభావంతో ఊగిపోతూ ఉంటే... దిగువ భాగం నిశ్చలంగా, సమాధి స్థితిలో ఉన్నట్టు ఉంటుంది. అది స్థిరంగా ఉడడంతోపాటు మొత్తం చెట్టుకు పోషకాహారాన్ని అందించే బాధ్యతను నిర్వహిస్తుంది. బాహ్యాభాగం ఊగిసలాడుతూ... అంతర్గతంగా నిశ్చలంగా ఉండడమే చెట్టుకు యోగ స్థితి. అజ్ఞాన స్థితిలో ఉన్నప్పుడు మన బుద్ధి చంచలంగా ఉంటుంది. అది బయటి విషయాల ప్రభావానికి గురైదానంతట అదే ఊగిసలాడుతూ ఉంటుంది. తాత్కాలికమైన స్పందనలు, ఉద్వేగాలు, కోపాల రూపంలో ఈ ఊగిసలాట మన నుంచి బయటకు వస్తుంది. మన జీవితాలను సమస్యాత్మకం చేస్తుంది. మన వ్యక్తిగత జీవితాలనే కాదు, మన కుటుంబ సభ్యుల జీవితాలను, మనం పని చేసే చోట తోటి వారి జీవితాలను కూడా ఇది సమస్యాత్మకంగా మారుస్తుంది. కొందరు ఈ ఊగిసలాటను అణచివెయ్యడం కోసం ముఖానికి ఒక ముసుగు తొడుక్కుంటారు. అందరిముందూ ధైర్యంగా, ఆహ్లాదంగా ఉన్నట్టు ప్రవర్తిస్తారు. కానీ ఇది ఎక్కువకాలం సాగదు. ఈ బాహ్యమైన ఊగిసలాటలు అనిత్యమైనవని తెలుసుకొని... నిశ్చలంగా ఉన్న అంతరాత్మను చేరుకోవడమే దీనికి పరిష్కారమని శ్రీకృష్ణుడు స్పష్టం చేశాడు.


# శాంతిపథంలో తొలి మెట్టు

మనం చదువుకోవాలంటే బడికి వెళ్ళాలి. ఆడుకోవాలంటే ఆట వస్తువులు బజార్లో దొరుకుతాయి. ఇలా మనకు కావలసింది ఏదైనా మన దగ్గర లేదనే విషయాన్ని ప్రపంచం మనకు నేర్పుతుంది. శాంతి విషయంలోనూ ఇలాగే ఆలోచిస్తాం. కానీ అది ఎక్కడో బయట ఉండదు. మన లోపలే ఉంటుంది. ఇది మనం తెలుసుకోవలసిన అతి ముఖ్యమైన విషయం. శాంతి పథంలో ఇదే తొలిమెట్టు.

**శాంతి మీలోనే ఉంది :** మీరు తొలి అడుగు వెయ్యవలసింది ముందుకు కాదనీ, వెనక్కి అనీ నేను చెప్పినప్పుడు చాలామంది 'ఎప్పుడూ ముందుకే అడుగు వెయ్యాలి కదా!' అని ఆలోచిస్తూ ఉంటారు. కానీ మనం ముందుకు కాదు, లోపలివైపు అడుగు వెయ్యాలి. ఎందుకంటే మీకు అవసరమైన శాంతి మీలోనే నిక్షిప్తం అయి ఉంది. ఇప్పుడు కూడా ఉంది. మీరు కోపంతో రగిలిపోతున్న సమయంలో కూడా ఉంటుంది. అలాగే మీరు దుఃఖంలో విలవిలలాడిపోతున్న సమయంలో, సుఖసంతోషాలతో తులతూగుతున్న సమయంలో కూడా ఉంటుంది. ప్రపంచంలో ఎవరు ఎక్కడ ఉన్నా, కటిక పేదవారైనా, గొప్ప ఐశ్వర్య వంతులైనా ప్రతి ఒక్కరూ దాన్ని స్వయంగా అనుభూతి పొందవచ్చు.

**అది అసాధ్యం కాదు**

ఎవరికో దాహంగా ఉందని తెలిసి... నేను నాలుగు గ్లాసుల నీరు ఇచ్చి వచ్చాను. "అతని దాహం తీరిపోయి ఉంటు ందా?" అని




ఎవరైనా అడిగిత "నేను నాలుగు గ్లాసుల నీరు ఇచ్చి వచ్చాను, తప్పకుండా తీరిపోయి ఉంటుంది" అని చెబుతాను. కానీ ఆ వ్యక్తి నీరు తాగకుండా ఉంటే దాహం ఎలా తీరుతుంది? శాంతి విషయంలో కూడా ఇలాగే జరుగుతుంది. యుద్ధాలు జరగకపోతే శాంతి ఏర్పడుతుందని భావిస్తారు. కానీ శాంతిగా ఉన్నప్పుడు యుద్ధం ఎలా మొదలైంది? కాబట్టి ఏవైతే జరుగుతున్నాయో వాటన్నిటికీ కారణం శాంతి లోపించడం. 'ఇంతమందిని శాంతి పథంలో నడిపించడం అసాధ్యం' అని మీకు అనిపించవచ్చు.

కానీ ఈ ప్రపంచంలో యాభై శాతం మంది శాంతిపథంలో అడుగు పెట్టినా మిగిలిన వారిపై ఆ ప్రభావం తప్పకుండా ఉంటుంది. మీరు గడిపే ఏ క్షణమైన మళ్ళీ తిరిగిరాదని గుర్తించి, ప్రతి రోజునూ కాపాడు కోవాలి. వృధాగా గడిచి పోకుండా చూసుకోవాలి.

# భీష్మ ఏకాదశి.. ఆ రోజు ఏం చేస్తే మంచిదంటే..?

ఏడాదికి 12 మాసాలు వాటిలో అత్యంత పవిత్రమైన మాసాల్లో ఒకటి మాఘమాసం. ప్రత్యక్ష నారాయణుడు సూర్య భగవానుడికి ప్రీతికరమైన మాసం ఇది. ఈ మాసంలో చేసే నదీ, సముద్ర స్నానం కానీ పూజలకు కానీ ఎంతో ప్రత్యేకత ఉంటుంది. అటువంటి మాఘ మాసంలో శుక్లపక్ష ఏకాదశిని.. భీష్మ ఏకాదశిగా జరుపుకొంటారు. భీష్మ ఏకాదశి రోజు విష్ణు సహస్రనామాలు చదివితే అద్భుతమైన ఫలితం ఉంటుందని శాస్త్ర పండితులు వివరిస్తున్నారు. ఈ భీష్మ ఏకాదశిని జయ ఏకాదశి, అంతర్వేది ఏకాదశి అని కూడా పిలుస్తారని చెబుతున్నారు.

**భీష్మ ఏకాదశి రోజు.. వీటిని తప్పక పాటించాలి :**



భీష్మ ఏకాదశి రోజు ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలి. గడపకు పసుపు, కుంకుమ రాసి గుమ్మానికి తోరణాలు కట్టాలి.తల స్నానం చేసి పసుపు రంగు దుస్తులు లేదంటే సుచిగా ఉన్న దుస్తులను ధరించి శ్రీమహా విష్ణువును ఆరాధించాలి. ఉపవాసం ఉండాలి. రాత్రి జాగరణ చేస్తే ఇంకా మంచిది.భీష్ముడు తండ్రికి ఇచ్చిన మాటని నిలబెట్టుకోవాలని జీవితాంతం బ్రహ్మచారిగా ఉన్నారు. విష్ణు సహస్రనామాలు చదవడం వల్ల దు:ఖాల నుంచి బయట పడవచ్చు.కురుక్షేత్ర యుద్ధంలో భీష్ముడు గాయపడతాడు. ఆయన అంపశయ్యపై ఉన్నప్పుడు ధర్మరాజుకు విష్ణు సహస్రనామాన్ని బోధిస్తాడు. ఈ పరమ పవిత్రమైన రోజుని భీష్మ ఏకాదశిగా ప్రజలంతా జరుపుకొంటారు. విష్ణు సహస్రనామాల జపించడం వల్లే.. కురుక్షేత్ర యుద్ధంలో పాండవులు విజయాన్ని అందుకున్నారని చెబుతారు. అదీకాక విష్ణు సహస్రనామ పారాయణం చాలా విశిష్టమైనది. ఇది ప్రతి రోజు పారాయణం చేయడం వల్ల విశేష ఫలితం సంప్రాప్తిస్తుందని చెబుతారు.

# మహా కుంభమేళాలో నాగ సాధువులు.. వారి గురించి ఈ ఆశ్చర్యకర విషయాలు తెలుసా?

ప్రస్తుతం ప్రయోగరాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో తొలి రోజు పవిత్ర స్నానం ఆచరించిన నాగ సాధువులు సాధారణ భక్తులను మంత్రముగ్ధులను చేశారు. నాగసాధువులు స్నానం చేయడం వల్ల పుణ్య జలాలకు మరింత పవిత్రత వస్తుందని అందరూ భావిస్తారు. అందుకే కుంభమేళా సమయంలో తొలి స్నానాన్ని నాగసాధువులకు కేటాయిస్తారు.తల నుంచి కాలి వరకు బూడిద.. త్రిశూలాలు, కత్తులు, ఢమరకం ధరించి విచిత్ర ఆహార్యం.. వాళ్లకు బంధాలు, అనుభంధాలు ఉండవు. సర్వం పరిత్యజించిన సన్యాసులు. చలి కాలమైనా, వేసవి కాలమైనా దిగంబరులుగానే ఉంటారు. జనావాసాలకు దూరంగా సాధనే ప్రపంచంగా



గడుపుతారు. కుంభమేళా సమయంలో మాత్రమే జన సామాన్యంతో కలుస్తారు. ప్రస్తుతం ప్రయోగరాజ్ లో జరుగుతున్న కుంభమేళా లో తొలి రోజు పవిత్ర స్నానం ఆచరించిన నాగ సాధువులు సాధారణ భక్తులను మంత్ర ముగ్ధులను చేశారు నాగసాధువులు స్నానం చేయడం వల్ల పుణ్య జలాలకు మరింత పవిత్రత వస్తుందని అందరూ భావిస్తారు. అందుకే కుంభమేళా సమయంలో తొలి స్నానాన్ని నాగ సాధువులకు కేటాయిస్తారు. బూడిద, భస్మం, గంధం మొదలైన అలంకరణలతో వచ్చే నాగ సాధువులు పవిత్ర స్నానం తర్వాత తిరిగి జన సామాన్యులకు దూరం అయిపోతారు.

ప్రపంచం లోనే అతి పెద్ద మత సమ్మేళనం అయిన కుంభమేళా ప్రారంభం కాగానే, నాగ సాధువుల గురించి చర్చ మళ్లీ మరోసారి తెర పైకి వచ్చింది. దేవాలయాలలో పూజారులు లేదా మఠాలలో నివసించే సన్యాసుల వలే కాకుండా, నాగ సాధువులు పవిత్ర స్నానం తర్వాత మళ్లీ కనిపించరు.

# లక్ష్మీదేవికి గుడ్లగూబ, విష్ణుమూర్తికి గరుత్మంతుడు వాహనం ఎలా అయ్యిందంటే..

నారదుడు గానబంధు వద్ద సంగీతం వెయ్యేళ్ల పాటు నేర్చుకున్నాడట. కఠోర దీక్షతో నారదుడు 3,60.006 రాగాలలో మంచి ప్రావీణ్యం గడించాడు. సహ పాఠకులంతా పొగిడేస్తుంటే సంగీతంలో తనకు తిరుగులేదనే గర్వంతో ఉబ్బిపోయాడు. నారదుడి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇక ఆనందంతో గురువు ఉలూకపతి వద్దకు వెళ్లి గురు దక్షిణగా ఏం కావాలో కోరుకోమన్నాడు. దీనికి ఉలూకపతి ఈ ధరాతలం ఉన్నంత వరకూ సంగీత కళతో పాటు తాను కూడా గుర్తుండిపోయే వరాన్ని ప్రసాదించమని కోరాడు. అలా తన మనసులోని మాట బయట పెట్టాడు.నారదుడు మాత్రం అది చాలా చిన్న కోరిక అని.. అది తను తీర్చాల్సిన అవసరం లేదని.. ఉలూకపతికి ఉన్న సంగీత పాండిత్యమే తీర్చుతుందని చెప్పాడు. భూమిపై సంగీతకళ నిలిచియున్నంత వరకు మీ కీర్తికి ఢోకా లేదని తెలిపాడు. తనకు





సంగీత విద్యను నేర్చినందుకు ప్రతిగా తానే గురుదక్షిణ చెల్లిస్తానని చెప్పాడు. గురుదక్షిణగా లక్ష్మీనారాయణుల కటాక్షము, వారి సేవా భాగ్యమును, శాశ్వత సన్నిధానమును ప్రసాధిస్తున్నానని నారదుడు వెల్లడించాడు. అలాగే ప్రళయం సంభవించినవేళ శ్రీ మహావిష్ణువునకు గరుత్మంతునివలె శ్రీమహాలక్ష్మికి నీవు వాహనమై తరిస్తావని చెప్పాడు. నారదుడు ఇచ్చిన వరంతో ఉలూకపతి.. శ్రీ మహావిష్ణువునకు గరుత్మంతునివలె శ్రీమహాలక్ష్మికి వాహనంగా మారాడు.

# థార్ ఎడారి సమీపంలోని ఈ ఆలయాల గురించి తెలిస్తే..

రాజస్థాన్‌లోని బార్మర్ నుంచి 35 కి.మీ దూరంలో, థార్ ఎడారి సమీపంలో ఉన్న పట్టణంలో ఐదు దేవాలయాలున్నాయని తెలుసుకున్నాం కదా. ఇప్పటికే బార్మర్ కొండపై ఉన్న రెండు ఆలయాల గురించి తెలుసుకున్నాం కదా.. ఇప్పుడు మిగిలిన మూడు ఆలయాల గురించి తెలుసుకుందాం. 3వ శతాబ్దంలో నిర్మించబడిన అతి పురాతన ఆలయం శ్రీ నకోడ జైన్ దైవాలయం. ఈ ఆలయాన్ని చాలా సార్లు పునర్నిర్మాణం జరిగింది. ఈ ఆలయాన్ని 13వ శతాబ్దంలో ఆలంషా ఆక్రమించి దోచుకున్నాడు. అయితే ఈ ఆలయంలోని విగ్రహాన్ని స్థానికులు దాచడంతో ఆలంషాకు చిక్కలేదు. ఆ తరువాత 15వ శతాబ్దంలో విగ్ర



హం తిరిగి తీసుకొచ్చి ఆలయాన్ని పునరుద్ధరించారు.ఈ ఆలయాల్లో మిగిలిన రెండు దేవాలయాల్లో ఒకటి.. దేవక-సూర్య దేవాలయం. ఈ ఆలయాన్ని 12వ లేదా 13వ శతాబ్దంలో బార్మర్ నుండి 62 కి.మీ.ల దూరంలో బార్మర్-జైసల్మేర్ రోడ్డు వెంబడి ఉన్న దేవ్కా అనే చిన్న గ్రామంలో ఉన్న ఈ ఆలయ నిర్మాణం జరిగింది. ఈ ఆలయం అద్భుతమైన వాస్తు శిల్పకళకు నిలువెత్తు నిదర్శనం. ఈ గ్రామంలో గణేశుడి రాతి శిల్పాలున్న మరో రెండు దేవాలయాల శిధిలాలు కూడా ఉన్నాయి. జసోల్‌లో రాణి భటియాని అనే ఆలయం ఉంది. రాణి భటియాని మంగనియార్‌కు దివ్య దర్శనం ఇచ్చినట్లు చెబుతారు.

కాబట్టి రాణి భటియాని.. మంగనియర్ బార్డ్ కమ్యూనిటీ ప్రత్యేకంగా పూజిస్తారు. ఈ దేవతను మజిసా లేదా తల్లి అని కూడా పిలుస్తారు. రాజపుత్ర రాణి అయిన ఆమె తర్వాతి కాలంలో దేవతగా మారిందట.

# తిరునల్లార్ శని దేవాలయంలోని నల పుష్కరిణి విశిష్టత

తమిళనాడు రాష్ట్రంలోని తంజావూర్ జిల్లాలో రెండు నదుల మధ్య తిరునల్లార్ శని దేవాలయం ఉంది. ఈ ఆలయంలో శనితో పాటు శివుడు కూడా కొలువై ఉన్నాడు. ఇక్కడ ముందుగా శనీశ్వరుడిని దర్శించుకున్న మీదట శివుడిని దర్శించుకుంటారు. ఇక్కడ ఉన్న నల పుష్కరిణిలో స్నానమాచరిస్తే సకల శని దోషాలు తొలగిపోతాయని చెబుతారు. అందుకే భక్తులు తప్పనిసరిగా ఇక్కడకు వస్తే నలపుష్కరిణిలో స్నానమాచరిస్తారు. నలపుష్కరిణి విశిష్టతను తెలిపే కథ ఒకటుంది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం. విదర్భ చక్రవర్తి భీమునికి దమయంతి అనే కూతురు ఉంది. ఆమె అపురూపమైన అందగత్తె. ఆమె ముగ్ధ మనోహర రూపానికి రాజులు, దేవతలంతా దాసోహమై ఆమెను వివాహం చేసుకునేందుకు యత్నించారు. దమయంతి మాత్రం వారం దరినీ కాదని నల మహారాజును వివాహం చేసుకుంది. తమను కాదని నల మహారాజును దమయంతి వివాహం చేసుకోవడం దేవతలకు అస్సలు నచ్చలేదట. వారంతా శని దేవుని వద్దకు వెళ్లి ఆ జంటను ఇబ్బందులు పెట్టమని



వేడుకున్నారంట. సరేనన్న శనీశ్వరుడు నలుడిని అష్టకష్టాల పాలు చేశాడట. రాజ్యం, సిరి సంపదలు అన్నీ పోవడంతో బంధువులు కూడా దూరం పెట్టారట. చివరకు నలుడికి భార్య కూడా దూరమైందట. దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించాడు. దేశదేశాలు తిరిగి తిరునల్లార్ శని దేవాలయానికి వచ్చి అక్కడి పుష్కరిణిలోస్నానమాచరించి శివుడిని పూజించాడట.

అంతే నలునికి శని బాధలు తొలగిపోయి ఆయన రాజ్యం ఆయనకు దక్కిందట. అందుకే ఈ పుష్కరిణికి 'నలతీర్థం' అని పేరు వచ్చింది.

# బిల్లులు కట్టకుండా ఉడాయించారు
## శ్రీనగర్ క్రికెట్ లీగ్ నిర్వాహకులపై కేసు



శ్రీనగర్: ఇండియన్ హెవెన్ ప్రీమియర్ లీగ్‌నిర్వాహకులపై జమ్మూకశ్మీర్ పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీనగర్‌లో నిర్వహించిన ఆ టోర్నీలో అంతర్జాతీయ క్రికెటర్లు పాల్గొన్నారు. ఆ టోర్నీలో క్రిస్ గేల్ కూడా ఆడుతు న్నారు. టోర్నీ నిర్వహించిన ఆర్గనైజర్లు హోటల్ బిల్లులు, పేమెంట్స్ ఇవ్వకుండా వెళ్లిపోయినట్లు ఫిర్యాదు నమోదు అయ్యింది. భారతీయ న్యాయ సంహితలోని రాజ్ బాగ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. చీటింగ్ కేసును ఫైల్ చేశామని, దర్యాప్తు జరుగుతోందని సీనియర్ అధికారి చెప్పారు.అక్టోబర్ 25వ తేదీన లీగ్ ప్రారంభమైంది. బక్షీ స్టేడియంలో టోర్నీ చేపట్టారు. మొత్తం 8 జట్లు ఆ టోర్నీలో పాల్గొన్నాయి. స్పోర్ట్స్ మినిస్టర్ సతీష్ శర్మ దీన్ని ప్రారంభించారు. పంజాబ్‌లోని మొహాలీకి చెందిన యువ సొసైటీ అనే గ్రూపు ఈ టోర్నీ ఆర్గనైజ్ చేసింది. నవంబర్ 8వ తేదీన ముగియాల్సిన టోర్నీ ఆదివారం అర్ధాంతరంగా ముగిసిపోయింది. బిల్లులు చెల్లించకపోవడం వల్ల నాన్ లోకల్ ఆటగాళ్లు ఆడేందుకు నిరాకరించారు. నిర్వాహకులు బిల్లులు కట్టకుండా వెళ్లిపోయినట్లు హోటల్ సిబ్బంది చెప్పడంతో.. ఆటగాళ్లు, అఫీషియల్స్ ఖంగుతిన్నారు.అయితే టోర్నీ నిర్వహిస్తున్న వారి ఫోన్లు స్విచాఫ్ అయినట్లు అనేక మంది ప్లేయర్లు చెప్పారు. ఒక్కరికీ కూడా పేమెంట్ జరగలేదని ఇంగ్లండ్ అంపైర్ మెలిసా జునిపర్ ఆరోపించారు. క్రికెట్ టోర్నీ నిర్వాహకులు ఉడాయించిన అంశంపై స్పందించేందుకు జమ్మూకశ్మీర్ క్రీడా మండలి దూరంగా ఉన్నది. ఆ టోర్నీతో తమకు ప్రమేయం లేదని పేర్కొన్నది. కేవలం వేదికను మాత్రం ఇచ్చినట్లు చెప్పింది. క్రీడా రాష్ట్రానికి చెడ్డ పేరు తెచ్చినట్లు జమ్మూకశ్మీర్ బీజేపీ ఆరోపించింది.

# వన్డే ప్రపంచకప్ విజయంతో పెరిగిన మహిళా క్రికెటర్ల క్రేజ్
## 100% పెరిగిన జెమీమా బ్రాండ్ వాల్యూ




వన్డే ప్రపంచకప్‌లో తడబాటు నుంచి గొప్పగా పుంజుకొన్న భారత జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. భావి తరాలకు స్ఫూర్తినిచ్చే విజయంతో మహిళా క్రికెట్ చరిత్రలో కొత్త చరిత్రను సృష్టించింది. దశాబ్దాల కలను సాకారం చేసుకునేందుకు మైదానంలో సర్వశక్తులు ఒడ్డిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం.. ఎట్టకేలకు వన్డే వరల్డ్ కప్‌ను ముద్దాడింది. ఈ విజయంతో మహిళా క్రికెటర్ల క్రేజ్ అమాంతం పెరిగింది. జెమీమా రోడ్రిగ్స్ స్మృతి మంధాన హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తి శర్మ, షఫాలి వర్మ సహా పలువురి సోషల్ మీడియా ఖాతాల్లో ఫాలోవర్ల సంఖ్య రెట్టింపైంది. అంతేకాదు, వారి బ్రాండ్ వాల్యూ కూడా అమాంతం పెరిగింది. మహిళా క్రికెటర్ల బ్రాండ్ ఎండార్స్‌మెంట్ఫీజులు 25 శాతం నుంచి 100 శాతానికి పెరిగాయి. కొత్త ఎండార్స్‌మెంట్లే కాకుండా.. పాత వాటిపై కూడా చర్చలు జరుగుతున్నాయి. ఫీజులు 25 నుంచి 30 శాతం వరకూ పెరిగినట్లు సదరు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో తన అద్భుతమైన ప్రదర్శనతో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన జెమీమా రోడ్రిగ్స్ బ్రాండ్ వాల్యూ 100 శాతం పెరిగినట్లు సమాచారం. జెమీమా బ్రాండ్ ఎండార్స్‌మెంట్ ఫీజుగా ఇప్పటి వరకూ రూ.75 లక్షల వరకూ తీసుకుంటుండగా.. దాని విలువ ఇప్పుడు రూ.1.5 కోట్లకు చేరింది. ఆస్ట్రేలియాతో మ్యాచ్ అనంతరం దాదాపు 10 నుంచి 12 బ్రాండ్లు తమను సంప్రదించినట్లు జేఎస్‌డబ్ల్యూ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ కరణ్ యాదవ్ తెలిపారు.ఇక దేశంలో అత్యధిక పారితోషికం పొందుతున్న మహిళా క్రికెటర్ స్మృతి మంధాన ఇప్పటికే రెక్సోనా డియోడ్రెంట్, నైక్, హ్యుందయ్, హెర్బాలైఫ్, ఎస్బీఐ, గల్ఫ్ ఆయిల్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్ ఇన్సూరెన్స్ వంటి దాదాపు 16 బ్రాండ్‌లకు ప్రచారకర్తగా ఉన్నారు. ఒక్కో బ్రాండ్‌కు ఆమె రూ.1.5-2 కోట్ల వరకూ సంపాదిస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# ఒకే జట్టులో కోహ్లీ, స్మృతి మంధాన




క్రీడా వార్తలు: మహిళల వన్డే ప్రపంచకప్ 2025విశ్వ విజేతగా భారత జట్టు అవతరించడంతో మగువల క్రికెట్‌కు దేశంలో ఆదరణ అమాంతం పెరిగింది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించడంతో మహిళల క్రికెట్ బ్రాండ్ అట్టడుగు నుంచి టాప్ లోకి ఎగబాకింది. గత రెండు రోజుల నుంచి యావత్ భారత దేశం సంబరాల్లో మునిగి తేలుతుంది. ఇదే సమయంలో ఓ భిన్నమైన ఆలోచన తెరపైకి వచ్చింది. ఇప్పటి వరకు మెన్, ఉమెన్ విడివిడిగా క్రికెట్ ఆడుతున్నారు. అయితే ఇకపై మిక్స్ డ్ క్రికెట్‌ఆడితే బాగుంటుందనే అంశం తెరపైకి వచ్చింది. సమీప భవిష్యత్తులో టెన్నిస్, బ్యాడ్మింటన్ తరహాలోనే క్రికెట్‌లో కూడా మిక్స్‌డ్ టోర్నీలు జరిగే అవకాశం ఉందని టాక్.మహిళలు, పురుషుల క్రికెటర్లు కలిసి ఆడితే సూపర్ గా ఉంటుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. భారత జట్టు స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో కలిసి స్మృతి మంధాన హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ బ్యాటింగ్ చేసే ఊహనే చాలా ఆసక్తిగా ఉందని మిక్స్‌డ్ టోర్నీ నిర్వహిస్తే ఆటకు మరింత ప్రాచుర్యం పెరుగుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. 50 ఓవర్ల మ్యాచ్ కాకపోయినా కనీసం టీ20 ఫార్మాట్‌లోనైనా ఇలా మిక్స్ డ్ క్రికెట్ ఆడించాలని నెటిజన్లు కోరుకుంటున్నారు. ఇదే సమయంలో కొందరు భిన్న వాదనలు వినిపిస్తున్నారు. క్రికెట్ లో మిక్స్‌డ్ ఈవెంట్ కుదరదని, జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో స్మృతి మంధాన బ్యాటింగ్ చేయగలదా? ఆ వేగాన్ని తట్టుకుంటారా? అని ప్రశ్నిస్తున్నారు.మహిళల క్రికెట్ ఎంత ఎదిగినా.. పురుషుల క్రికెట్ స్థాయిలో రాణించలేరని, ఇరువురి సామర్థ్యాల్లో కచ్చితంగా తేడా ఉంటుందని అభిప్రాయపడు తున్నారు. మహిళలు శక్తి స్వరూపులని, వారు సాధించలేనిది అంటూ ఏదీ లేదని, భవిష్యత్తులో మెన్ క్రికెటర్లకు ధీటుగా ఆడుతారని మరికొందరు ధీటు గా బదులిస్తున్నారు. క్రికెట్ అందరి ఆట అని, పురుషుల ఒక్కరి సొత్తే కాదని కూడా కామెంట్ చేస్తున్నారు. మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత ఆటగాళ్ల ఫీల్డింగ్.క్రికెట్ కంటే మెరుగ్గా ఉందని గుర్తు చేస్తున్నారు.

# 2 ఏళ్లుగా టీమిండియాకు దూరం కట్‌చేస్తే
## 22 ఫోర్లు, 2 సిక్సర్లతో డబుల్ సెంచరీ



జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో జరుగుతున్న రంజీ ట్రోఫీ గ్రూప్ డి మ్యాచ్‌లో దీపక్ హుడా అద్భుతమైన డబుల్ సెంచరీ సాధించాడు. రాజస్థాన్ కెప్టెన్ మహిపాల్ లోమ్రార్ ముంబైతో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. దీని ప్రకారం, ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 254 పరుగులు చేసి ఆలౌట్ అయింది. దీనికి ప్రతిస్పందనగా, రాజస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్ సచిన్ యాదవ్ (92) 92 పరుగులు చేయడంతో మంచి ఆరంభాన్ని ఇచ్చింది. అందించాడు.ఆ తర్వాత మైదానంలోకి వచ్చిన దీపక్ హుడా తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. మొదట్లో డిఫెన్సివ్ ఆటపై దృష్టి సారించిన హుడా, క్రీజులోకి స్థిరపడటంతో భీకరంగా బ్యాటింగ్ ప్రారంభించాడు. అలా చేయడం ద్వారా అతను తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు.సెంచరీ తర్వాత కూడా బాధ్యతాయుతంగా బ్యాటింగ్ కొనసాగించిన దీపక్ హుడా 335 బంతుల్లో 22 ఫోర్లు, 2 సహాయంతో రాజస్థాన్ 6 వికెట్లకు 617 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. డి ఉన్న తర్వాత రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ముంబై జట్టుకు యశస్వి జైస్వాల్, ముషీర్ ఖాన్‌లు అద్భుతమైన ఆరంభం ఇచ్చారు. యశస్వి జైస్వాల్ 56 బంతుల్లో 8 ఫోర్లతో 56 పరుగులు చేయగా, ముషీర్ 32 పరుగులు చేశాడు. దీంతో ముంబై మూడో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 89 పరుగులు చేసింది.ముంబై ప్రస్తుతం 274 పరుగులు వెనుకబడి ఉంది. నాల్గవ రోజు బౌలింగ్ లేకుండా మ్యాచ్‌ను డ్రా చేసుకోవాలని చూస్తోంది. రాజస్థాన్ రోజు ముగిసేలోపు ముంబైని ఆలౌట్ చేస్తేనే ఈ మ్యాచ్‌లో గెలవగలదు. కాబట్టి, చివరి రోజున సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో గట్టి పోటీ ఎదురుకావచ్చు.రాజస్థాన్ ప్లేయింగ్ ఎలెవన్: అభిజిత్ తోమర్, దీపక్ హుడా, కార్తీక్ శర్మ, కునాల్ సింగ్ రాథోడ్ (వికెట్ కీపర్), మహిపాల్ లోమ్రార్ (కెప్టెన్), రాహుల్ చాహర్, సచిన్ యాదవ్, అశోక్ శర్మ, అంకిత్ చౌదరి, ఆకాష్ మహరాజ్ సింగ్, కుక్నా అజయ్ సింగ్.ముంబై ప్లేయింగ్ ఎలెవన్: యస్సవి జైస్వాల్, ముషీర్ ఖాన్, అజింక్యా రహానే, హిమాన్షు సింగ్, సిద్ధేష్ లాడ్, సర్ఫరాజ్ ఖాన్, షమ్స్ ములానీ, ఆకాష్ ఆనంద్ (వికెట్ కీపర్), శార్దూల్ ఠాకూర్ (కెప్టెన్), ఇర్ఫాన్ ఉమైర్, తుషార్ దేశ్‌పాండే.

# గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా





అత్యవసరమైనప్పుడు బంగారం అమ్మకుండానే గోల్డ్ లోన్ తీసుకునే అవకాశం ఉంది. చాలా బ్యాంకులు తక్కువ వడ్డీకే ఈ రుణాలను ఇస్తున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ 8.35 శాతం వడ్డీతో అగ్రస్థానంలో ఉంది. ఇండియన్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, కెనరా బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్బీఐ వంటి ప్రముఖ బ్యాంకులు కూడా తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నాయి. బంగారం అంటే భారతీయులకు ఎక్కడలేని సెంటిమెంట్ ఉంటుంది. వేడుక ఏదైన బంగారం కొనాల్సిందే. ఇక గత కొన్ని రోజులుగా బంగారం ధరలు భగభగమంటున్నాయి. అయితే అత్యవసరమైనప్పుడు బంగారం ఎంతో ఉపయోగపడుతుంది. బంగారం అమ్మకు ండానే గోల్డ్ లోన్ తీసుకోవచ్చు. చాలా బ్యాంకులు తక్కువ వడ్డీకే లోన్స్ అంది స్తున్నాయి. ఆ వివరాలను ఈ స్టోరీల తెలుసుకుందాం.. బంగారు రుణాలు తీసుకోవాలను కునే వారికి, రూ. 1 లక్ష రుణానికి (ఒక సంవత్సరం కాలపరి మితితో) వివిధ బ్యాంకులు అందిస్తున్న వడ్డీ రేట్లు మరియు వివరాలు ఇక్కడ ఉన్నాయి.పంజాబ్ నేషనల్ బ్యాంక్పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రస్తుతం అత్యంత తక్కువ వడ్డీ రేటును అందిస్తూ అగ్రస్థానంలో ఉంది. ఈ బ్యాంక్ 8.35 శాతం వడ్డీతో బంగారు రుణాలను ఇస్తోంది. ఒక లక్ష రూపాయల రుణానికి.. నెలవారీ వాయిదా రూ. 8,715 అవుతుంది.ఇండియన్ బ్యాంక్ ఐసిఐసిఐ బ్యాంక్ఇండియన్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ రెండూ ఒకే రకమైన వడ్డీ రేటును అందిస్తున్నాయి. ఈ బ్యాంకులు 8.75 శాతం వడ్డీతో బంగారు రుణాలను ఇస్తున్నాయి. లక్ష రూపాయల రుణానికి.. నెలవారీ %జుపీ×% రూ. 8,734 అవుతుంది. కెనరా బ్యాంక్కెనరా బ్యాంక్ 8.95 శాతం వడ్డీతో బంగారు రుణాలను ఇస్తోంది. ఒక సంవత్సరం కాలపరిమితితో రూ. లక్ష రుణానికి, నెలవారీ రూ. 8,743 అవుతుంది.కోటక్ మహీంద్రా బ్యాంక్కోటక్ మహీంద్రా బ్యాంక్ 9.00 శాతం వడ్డీ రేటుతో బంగారు రుణాలను అందిస్తుంది. నెలవారీ రూ. 8,745 అవుతుంది.హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఒక సంవత్సరం కాలపరిమితితో ఇచ్చే బంగారు రుణాలపై 9.30 శాతం వడ్డీ వసూల్ చేస్తుంది. దీనికి నెలవారీ రూ. 8,759 అవుతుంది.బ్యాంక్ ఆఫ్ బరోడాబ్యాంక్ ఆఫ్ ఇండియాబ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ ఆఫ్ ఇండియా రెండూ 9.40 శాతం వడ్డీతో గోల్డ్ లోన్స్ ఇస్తున్నాయి. లక్ష రూపాయల రుణానికి.. నెలవారీ రూ. 8,764 అవుతుంది.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియయూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 9.65 శాతం వడ్డీకి బంగారు రుణాలను ఇస్తోంది. ఒక సంవత్సరం కాలపరిమితితో రూ. లక్ష రుణానికి, నెలవారీ రూ. 8,775 అవుతుంది.యాక్సిస్ బ్యాంక్యాక్సిస్ బ్యాంక్ 9.75 శాతం వడ్డీ రేటుతో బంగారు రుణాలను అందిస్తుంది. దీనికి నెలవారీ రూ. 8,780 అవుతుందిస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాదేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 1 లక్ష బంగారు రుణాలపై 10 శాతం వడ్డీ వసూల్ చేస్తుంది. దీనికి నెలవారీ %జుపీ×% రూ. 8,792 అవుతుంది. ఇండస్‌ఇండ్ బ్యాంక్ఇండస్‌ఇండ్ బ్యాంక్ గోల్డ్ లోన్స్‌పై 10.50 శాతం వడ్డీ వసూల్ చేస్తుంది. దీనికి నెలవారీ రూ. 8,815 అవుతుంది.బంగారు రుణం కోసం దరఖాస్తు చేసే ముందు వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు వంటివి క్షున్నంగా చెక్ చేసుకోండి.

# ట్రంప్ టారిఫ్‌లు టెర్రరిజంతో సమానం




ట్రంప్ టారిఫ్‌లు. వాణిజ్య సంబంధాలపై భారతదేశం, అమెరికా మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య.. యోగా గురువు, పతంజలి ఆయుర్వేద సహ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలను, ముఖ్యంగా వివిధ దేశాలపై విధించబడుతున్న భారీ సుంకాలను ఆయన తీవ్రంగా ఖండించారు. బాబా రాందేవ్ ఈ సుంకాలను నేరుగా "ఉగ్రవాదం"గా అభివర్ణించారు.. ఈ "ఆర్థిక యుద్ధాన్ని" మూడవ ప్రపంచ యుద్ధంతో పోల్చారు.'సుంకం ఒక భయంకరం': బాబా రాందేవ్‌బాబా రాందేవ్ అమెరికా ఆర్థిక విధానంపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ చాలా కఠినమైన పదాలను ఉపయోగించారు. "టారిఫ్‌లు ఉగ్రవాదం, అవి చాలా ప్రమాదకరమైనవి. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత, మూడవ ప్రపంచ యుద్ధం జరిగితే.. అది ఈ ఆర్థిక యుద్ధం" అని ఆయన అన్నారు. ఈ ప్రపంచ ఆర్థిక సంఘర్షణలో, పేద, అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలను కనీసం పరిగణనలోకి తీసుకోవాలని కూడా ఆయన నొక్కి చెప్పారు.బాబా రాందేవ్ అమెరికా ప్రస్తుత విధానాలను లక్ష్యంగా చేసుకుని, వాటిని "సామ్రాజ్య వాదం", "విస్తరణవాదం" అని పిలిచారు. కొంతమంది వ్యక్తులు ప్రపంచ శక్తిని, శ్రేయస్సును నియంత్రించే వ్యవస్థను ఆయన తీవ్రంగా విమర్శించారు. అటువంటి వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా అసమానత, అన్యాయం, దోపిడీ, సంఘర్షణకు దారితీస్తుందని బాబా రాందేవ్ స్పష్టంగా నమ్ముతున్నారు."ప్రతి ఒక్కరూ తమ సొంత సరిహద్దుల్లోనే ఉండి, అందరినీ కలుపుకుని ముందుకు సాగే సంప్రదాయాన్ని బలోపేతం చేసుకోవాలి. ప్రపంచ శక్తి, సంపద, శ్రేయస్సు, బలాన్ని కొద్దిమంది మాత్రమే నియంత్రిస్తే, అసమానత, అన్యాయం, దోపిడీ, సంఘర్షణ, రక్తపాతం ప్రపంచవ్యాప్తంగా వ్యాపిస్తాయి" అని ఆయన హెచ్చరించారు. ఆర్థిక విధానాలు సాధారణ ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్న ప్రపంచ వ్యవస్థను ఈ వ్యాఖ్య నేరుగా ప్రశ్నిస్తుంది.ఈ ఆర్థిక యుద్ధానికి సమాధానం 'స్వదేశీ'.బాబా రాందేవ్‌ను ఇలాంటి ఆర్థిక యుద్ధానికి సమాధానం "స్వదేశీ" (భారతీయ నిర్మిత) ఉత్పత్తులను స్వీకరించడం కాదా అని అడిగినప్పుడు, ఆయన దానిని గట్టిగా సమర్థించారు. స్వదేశీ తత్వాన్ని ఆయన వివరంగా వివరించారు.. ఇది దేశీయ ఉత్పత్తులను కొనడానికే పరిమితం కాదు, దాని ప్రధాన సూత్రం అందరినీ కలిసి ఉద్ధరించే స్ఫూర్తి (సర్వోదయం)లో ఉందని అన్నారు."స్వదేశీ అనేది సమాజంలోని చివరి వ్యక్తి స్వావలంబన, స్వయం సమృద్ధి, ఉద్ధరణ తత్వశాస్త్రం" అని ఆయన అన్నారు. మహర్షి దయానంద్ నుండి స్వామి వివేకానంద వరకు, అనేక మంది గొప్ప భారతీయ వ్యక్తులు 'స్వదేశీ' ఆలోచనను సమర్థించారని బాబా రామ్‌దేవ్ గుర్తు చేశారు.స్వదేశీ సారాంశాన్ని వివరిస్తూ, "ఈ గొప్ప వ్యక్తులందరూ ప్రతి ఒక్కరూ ఉద్ధరించబడాలని చెప్పారు. అంకితభావంతో ఉండండి.. మిమ్మల్ని మీరు అభివృద్ధి చెందండి.. అలాగే మీ చుట్టూ ఉన్నవారిని, మీ పర్యావరణాన్ని ఉద్ధరించేలా చేసుకోండి. ఇదే స్వదేశీ మూలం" అని ఆయన అన్నారు. ప్రపంచ వాణిజ్యంపై రక్షణాత్మక విధానాలు ఆధిపత్యం చెలాయిస్తున్న సమయంలో, అనేక దేశాలు స్వావలంబన వైపు చూస్తున్న సమయంలో ఆయన ప్రకటన వచ్చింది.భారతదేశం %-% అమెరికా మధ్య సమస్య ఏమిటి?భారత దిగుమతులపై అమెరికా 50 శాతం భారీ సుంకాన్ని విధించడం గమనార్హం.. దీని వలన భారత ఉత్పత్తులు అమెరికన్ మార్కెట్లో పోటీ పడటం కష్టమైంది.ప్రస్తుతం, కొత్త వాణిజ్య ఒప్పందంపై భారతదేశం, అమెరికా మధ్య చర్చలు చివరి దశలో ఉన్నాయి. రష్యా చమురు కొనుగోళ్లను తగ్గించడానికి భారతదేశం అంగీకరించిందని అమెరికా శిబిరం నుండి నివేదికలు ఉన్నాయి. అయితే, ఈ అంశంపై భారత ప్రభుత్వం ఎల్లప్పుడూ స్థిరమైన, సార్వభౌమ వైఖరిని కొనసాగించింది.భారతదేశ ఇంధన స్వాతంత్ర్యం, అవసరాలను నిర్ణయించడంలో భారతదేశం సార్వభౌమాధికారం కలిగి ఉందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పదేపదే నొక్కి చెబుతోంది. భారతదేశం చమురు ప్రధాన దిగుమతిదారు అని.. ఈ అస్థిర ప్రపంచ ఇంధన దృశ్యంలో భారతీయ వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గతంలో స్పష్టం చేశారు. భారతదేశ దిగుమతి విధానాలు పూర్తిగా ఈ లక్ష్యంతో మార్గనిర్దేశం చేయబడ్డాయి.. ఇందులో ఇంధన వనరులను వైవిధ్యపరచడం (అంటే, వివిధ దేశాల నుండి కొనుగోలు చేయడం) దాని అవసరాలను తీర్చడం కూడా ఉంది.

# తగ్గుతున్న లాభాలు పెరుగుతున్న పోటీ
## ఇకపై బ్యాంకులకు కష్టకాలమే




దేశియ బ్యాంకింగ్ రంగ లాభాలు ముున్ముందూ ఆశాజనకంగా ఉండకపోవచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది వరుస ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును ఒక శాతం (100 బేసిస్ పాయింట్లు) తగ్గించిన నేపథ్యంలో ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకు లూ రుణాలపై వడ్డీరేట్లను తగ్గించేశాయి. మరోవైపు డిపాజిట్లపై మాత్రం వడ్డీరేట్లు ఆ స్థాయిలో తగ్గలేదు. నిరుడు డిసెంబర్ నుంచి రుణా లపై వడ్డీరేట్లు 50 బేసిస్ పాయింట్లు తగ్గితే.డిపాజిట్లపై 30 బేసిస్ పాయింట్లే తగ్గాయి. బ్యాంకుల మధ్య నెలకొన్న తీవ్ర పోటీ ఇందుకు కారణమవగా.. లాభాలపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది ప్పుడు. ఈ ఆర్థిక సంవత్సరం జూలై-సెప్టెంబర్‌కుగాను వివిధ బ్యాంకులు ప్రకటిస్తున్న ఆర్థిక ఫలితాలు ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. బ్యాంక్ ఆఫ్ బరోడా (8.2 శాతం), బంధన్ బ్యాంక్ (88 శాతం), యాక్సిస్ బ్యాంక్ (26 శాతం), కొటక్ మహీంద్రా బ్యాంక్ (2 శాతం) లాభాలు గతంతో పోల్చితే నిరాశపర్చాయి. ప్రస్తుతం మెజారిటీ బ్యాంకు లు రుణాలపై ఫ్లోటింగ్ వడ్డీరేట్లను అమలు చేస్తున్నాయి.నోయిడా, ఘజియాబాద్, పుణె, థానే, హైదరాబాద్ (క్యామస్ క్యాప్రీ అపార్ట్‌మెంట్స్), చెన్నై, తూర్పు గోదావరి జిల్లాల్లో అంబానీ, ఆయనకు చెందిన కంపెనీల ఆస్తులు జప్తు అయ్యాయి. వీటిన్నిటి విలువ రూ.3,083 కోట్లుగా ఉంటుందని ఓ ప్రకటనలో ఈడీ పేర్కొన్నది. దీనిపై అంబానీగానీ, ఆయన గ్రూప్‌గానీ ఇప్పటిదాకా స్పందించలేదు. కాగా, రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్, రిలయన్స్ హోం ఫైనాన్స్ లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, రిలయన్స్ పవర్ లిమిటెడ్ వంటి అంబానీ గ్రూప్ సంస్థలు ప్రజా ధనాన్ని మోసపూరితంగా దారి మళ్లించాయని ఈడీ గుర్తించింది. జైపూర్-రీన్‌గస్ హైవే ప్రాజెక్ట్ నుంచి రూ.40 కోట్లను రిలయన్స్ ఇన్‌ఫ్రా దుర్వినియోగం చేయడంపై ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ చట్టం (ఫెమా) కింద చర్యలు చేపట్టినట్టు ఈడీ చెప్తున్నది. దీంతో ఆర్బీఐ పాలసీ రేటు ఆధారంగా ఇవీ తగ్గిపోయాయి. ఫలితంగా బ్యాంకుల రాబడులూ పడిపోతున్నాయి.ఆర్బీఐ ఇంకా తగ్గిస్తే.ద్రవ్యోల్బణం అదుపులో ఉంటే.. వృద్ధిరేటుకు పెద్దపీట వేస్తామని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా గత ద్రవ్యసమీక్షలో చెప్పారు. దీన్నిబట్టి వచ్చే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు ఇంకా తగ్గేందుకు వీలున్నది. పైగా అమెరికా టారిఫ్‌లు, రూపాయి విలువ పతనం వంటివి.. దేశ జీడీపీకి తప్పక మద్దతివ్వాల్సిన అవసరాన్ని సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలో బ్యాంకుల లాభాలు మరింతగా దిగజారవచ్చన్న అంచనాలైతే గట్టిగా వినిపిస్తున్నాయి.

బుధవారం, నవంబర్ 05, 2025
నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# కిరణ్ అబ్బవరంను చూస్తుంటే చిరంజీవి గుర్తుకొస్తున్నారు



కిరణ్ అబ్బవరం లేటెస్ట్ సినిమా కే- ర్యాంప్ థియేటర్లలో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం (నవంబర్ 03) హైదరాబాద్ లో ఈ సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. హీరో కిరణ అబ్బవరంతో పాటు చిత్ర బృందమంతా ఈ ఈవెంట్ కు హాజరైంది. అలాగే పలువురు సినీ ప్రముఖలు కూడా సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ మాట్లాడుతూ.. "నిజంగా ఇది కే ర్యాంపే. వరసగా హిట్ల మీద హిట్లు కొడుతున్నారు మా తమ్ముళ్లు రాజేష్, శివ. సినిమా ఇండస్ట్రీలో వార్నింగ్స్ వర్కవుట్ కావు.. రాజకీయా ల్లో అవుతాయి. ఈ రోజు ఓ కుర్రాడి గురించి చెప్పాలి.. రాయచోటి అనే చిన్న ఊరు నుంచి వచ్చి బెంగళూరులో జాబ్ చేసి.. హీరో అయ్యాడు. మీకేదనిపిస్తే అది చేయండి.. మీ అమ్మ నాన్న కోసం మీ కలలు చంపుకోకండి. ఒక సినిమా హిట్ అవ్వగానే హే వాట్సాప్ వాట్సాప్ అంటూ కాల మీద కాలేసుకుంటున్న ఈ రోజుల్లో.. హిట్ల మీద హిట్లు కొడుతూ నా ఇంట్లో కుర్రాడిలాగా ఉన్నాడు కిరణ్ అబ్బవరం. కిరణ్‌ను చూస్తుంటే చిరంజీవి గారూ గుర్తుకొస్తున్నారు. రేపో మాపో భారతరత్న తీసుకోబోతున్న చిరంజీవిని నువ్వు ఆదర్శంగా తీసుకో. ఈ కుర్రాడు పని చేసిన ప్రతీ సినిమా కొత్త దర్శకుడితోనే. ఒక్క సినిమా హిట్టైతే లోకేష్ కనకరాజ్ తీసుకురా, రాజమౌళిని తీసుకురా, సుకుమార్‌ను తీసుకురా అంటారు.. కిరణ్ అబ్బవరంను చూసి నేర్చుకోండి. కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వండి. మీరు ఒకరోజే కొత్త వాళ్లే కదా.. కిరణ్ వరసగా ఆరుగురు కొత్త దర్శకులను పరిచయం చేసాడంటే ధైర్యం, ఖలేజా ఉన్నోడు ఈ కుర్రాడు. కే ర్యాంప్ అంటే ఇదే. ఆస్తి వారసత్వంగా ఇవ్వొచ్చు.. తెలివి ఎవ్వడూ వారసత్వంగా ఇవ్వలేడు. 1000 కోట్లు ఇస్తా గబ్బర్ సింగ్ ఇస్తారా నాకు.. కష్టపడితే విజయం వస్తది.. వాట్సాప్ వాట్సాప్ అంటే రాదు. నీ ఫ్యూచర్ కే ర్యాంప్' అని ప్రసంగించాడు బండ్ల గణేష్.చోటాకే ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఈ సినిమా ఫస్ట్ డే నెగిటివ్ టాక్‌తో మొదలైంది.. కానీ డే బై డే టాక్ పెరిగి బ్లాక్‌బస్టర్ స్టేజీకి వచ్చింది.. ఇలాంటి ఫలితం అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పుకుంటున్నాను.. మా హీరో కిరణ్ అబ్బవరంతో పాటు అందరికీ థ్యాంక్స్' అని చెప్పుకొచ్చారు.'సినిమాను ఇంత బాగా ఆదరించినందుకు థ్యాంక్యూ.. నా ప్రతీ సినిమా అప్పుడు బండ్ల గణేష్ గారూ సపోర్ట్ చేస్తూ ఉంటారు. కిరణ్ అబ్బవరం గారూ ఈ సినిమా కోసం బాగా కష్టపడ్డారు.. అందరికీ థ్యాంక్స్' అని బ్రహ్మకడలి తెలిపారు.

# 'రాజా సాబ్' వాయిదా అంటూ వార్తలు



అగ్ర కథానాయకుడు ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం ది రాజా సాబ్. టాలీవుడ్ దర్శకుడు మారుతి ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తుంది. ఈ చిత్రం జనవరి 09 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా విడుదల తేదీ వాయిదా పడబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరలవుతున్నాయి. అయితే ఈ వార్తలపై తాజాగా నిర్మాణ సంస్థ స్పందించింది. రాజాసాబ్ వాయిదా అంటూ వస్తున్న వార్తలు అబద్ధమని.. అనుకున్న తేదీకే రాజాసాబ్ రాబోతుందని తెలిపింది.జా సాబ్' సినిమాకు సంబంధించి వీఎఫ్ఎక్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి. జనవరి 9న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి గ్రాండ్‌గా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. డిసెంబర్‌లో అమెరికాలో భారీస్థాయిలో ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించే ప్లాన్ ఉంది. డిసెంబర్ 25 లోపు అన్ని పనులు పూర్తి చేసి ఫైనల్ కాపీని రెడీ చేస్తాం. ఈ సంక్రాంతి సీజన్‌లో థియేటర్లను హోరెత్తించేందుకు ప్రభాస్ 'రాజా సాబ్'గా సిద్ధంగా ఉన్నాడు. నిర్మాత విశ్వప్రసాద్ ఎలాంటి రాజీ లేకుండా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. దర్శకుడు మారుతి ప్రతి డీటెయిల్‌పై రెట్టింపు శ్రద్ధ పెడుతూ సినిమాను పర్ఫెక్ట్‌గా సిద్ధం చేస్తున్నారు అని నిర్మాణ సంస్థ తమ అధికారిక ప్రకటనలో తెలిపింది. సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్నారు.

# నన్ను ఎవరైనా చూస్తే ఆ హీరో వెళ్లి పిచ్చికొట్టుడు కొట్టేవాడు



తెలుగులో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న హీరోయిన్స్ లిస్ట్ లో ముందు వరసలో ఉంటారు టబు. తెలుగులో ఈ అమ్మడు చేసింది తక్కువ సినిమాలే కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. ఒకప్పుడు ఇండస్ట్రీని షేక్ చేసిన ఆమె ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి సినిమాలు చేస్తుంది. తెలుగు, తమిళ్ తోపాటు హిందీలోనూ సినిమాలు చేసి ఆకట్టుకుంటుంది సీనియర్ హీరోయిన్ టబు. నేడు టబు పుట్టిన రోజు. సోషల్ మీడియా వేదికగా అందరూ టబుకు విషెస్ తెలుపుతున్నారు. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగులో ఈ అమ్మడు చేసింది తక్కువ సినిమాలే కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. కాగా టబు హిందీలో ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించింది. మొన్నామధ్య అల వైకుంఠపురంలో సినిమాలో కనిపించింది. ఇక హిందీలో సినిమాలు చేస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు టబు విలన్ గా మారనుందని తెలుస్తుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో వస్తున్న కొత్త సినిమాలో టబు విలన్ గా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి.23ఏళ్లకే రూ. 250 కోట్లకు పైగా ఆస్తులు..ఈ సీరియల్ బ్యూటీ మామూల్ది కాదు భయ్యా..!ఇదిలా ఉంటే ఒకప్పుడు బాలీవుడ్ హీరోయిన్ తో రిలేషన్‌లో ఉందంటూ రకరకాల వార్తలు వచ్చాయి. ఆ హీరో ఎవరో కాదు అజయ్ దేవగన్. టబు అజయ్ కలిసి చాలా సినిమాల్లో నటించారు. అప్పట్లో అజయ్, టబు మధ్య ప్రేమాయణం నడిచిందని టాక్ ఉంది. అజయ్ దేవగన్ తో టబు ఎన్నో సినిమాల్లో చేసింది. ఈ ఇద్దరూ మంచి ఫ్రెండ్స్. చిన్న తనం నుంచి టబు, ఆమె సోదరుడు సమీర్ , అజయ్ స్నేహితులట. అప్పట్లో నాకు 13 ఏళ్ల వయసు ఉన్నప్పుడు ఎవరైనా అబ్బాయిలు నా వెంట పడితే మా అన్నయ్యతో కలిసి అజయ్ వాళ్లని పిచ్చి కొట్టుడు కొట్టేవాడు. దాంతో అబ్బాయిలు నాతో మాట్లాడటానికి, నన్ను చూడటానికి కూడా భయపడేవారు అని చెప్పుకోచ్చింది టబు.అప్పుడు మెగాస్టార్ సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్.. ఇప్పుడు క్రేజీ హీరోయిన్.అలాగే తెలుగులో కింగ్ నాగార్జునకు టబుకు మధ్య సంథింగ్ సంథింగ్ అంటూ గుసగుసలు వినిపించాయి. కానీ తాము బెస్ట్ ఫ్రెండ్స్ అని క్లారిటీ ఇచ్చారు. ఇక తెలుగులో టబు వెంకటేష్ నటించిన కూలీ నెంబర్ వన్ సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కూలీ నెంబర్ 1' తర్వాత చాలా రోజులకి 'నిన్నే పెళ్లాడతా'లో నటించింది. ఆ సినిమాలో నాగార్జునతో టబు కెమిస్ట్రీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ తర్వాత 'చెన్నకేశవరెడ్డి', 'ఆవిడా ఆవిడే', 'అందరివాడు', 'పాండురంగడు', 'ఇదీ సంగతి' ఇసినిమాలు చేసింది. చివరిగా అల్లు అర్జున్ అల వైకుంఠపురంలో సినిమాలో నటించింది.

# అందాలు ఫుల్లు అవకాశాలు నిల్లు కేతికను పట్టించుకోని దర్శకనిర్మాతలు



సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ కు సంబంధించిన చైల్డ్ హుడ్ ఫోటోలు నిత్యం వైరల్ అవుతున్నాయి. అలాగే పైన కనిపిస్తున్న భామ ఎవరో గుర్తుపట్టారా.? ఆమె మరెవరో కాదు హాట్ బ్యూటీ కేతిక శర్మ. కేతిక శర్మ 2021లో విడుదలైన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ కు సంబంధించిన చైల్డ్ హుడ్ ఫోటోలు నిత్యం వైరల్ అవుతున్నాయి. అలాగే పైన కనిపిస్తున్న భామ ఎవరో గుర్తుపట్టారా.? ఆమె మరెవరో కాదు హాట్ బ్యూటీ కేతిక శర్మ. కేతిక శర్మ 2021లో విడుదలైన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ కు సంబంధించిన చైల్డ్ హుడ్ ఫోటోలు నిత్యం వైరల్ అవుతున్నాయి. అలాగే పైన కనిపిస్తున్న భామ ఎవరో గుర్తుపట్టారా.? ఆమె మరెవరో కాదు హాట్ బ్యూటీ కేతిక శర్మ. కేతిక శర్మ 2021లో విడుదలైన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఆకాష్ పూరి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత లక్ష్య అనే సినిమా చేసింది కానీ ఈ సినిమా ఫ్లాప్ అయ్యింది. వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ ఆ సినిమా కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది.ఆకాష్ పూరి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత లక్ష్య అనే సినిమా చేసింది కానీ ఈ సినిమా ఫ్లాప్ అయ్యింది. వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ ఆ సినిమా కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది.మొన్నామధ్య సింగిల్ అనే సినిమా చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో కేతిక అకౌంట్ లో మొదటి హిట్ పడింది. కానీ ఈ అమ్మడి ఆతర్వాత ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు. అందంతో కవ్విస్తున్నా ఈ చిన్నదానికి మాత్రం ఆఫర్స్ రావడం లేదు.మొన్నామధ్య సింగిల్ అనే సినిమా చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో కేతిక అకౌంట్ లో మొదటి హిట్ పడింది. కానీ ఈ అమ్మడి ఆతర్వాత ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు. అందంతో కవ్విస్తున్నా ఈ చిన్నదానికి మాత్రం ఆఫర్స్ రావడం లేదు.ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియా లో యాక్టివ్ గా ఉంటుంది. ప్రస్తుతం కేతిక చేతిలో సినిమాలు ఏవి లేవు. కానీ సోషల్ మీడియాలో ఈ ముద్దు గుమ్మ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ అమ్మడి ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ప్రస్తుతం కేతిక చేతిలో సినిమాలు ఏవి లేవు. కానీ సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుం టుంది. ఈ అమ్మడి ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. రెగ్యులర్ గా క్రేజీ ఫోటోలు, హాట్ హాట్ పిక్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక తన అందాలతో కుర్రాళ్లకు మత్తెక్కిస్తోంది ఈ ముద్దుగుమ్మ. కేతిక క్రేజీ ఫోటోలకు అభిమానులు, నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. రెగ్యులర్ గా క్రేజీ ఫోటోలు, హాట్ హాట్ పిక్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక తన అందాలతో కుర్రాళ్లకు మత్తెక్కిస్తోంది ఈ ముద్దుగుమ్మ. కేతిక క్రేజీ ఫోటోలకు అభిమానులు, నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# మరీ ఇంత మంచివాడివెంటన్నా



బిగ్ బాస్ హౌస్ లోకి అడుగుపెట్టిన సెలబ్రెటీలల్లో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఒకే ఒక్కడు సుమన్ శెట్టి. ఎలాంటి నెగిటివిటీ లేకుండా హౌస్ మేట్స్ లోనే కాదు ప్రేక్షకుల మనసుల్లోనూ మంచి స్థానం సంపాదించుకున్నారు సుమన్ శెట్టి. తన ఆటతో ప్రేక్షకులను మెప్పిస్తునే.. టాస్క్ ల్లోనూ అదరగొడుతున్నాడు. అలాగే అందరితోనూ సమానంగా ఉంటూ హౌస్ లో ఎలాంటి నెగిటివిటీ లేని కంటెండర్ గా పేరు తెచ్చుకున్నాడు సుమన్ శెట్టి. సుమన్ శెట్టో టాస్క్ ల్లోనూ.. అలాగే సంచలక్ గా ఉన్నపుడు. అదేవిధంగా కెప్టెన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పుడూ ఒకరిద్దరితో మాత్రమే కాకుండా అందరితోనూ సమానంగా ఉంటూ.. తప్పుంటే తప్పు అని ఒప్పు ఉంటే ఒప్పు అని చెపుతున్నాడు సుమన్ శెట్టి.23ఏళ్లకే రూ. 250 కోట్లకు పైగా ఆస్తులు..ఈ సీరియల్ బ్యూటీ మామూల్ది కాదు భయ్యా.కాగా తాజాగా విడుదల చేసిన బిగ్ బాస్ 9 లేటెస్ట్ ఎపిసోడ్ ప్రమోలో సుమన్ శెట్టి కన్నీళ్లు పెట్టుకున్నాడు. దాంతో ఆయన ఫ్యాన్స్ కూడా ఎమోషనల్ అవుతున్నారు. అసలేమైందంటే.. లేటెస్ట్ ప్రోమోలో హౌస్ మేట్స్ కు ఓ టాస్క్ ఇచ్చాడు బిగ్ బాస్. గార్డెన్ ఏరియాలో కొన్ని వెళ్ళాలి.. కాగా ఆకారిగా ఎవరు చేరుకుంటారో.. వారి చేతిలో ఎవరి బొమ్మ ఉంటుందో వారు నామినేషన్ లోకి వస్తారు అని చెప్పాడు బిగ్ సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్.. ఇప్పుడు క్రేజీ హీరోయిన్.ముందుగా సంజన రీతూ గురించి చెప్పింది. మొదటి నుంచి నేను ఒంటరిగానే గేమ్ ఆడుతున్నా.. కానీ రీతూ గేమ్ లో ఎక్కడో డిమాన్ పవన్ కంట్రిబ్యూషన్ కనిపిస్తుంది అని తన పాయింట్ చెప్పింది. దాంతో రీతూ కూడా వాదించింది. ఆతర్వాత తనూజాకు సంజనకు మధ్య వాదన జరిగింది. అలాగే తనూజాకు దివ్యకు మధ్య కూడా చిన్న వాదన జరిగింది. ఫైనల్ గా సుమన్ శెట్టి ఆఖరిలో మిగిలిపోవడంతో అతని దగ్గర తనూజ బొమ్మే ఉండటంతో.. నా ఫాల్ట్ కాబట్టి నేను నెమ్మదిగా వెళ్ళాను కాబట్టి తనుజను నామినేట్ చేయాలి అని నేను అనుకోవడం లేదు.. నాకు నేనే నామినేట్ చేసుకుంటున్నా అన్నాడు సుమన్. సుమన్ మాటలకు అందరూ షాక్ అయ్యారు. తర్వాత ఎమోషనల్ అయ్యి కన్నీళ్లు పెట్టుకున్నాడు సుమన్ శెట్టి. ఈ వీడియో పై సుమన్ శెట్టి అభిమానులు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.



# పాట చిత్రీకరణలో రవితేజ సినిమా

మాస్ మహరాజా రవితేజ75వ చిత్రం 'మాస్ జాతర'ఇటీవలే జనం ముందుకు వచ్చింది. సితార ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ లో రూపుదిద్దుకున్న ఈ సినిమా అభిమానులను సైతం నిరాశ పర్చింది. 'మాస్ జాతర' పరాజయాన్ని పట్టించుకోకుండా రవితేజ మాత్రం తన 76వ చిత్రం షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ హీరోగా ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఓ సినిమా నిర్మిస్తున్నారు. ఆషికా రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పాట చిత్రీకరణ ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్ లో జరుగుతోంది. ఈ డాన్స్ నంబర్ కోసం ఫ్లోర్ లో భారీ సెట్ ను వేశారు. ఈ పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. మాస్ ఆడియెన్స్ ను అలరించేలా ఈ డాన్స్ నంబర్ ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్ ను బిగ్ కాన్వాస్ లో హోల్సమ్ ఎంటర్ టైనర్ గా కిశోర్ తిరుమల తెరకెక్కిస్తున్నారని సుధాకర్ చెరుకూరి తెలిపారు. రవితేజ 'మాస్ జాతర'కు సంగీతాన్ని సమకూర్చిన భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకూ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఎమోషనల్ కథాంశాలను తెరకెక్కించడంలో సిద్ధహస్తుడైన కిశోర్ తిరుమల ఈ సినిమాను ఫుల్ ఫ్లెడ్జ్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఆషికా రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పాట చిత్రీకరణ ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్ లో జరుగుతోంది. ఈ డాన్స్ నంబర్ కోసం ఫ్లోర్ లో భారీ సెట్ ను వేశారు. ఈ పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. మాస్ ఆడియెన్స్ ను అలరించేలా ఈ డాన్స్ నంబర్ ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్ ను బిగ్ కాన్వాస్ లో హోల్సమ్ ఎంటర్ టైనర్ గా కిశోర్ తిరుమల తెరకెక్కిస్తున్నారని సుధాకర్ చెరుకూరి తెలిపారు. ఎలక్ట్రిక్ ఎనర్జీతో ప్రేక్షకులను అలరించే రవితేజ ఇందులో న్యూ స్టైలిష్ లుక్ తో కనిపించబోతున్నారని సుధాకర్ చెరుకూరి చెబుతున్నారు. మరి గత కొన్నేళ్ళుగా సరైన సక్సెస్ లేక సతమతమౌతున్న రవితేజ ను ఈ సినిమా అయినా సక్సెస్ ట్రాక్ ఎక్కిస్తుందేమో చూడాలి.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com